సూర్య
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 255

ఆదివారం | 6 జూలై 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం ఏకాదశి రా.8.15 వరకు, విశాఖ రా.10.40 వరకు వర్జ్యం తె.3.04 నుంచి 4.50 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.49 నుంచి 5.41 వరకు



## ట్రినిడాడ్ - టొబాగో రిపబ్లిక్‌తో భారత్
# కీలక ఒప్పందాలు

● రెండు దేశాల మధ్య దీర్ఘకాల స్నేహానికి పునాది ● ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం మవుతాయన్న ప్రధాని మోడీ ● ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్‌కు ప్రధాన మంత్రి అధికారిక పర్యటనపై సంయుక్త ప్రకటన ● డిజిటలైజేషన్ కోసం ట్రినిడాడ్ మరియు టొబాగోకు రెండు వేల లాప్ టాప్‌లు బహూకరణ ● గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్‌లో చేరాలనే నిర్ణయానికి ప్రధాన మంత్రి మోడీ హర్షం

*ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్ ప్రధాన మంత్రి కమలా పెర్సాద్-బిస్సేస్సార్ ఆహ్వానం మేరకు భారత రిపబ్లిక్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జూలై 3 నుండి 4, 2025 వరకు ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్ కు అధికారిక పర్యటన చేశారు. ఈ మైలురాయి సందర్శన - 26 సంవత్సరాలలో ఒక భారతీయ ప్రధాన మంత్రి చేసిన మొదటి ద్వైపాక్షిక పర్యటన, 1845లో ట్రినిడాడ్ మరియు టొబాగోకు భారతీయ వలసదారులు వచ్చిన 180వ వార్షికోత్సవంతో సమానంగా ఉండటంతో, ఇది లోతైన ప్రాముఖ్యతను సంతరించుకుంది.*

## మహారాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యాయం



6లో

● 20 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర
● ఒకే వేదిక పంచుకున్న థాక్రే బ్రదర్స్
● ఫడ్నవిస్ పుణ్యంతో కలిశామని వ్యాఖ్య
● 'కలిసి ముందుకు సాగేందుకే చేతులు కలిపాం'- థాక్రే బ్రదర్స్ ప్రకటన!

20 ఏళ్ల తర్వాత శివసేన యూబీటీ అధ్యక్షుడు ఉద్దవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ థాక్రే ఒకే రాజకీయ వేదికపైకి చేరుకున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేస్తూ తెచ్చిన త్రిభాషా విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ముంబయిలో నిర్వహించిన మెగా విజయోత్సవ సభలో ఇరువురు నేతలు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ముందుకు సాగుదాం
# నేరాలను నియంత్రించాలి

● బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది ● న్యాయమంటే కేవలం శిక్షలు విధించడమే కాదు ● బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి ● పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ● బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చాం ● స్టేట్ లెవెల్ స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



3లో

*వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు.*

## కన్నడపై కామెంట్స్ చేయొద్దు
కమల్‌కు మరోసారి కోర్టు అక్షింతలు



6లో

## ట్రంప్ సుంకాలకు మోడీ తలొగ్గడం ఖాయం
రాసి పెట్టుకోండంటూ ఏఐసిసి నేత రాహుల్ వ్యాఖ్యలు



6లో

## ప్రజలను చంపుతూనే ఉంటారా?



● ట్రంప్, పుతిన్ మధ్య విఫలమైన శాంతి చర్చలు ● పుతిన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్ ● యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన రష్యా ● చర్చలు ముగిశాక ఉక్రెయిన్‌పై పెరిగిన దాడులు ● గంటపాటు మాట్లాడినా ఎలాంటి పురోగతి లేదని ట్రంప్ వెల్లడి ● ఇప్పటికి ఆరుసార్లు భేటీ అయినా ఫలితం శూన్యం

వివరాలు-6లో

## ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర
# మేడారం జాతర

● జాతరకు దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులు ● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనం పూర్తి అయ్యేలా ఏర్పాట్లు ● మేడారం మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



2లో

## సీజనల్ వ్యాధులపై
# మంత్రి దామోదర సమీక్ష



3లో

*వర్షాలు మొదలవడంతో సీజనల్ వ్యాధుల నివారణ, నియత్రణపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ ఫణీంద్ర రెడ్డి, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, పబ్లిక్హెల్త్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ నాయల్, జాయిట్ డైరెక్టర్ శివబాలాజీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.*

## ఖర్గే వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఆగ్రహం



3లో

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన అసభ్య వ్యాఖ్యలపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీ నేతలపై చేసిన వ్యాఖ్యలు ఒక జాతీయ పార్టీ అధినేతకి తగవు. ఆడా కాదు.. మగా కాదు అంటూ మాట్లాడటం అధికారం కోల్పోయిన వాడి అసహనం.

## కొత్త స్టాంప్ విధానం
# రూపకల్పన

● వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు ● మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే ఆలోచన ● పాత అపార్ట్‌మెంట్లకు స్టాంప్ డ్యూటీ వెసులుబాటు ● రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


## బీసీ నిరుద్యోగులు అంతా
# సంఘటితం కావాలి

● ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలి
● బడుగు, బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి
● సూర్యాపేట నిరుద్యోగ విద్యార్థి మహాసభలో చిరంజీవులు



2లో

*నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృథ్విరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు.*

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

● 72 గంటల్లో రా.. తేల్చుకుందాం ● రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు ఎక్కడైనా చర్చకు సిద్ధం ● 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో చర్చకు సిద్ధం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3లో

## అమర్‌నాథ్ యాత్రలో అపశృతి



6లో

● అమర్‌నాథ్ యాత్ర కాన్వాయ్‌లో రోడ్డు ప్రమాదం ● రాంబన్ జిల్లాలో ఒకదానికొకటి ఢీకొన్న ఐదు బస్సులు ● ప్రమాదంలో 36 మంది యాత్రికులకు గాయాలు

## టెక్సాస్‌లో ఆకస్మిక
# వరదలు



● 24 మంది మృతి ● 23 మంది చిన్నారులు గల్లంతు

అగ్ర రాజ్యం అమెరికాలోని టెక్సాస్లో వరదలు బీభత్సం సృష్టించాయి. టెక్సాస్ హిల్ కంట్రీలో ఆకస్మిక వరదలు సంభవించాయి. వరదలు కారణంగా 24 మంది మృతి చెందగా.. సమ్మర్ క్యాంప్ నుంచి 23 మంది పిల్లలు గల్లంతయ్యారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. టెక్సాస్ హిల్ కంట్రీలో నెలల పాటు కురిసే వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసేసింది.

వివరాలు-6లో

# బాధ్యతలు చేపట్టిన నూతన అధ్యక్షుడు రామచంద్రరావు



తెలంగాణ కాంగ్రెస్ , బీఆర్ఎస్లకు ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వాళ్లు నిలబెట్టుకోలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఈరోజు (శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలభై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పు వచ్చారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిస్సహాయతను ఒప్పుకున్నారన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తే వాళ్ల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. లోకల్బాడీ ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత రేవంత్ రెడ్డికి కనబడటం లేదని.. దీని మీద బీజేపీ చర్చకు సిద్ధమని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ మీద ఆరోపణలు చేసే ముందు వారు పునరాలోచన చేసుకోవాలని హితవుపలికారు. ఖర్గే, రేవంత్ , కాంగ్రెస్ పెద్దలు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కామెంట్స్ చేశారు.

నెక్స్ట ప్రభుత్వం బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు 90 సీట్లు ఇవ్వబోతున్నారన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్కు వచ్చిన సీట్లు రెండేనని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విరుచుకుపడ్డారు.

### ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ

# పరిపాలనాధికారులు

- విఆర్వో, విఏవోలకు మరో అవకాశం
- మంత్రి పొంగులేటి భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్వో ,విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్వో, వివో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్వో వివో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు.

# నిరుద్యోగులు సంఘటితం కావాలి

- ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలి
- బడుగు, బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి
- సూర్యాపేట నిరుద్యోగ విద్యార్థి మహాసభలో విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములవురి జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థి మహాసభ ఇక్కడి నుంచే నాంది పలకటం హర్ష నీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుపరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు కల్పించి ఉద్యోగ కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రిటైర్మెంట్ కాల పరిమితిని 61 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అన్ని ఖాళీలను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాలు వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మండల్ కమిషన్ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కాకుండా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు డా. అవ్వారు వేణు కుమార్, చామకూరి రాజు, జి.వి, గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు మానవతా మార్గదర్శులు :గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స 2025 కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాజభవన్ లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బీ.సీ. రాయ్ సేవా ప్రబోధాన్ని స్మరించుకున్నారు. మానవతా దృక్పథంతో వైద్యులు సేవలందించడం వల్లే వారికి నిజమైన గౌరవం లభిస్తుందని గవర్నర్ తెలిపారు. వైద్యం రంగం వ్యాపారపరమైన దృష్టికోణం నుంచి బయటపడిపోవలసిన అవసరం ఉందని, దానిని సేవా పరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో వైద్యులు చేస్తున్న సేవలను గవర్నర్ అభినందించారు. మాసబ్యాంక్ లో కొత్తగా ఏర్పాటైన బ్లడ్ సెంటర్, జనరిక్ మెడిసిన్ ఔట్లెట్లు, వృద్ధుల ఆరోగ్య శ్రేయస్సు కోసం చేపడుతున్న కార్యక్రమాలపై గవర్నర్ ప్రశంసలు కురిపించారు.ఇందులో పలువురు ప్రఖ్యాత వైద్యులను ప్రజారోగ్య రంగానికి చేసిన విశేష సేవలకు గాను సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒక్కరోజు అయినా ప్రతివారం స్వచ్ఛందంగా సేవ చేయండి. టి.బి ముక్త భారత్ వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొనండి అని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన దాసరి, ఐ.ఏ.ఎస్., రాజభవన్ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, ప్రముఖ వైద్యులు మరియు వారి కుటుంబసభ్యులు హాజరయ్యారు.

# ఖర్గే రాకతో బీసీల సమస్యలు తీరేనా? 42 శాతం బీసీ రేజర్వేషన్ల అమలు జరిగేనా?

- తెలంగాణలో గడిచిన 18 నెలల్లో 2 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్..
- కేంద్ర నిధుల కోసం పలుమార్లు ప్రధానిని కలిసిన రేవంత్, బీసీ రిజర్వేషన్లపై చొరవ చూపరెందుకు రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర స్థాయిలో జీవో లేదా కేంద్ర స్థాయిలో రాజ్యాంగ సవరణ అవసరం
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితను రేవంత్ రెడ్డి ఆదర్శంగా తీసుకోవాలి..
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:50% పైచిలుకు క్యాబినెట్ పదవులను, నామినేటడ్ పదవులను అగ్రవర్ణాలు చేతబట్టి సామాజిక న్యాయం గురించి కాంగ్రెస్ మాట్లాడడం సభబేనా...?

ముఖ్యమంత్రి ఢిల్లీలో అవసరమైతే బీసీల కోసం ఆమరణ దీక్షకు దిగాలి.

రాష్ట్రంలో ప్రభుత్వం మారేనాటికి ఉన్న 4 లక్షల 70 వేల కోట్లు అప్పు 18 నెలల కాలంలో ఆరున్నర లక్షలకు పెరిగింది.

రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు, ఉద్యమించవలసిన సమయం వచ్చింది.

తల్లోజు ఆచారి , మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు ..

రంగారెడ్డి జిల్లా బీసీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం కర్నాటి మనోహర్ నేత్రుత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ , ప్రత్యేక అతిథిగా మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు.. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో తల్లోజు ఆచారి చేతుల మీదుగా దాసు సురేశ్ ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగంలో మనం రాసుకున్న సామాజిక న్యాయసాధన కోసం సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుందన్నారు.

ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ ఇప్పటికే 28 జిల్లాలలో కమిటీలు పూర్తి చేశామన్నారు.. బీసీలను బలమైన సంఘటితశక్తిగా మార్చడానికి కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టమన్నారు .బీసీలను రాష్ట్రంలో దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని అందుకోసం బీసీలు బలంగా ఉన్న రంగారెడ్డి జిల్లాలో త్వరలో పూర్తిస్థాయి నియోజకవర్గ, పట్టణ, డివిజన్,మండల కమిటీలను పూర్తి చేస్తామన్నారు..

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రస్తావిస్తూ ఖర్గే రాకతో బీసీల సమస్యలు ఏవిధంగా పరిష్కరింపబడతాయో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రేజర్వేషన్లను ఎలా అమలు చేయనున్నారో తెలపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నదని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజిస్ట్రేషన్ ఇస్తానన్న ప్రధాన హామీతోనే కాంగ్రెస్ ను గద్దెనెక్కించామని గుర్తు చేశారు. 42 శాతం బీసీ రేజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి..లేదంటే గ్రామాల్లో మంత్రులను తిరగనివ్వమని సవాల్ చేశారు.. తదనంతరం తల్లోజు ఆచారి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు భాధ్యతను రాహుల్ తీసుకుంటారా లేక రేవంత్ తీసుకుంటాడా అని ప్రశ్నించారు. బికామారెడ్డి డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం.. ప్రతిఘటిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. 42% రిజర్వేషన్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుండి 18% తగ్గించడం వలన బీసీలు బీఆర్ఎస్ , కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం జరిగిందనీ బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ధి కోసం మెలికబెట్టి ముందుకెళ్తే కాంగ్రెస్ కు కూడా బిఆర్ఎస్ పార్టీకి పట్టిన పరిస్థితి ఎదురవుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో తదితరులు బీసీ రాజ్యాధికార సమితి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి కర్నాటి మనోహర్, బీసీ రాజ్యాధికార సమితి సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి బొమ్మ నరేందర్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పారసాని దుర్గేష్, మహిళా నాయకురాలు బండారి పద్మావతి, తాళ్ల భాగ్యలక్ష్మి,వరంగల్ జిల్లా కన్వీనర్ వంగ రవి యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మంద వెంకటస్వామి, బీసీ ఉద్యోగుల ఉపాధ్యాయుల కన్వీనర్ జోగు శ్రీనివాస్, రచ్చ లక్ష్మణ్, మల్లోజు శివ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర

- ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి జాతర
- జాతరకు దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులు
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనం పూర్తి ఆయ్యేలా ఏర్పాట్లు
- మేడారం మాస్టర్ ప్లాన్పై సచివాలయంలో సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరకు ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో మంత్రి సీతక్క మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్, ఆర్కిటెక్టు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మేడారం మాస్టర్ ప్లాన్ పై కీలక సూచనలు చేశారు. మేడారం ఆలయ పరిసరాలను ఆదివాసుల ఆచారాలు, సంప్రదాయాలను ప్రతిబింబించేలా తీర్చిదిద్దాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు పూజారుల సలహాలు, సూచనల ఆధారంగా అమలు చేయాలనీ తెలిపారు. ఆదివాసీల విశ్వాసాలను గౌరవించే విధంగా అభివృద్ధి పనులు ఉండాలన్నారు. సమ్మక్కసారలమ్మ గద్దెలు, ఎంట్రెన్స్, క్యూలైన్ల డిజైన్లను సిద్ధం చేసి పూజారుల ఆమోదం తీసుకోవాలని తెలిపారు. గద్దెల ఏర్పాట్లు ఆదివాసీల సంప్రదాయాల ప్రకారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు వరుసలో ఉండేలా చూడాలన్నారు. గిరిజన సంక్షేమ, సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన పరిశోధనల ఆధారంగా డిజైన్ రూపొందించాలనీ పేర్కొన్నారు. మేడారం మాస్టర్ ప్లాన్ పై కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్ కమిటీ ఏర్పా ఏర్పాటు చేస్తామన్నారు. జాతర పూజారులు, పరిశోధకులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కూడిన కోర్ కమిటీ మాస్టర్ ప్లాన్ అమలును పర్యవేక్షిస్తుందన్నారు. ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి జాతర అయిన మేడారం జాతరకు దేశ విదేశాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తాన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనం సజావుగా తొందరగా పూర్తి ఆయ్యేలా వున్న అడ్డంకులను తొలగించాలన్నారు. జనవరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభానికి ముందు మాస్టర్ ప్లాన్లోని తొలి దశ పనులు పూర్తి చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.




# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల

సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా..

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల

జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరువుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సానిక్ తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావుండ్లపల్లి కిరణ్ (నవతెలంగాణ), ఆకోజు సాంబయ్య (ఆర్టిఐ నీఘా), బాదం సురేష్ (వాయిస్ ఆఫ్ వార్డ్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామిదాసు (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### నాచగిరి క్షేత్ర అభివృద్ధికి...

# కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం

- సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తాం
- భక్తుల సౌకర్యాల కల్పనలో పాలకమండలి సభ్యులు నిమగ్నం కావాలి
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిర్లక్ష్యానికి గురైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయ పాలక మండలి సన్మాన, అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట నాచగిరి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు పలుమార్లు ప్రకటించగా, అది కార్యరూపం దాల్చలేదని స్పష్టం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి యాదాద్రి తరహాలో నాచగిరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త నేతృత్వంలోని పాలక మండలి సభ్యులు భక్తుల సౌకర్యాలు కల్పనలో నిమగ్నం కావాలని కోరారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్లు భూమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ కృషితోపాటు దాతల సహకారం ఎంతో అవసరమని చెప్పారు.

దినదినాభివృద్ధి చెందాల్సిన ఈ ఆలయం పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు తీర్చిదిద్దే బాధ్యత పాలకమండలిపై ఉందని అన్నారు. నాచగిరి క్షేత్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, సంపూర్ణ సహకారం అందించిన నర్సారెడ్డికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త,దేశపతి ఉగ్రషీ,, గాలి కిష్టయ్య, కర్రె పద్మ, సురేందర్ రెడ్డి,

తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, ఎక్స్అఫీషియా సభ్యులు జగన్నాథ ఆచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ జడ్పిటిసిలు ప్రభుదాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నేతలు వేమారెడ్డి, విద్యాకుమార్, మాధవరావు, శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, నవీన్ గుప్త, వెంకటయ్య గుప్త, నంగునూరి సత్యనారాయణ గుప్త, సిద్ది బిక్షపతి గుప్త, రంగయ్య గుప్త, విశ్వనాథ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి రమ్మంటున్న సీఎం బోట్స్ క్లబ్

# రాజకీయాలపై జగ్గారెడ్డి ఆగ్రహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాజకీయ వేదికపై ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణంగా ప్రతిపక్షాలు అసెంబ్లీ సమావేశాలు కోరుతాయి, అధికార పార్టీ నిర్లక్ష్యం చేస్తుంది. కానీ రాష్ట్రంలో ఈసారి పరిస్థితి విరుద్ధంగా ఉంది. అసెంబ్లీ పెట్టడానికి సీఎం రేవంత్ రెడ్డి సన్నద్ధంగా ఉన్నా, ప్రతిపక్ష నాయకుడు మాత్రం ముందుకు రాని దాఖలాలు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శించారు.సీఎం రేవంత్ అసెంబ్లీ పెట్టతా అంటున్నారు. కేసీఆర్ సభకు వస్తే చర్చిస్తామని సూచిస్తున్నారు. కానీ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడకుండా రెండో వరుస నేతలు మాట్లాడుతున్నారు. కేటీఆర్, హరీశ్ రావు వంటి వారు సెకండ్ బెంచ్ లీడర్స్ అంటూ ఎద్దేవా చేశారు.కేటీఆర్ అసెంబ్లీకి రా అంటే... బోట్స్ క్లబ్ కి రా అంటున్నాడు. ఇక రెండురోజులైనా 'కళ్లు దుకాణం దగ్గరికి రా' అని అంటాడేమో! అంటూ జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు.

**కేసీఆర్ చెప్పిన మాటలు మరిచిపోవద్దు**

జగ్గారెడ్డి గతాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ గ్రేటర్ ఎన్నికల సమయంలో 'ఆంధ్రోళ్ల కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయాలి' అన్నాడు. ఇప్పుడు వారి ఇంటికే వెళ్లి మీటింగ్ పెడతారు. ఇది నీ అజెండా అయినా, నీ నీళ్లు దొంగలించిన వారితో సమావేశం ఎందుకు పెట్టావు? అని ప్రశ్నించారు.

**రేవంత్ గడ్డం పట్టుకుని బతిమిలాడుతున్నాడు**

అసెంబ్లీలో చర్చ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారని, చర్చించండి, సలహాలు ఇవ్వండి అని బతిమిలాడుతున్నారని వ్యాఖ్యానించారు. లు చర్చించేది అసెంబ్లీలోనా? కల్ల దుకాణంలోనా? అంటూ కేటీఆర్పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్కు ఇంకా మెచ్యూరిటీ రాలేదు అని తేల్చారు.

**రేవంత్ ఓపిక ఆశ్చర్యకరం**

రేవంత్ రెడ్డి ఎంత ఓపికగా ఉన్నాడో చూడండి. కేసీఆర్ చేసిన పాలనకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నాడు. ఫోన్ లు వింటే ఎవరైనా కోపపడతారు. మీ పాలనలో పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజలపై నియంత్రణ కొనసాగించారు అని విమర్శించారు.

**కేటీఆర్కు సవాల్ నీవే ప్రతిపక్ష నేతగా మారు!**

జగ్గారెడ్డి నేరుగా సవాల్ విసిరారు. కేటీఆర్కి ధైర్యం ఉంటే కేసీఆర్ను ప్రతిపక్ష నేత పదవి నుంచి తప్పించి నీవే బాధ్యత తీసుకో. అప్పుడు నీ మాటలకు విలువ ఉంటుంది. అవసరం లేకుండా సీఎం రేవంత్కి సవాల్ విసరడం వల్ల నీ స్థాయే తగ్గిపోతుంది అని హెచ్చరించారు.

**కవిత ఫ్లైట్ రోకో చేసుకో!**

ఎన్నికల పటాలపై పోరు వేడెక్కుతోంది. కవిత రైలు రోకో చేయకూడదు, కావాలంటే ఫ్లైట్ రోకో చేయి! అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.



## ఖర్గే వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన అసభ్య వ్యాఖ్యలపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీ నేతలపై చేసిన వ్యాఖ్యలు ఒక జాతీయ పార్టీ అధినేతకి తగవు. ఆడా కాదు.. మగా కాదు అంటూ మాట్లాడటం అధికారం కోల్పోయిన వాడి అసహనం. ఇది దిల్లీ స్థాయికి చెందని, గల్లీ స్థాయిలో చేసే విమర్శ. ఖర్గే తన వయస్సు మరచి, పదవికి కళంకం తేవడం బాధాకరం, అని ఆయన మండిపడ్డారు.
కేంద్రంలో మోదీ ప్రభుత్వం పీఓకేపై తీసుకున్న చర్యలపై ఖర్గే విమర్శలు కూడా హాస్యాస్పదంగా ఉన్నాయని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 1948లోనే నెహ్రూ తప్పుదొర్లడం వల్లే పీఓకే సమస్య తలెత్తింది. 1971లో విజయం సాధించినప్పటికీ ఇందిరాగాంధీ పీఓకేను భారత్లో విలీనం చేయలేదు. బందీలైన 90వేల పాక్ సైనికులను కూడా శరతులు లేకుండా వదిలేశారు. ఇవన్నీ కాంగ్రెస్ పాలన వైఫల్యాలు కాదు? అని నిలదీశారు.
ఉగ్రవాదంపై మోదీ పాలనలో చిత్తశుద్ధితో స్పందించాం. బాలాకోట్, పహల్గాం, సర్జికల్ స్ట్రైక్స్ అన్నీ భారత్ దూకుడు చాటిన ఘటనలే. కాని అప్పటి యూపీఏ పాలనలో మాత్రం మౌనం తప్ప మరొకటి కనిపించలేదు, అని విమర్శించారు.
సెక్యులర్, సోషలిస్ట్ పదాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించుతోందని ఆరోపించారు. 1975లో ఆ పదాలను కాంగ్రెసే చేర్చింది. ఇప్పుడవే పదాలను బీజేపీ తొలగిస్తుందని భయభ్రాంతి కలిగించడమే లక్ష్యంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇది దుష్ప్రచారమే, అని స్పష్టం చేశారు.
తెలంగాణలో 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. రాహుల్, సోనియా, ఖర్గేలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఇప్పుడు ప్రజలే నిలదీస్తున్నారు. దృష్టి మళ్లించేందుకు బీజేపీపై అసంబద్ధ విమర్శలు చేస్తున్నారు, అని అన్నారు.
తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఖర్గే తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నిరసన ఎదురు కావడం ఖాయం, అని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

# కలిసికట్టుగా ముందుకు సాగుదాం

● నేరాలను నియంత్రించాలి ● బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది ● న్యాయమంటే కేవలం శిక్షలు విధించడమే కాదు ● బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి ● పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ● బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చినాం ● సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు ● దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి ● స్టేట్ లెవెల్ స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్సీఆర్హెచ్ఆర్డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఫోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని... అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.
సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతీ దశలోనూ రక్షణ ఉండాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని.. రక్షణ కల్పించాలని తెలిపారు. న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

## ఐటీఐ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించాలి

### కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాసబ్ ట్యాంక్ శాంతినగర్లోని నిర్వహించిన ఐటీఐ ఉత్తమత పురస్కారాలు విజన్ వరా వ్ల 2025 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ ఐటీఐల్లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రోత్సహించారు. ఐటీఐ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడం, ఉద్యోగావకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విజన్ వరా వ్ల యువతకు భవిష్యత్తై దృష్టి పెంచే అవకాశాలను కల్పిస్తున్నాయని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత మందిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.
రామంతపూర్ పబ్లిక్ స్కూల్ లో
హైదరాబాద్ రామంతపూర్లోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో శనివారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెరెమనీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్.సి.సి. కేడెట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.
విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, బాధ్యతాయుత ధోరణిని పెంపొందించేందుకు విద్యాసంస్థలు తీసుకునే ఈ దిశాగత కార్యక్రమాలు ఎంతో ప్రాశస్త్యమైందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇన్వెస్టిట్యూర్ వేడుకలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, కల్చరల్ ప్రొఫెక్ట్స్, డిసిప్లిన్ ప్రొఫెక్ట్స్ లాంటి నేతృత్వ స్థానాలకు ఎంపికైన విద్యార్థులకు మంత్రి బ్యాడ్జు అర్పించి, అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, గౌరవ అతిథులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# చెట్లను ప్రజలకు ఆదాయంగా మార్చాలి



● వర్షాకాలం ప్రారంభమైంది ● స్వచ్ఛదనం- పచ్చదనం నకు సిద్ధం కండి ● ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ● ఈసారి గత ఏడాది లక్ష్యానికి మించి ఏడు కోట్ల మొక్కలను నాటాలి ● నర్సరీలో దాదాపు తొమ్మిది కోట్ల మొక్కల వరకు సిద్ధం చేశాము ● వ్యవసాయానికి అనుబంధంగా మొక్కలు నాటి చెట్లు పెంచే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలి ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ(సీతక్క)

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వర్షాకాలం ప్రారంభమైనదని, స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమానికి సిద్ధం కావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు. సచివాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు, డీపీవో లు, డీఆర్డీవోలు, సీఈవో లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యాచరణ పై మంత్రి దిషానిర్దేశం చేశారు. గత ఏడాది ఆరు కోట్ల 90 లక్షల మొక్కలు నాటినట్టు నివేదించిన అధికారులు. నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయో క్షేత్రస్థాయిలో పరిశీలించండి
ఈసారి గత ఏడాది లక్ష్యానికి మించి ఏడు కోట్ల మొక్కలను నాటాలి అన్నారు. నర్సరీలో దాదాపు తొమ్మిది కోట్ల మొక్కల వరకు సిద్ధం చేశాము. వ్యవసాయానికి అనుబంధంగా మొక్కలు నాటి చెట్లు పెంచే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలి
తాటి, ఈత, పండ్ల మొక్కలను నాటాలి. చెట్లను ప్రజలకు ఆదాయం గా మారిస్తే వాళ్లే వాటిని సాదుకుంటారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి. దోమలు, అంటు రోగాలు రాకుండా నీటి నిలువ నివారణకు డ్రైడేను నిర్వహించాలి. ఫాగింగు, బ్లీచింగ్ నిత్యం జరగాలి. డ్రింకింగ్ వాటర్ ట్యాంకులను ప్రతి పది రోజులకు ఒక సారి శుభ్రం చేయాలిస్వచ్ఛదనం పచ్చదనం నివేదికను రోజువారీగా నివేదించాలి. మొక్కలు నాటేందుకు గుంతలను సిద్ధం చేయాలి ఇప్పటివరకు 50 శాతం గుంతలనే పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి
స్వచ్ఛతనంపై పచ్చదనం పై అధికార్లు గ్రామాల్లో పర్యటించాలి. ప్రజలకు అందు బాటులో ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.
కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీఆర్ కు అర్థం కానట్లు ఉంది అని మంత్రి సీతక్క అన్నారు. విదేశాలలో ఉన్న కేటీఆర్ పాను తెలంగాణకు వచ్చినట్లు చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉంది. కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడు. ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటి. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్క్లబ్ లో చర్చించడానికి కాదు. అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటి. 72 గంటల డెడ్లైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉంది. నీ సొంత చెల్లె ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదు.ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని మంత్రి సీకత్క బీఆర్ఎస్ నేత కేటీఆర్కు కౌంటర్ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వర్షాలు మొదలవడంతో సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ ఫణీంద్ర రెడ్డి, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, పబ్లిక్హెల్త్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ నాయల్, జాయిట్ డైరెక్టర్ శివబాలాజీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మే నెల నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయని, వాతవరణంలో వచ్చిన ఈ మార్పుల వల్ల మే, జూన్ నుంచే అక్కడక్కడ సీజనల్ వ్యాధులు మొదలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు.గతేడాదితో పోలిస్తే ఈసారి చాలా జిల్లాల్లో డెంగీ కేసులు తక్కువగా నమోదయ్యాయని, గ్రేటర్ హైదరాబాద్లో స్వల్పంగా కేసులు పెరిగాయని తెలిపారు.19 జిల్లాల్లో పది కంటే తక్కువ కేసులు నమోదవగా, మిగిలిన జిల్లాల్లో పదికంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయన్నారు.గతేడాదితో పోలిస్తే టైఫాయిడ్ కేసులు చాలా తక్కువగా నమోదయ్యాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్లో యాంటిలార్వల్ ఆపరేషన్ను విస్తృతం చేయాలన్నారు.
వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న
జీహెచ్ఎంసీ జోన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై కలెక్టర్లతో రివ్యూ చేయాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ట్రైబల్ ఏరియాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలని, ఐటీడీఏ పీవోలతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాల్లో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యటించాలని మంత్రి ఆదేశించారు.సీజనల్ వ్యాధుల బారిన పడిన పేషెంట్లకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో అవసరమైన అన్ని వసతులతో సిద్ధంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# కొత్త స్టాంప్ విధానం రూపకల్పన

● వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు ● మహిళలకు స్టాంప్ డ్యూటి తగ్గించే ఆలోచన ● పాత అపార్ట్ మెంట్లకు స్టాంప్ డ్యూటి వెసులుబాటు ● ముఖ్యమంత్రితో చర్చించి తుది నిర్ణయం ● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని భారతీయ స్టాంపు చట్టం 1899ను అనుసరించి తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్. లోకేష్ కుమార్, న్యాయవ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి భారత ప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకుని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్మెంట్ లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి రేవంతడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

## కేసీఆర్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు.
నీటి వాటాల సంగతి తేలుస్తా!
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల ముందు వాస్తవాలను పెడుత అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. స్వల్ప అస్వస్థతతో సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చేరిన కేసీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పార్టీ నేతలతో ముచ్చటించారు. దవాఖానలో ఉన్నా తనను కలవడానికి వచ్చిన నేతలతో రాష్ట్ర ప్రజలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైనే ఆయన చర్చించడం గమనార్హం. ముఖ్యంగా రైతుల గురించి ఎక్కువ సమయం నేతలతో మాట్లాడారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయుకట్టు అభివృద్ధి శాఖ
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. 12/2025-26, తేది: 04-07-2025
ఖమ్మం జిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు పరిధిలో కొండ్రుగట్లమల్లెల లిఫ్ట్ యొక్క O & M పనులకు సంబంధించిన టెండర్ నోటీసు నెం. 12/2025-25, తేది: 04-07-2025. అంచనా విపుల మొత్తం: రూ. 30,29,438.00 యొక్క పనికి సంబంధించిన టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు ది. 07-07-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి 14-07-2025 ఉ॥ 11.000 గం॥ల వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ సైట్ www.tender.telangana.gov.in నందు చూడగలరు.
సం/- జి వాసంతి, M.E.M.I.E., సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు
DIPR.RO.No.4658-DP/CL/Advt/1/2025-26 , Dt: 05-07-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.19/EE-30/SDZ/GHMC/2025-26, తేది: 05-07-2025
పని పేరు: 1. సర్కిల్ - 30 , బేగంపేట, GHMC -2 కోసం జూలై 2025 నుండి నవంబర్ 2025 వరకు అంతర్గత రోడ్ల నిర్వహణ పనులు. అంచనా వ్యయం రూ. లక్షలలో : 18.50 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేదీ మరియు సమయం : 07-07-2025 ఉ॥ 10.30 గం॥ల నుండి బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేదీ మరియు సమయం: 10-07-2025 ఉ॥ 10.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ సుబ్రహ్మణ్యం SVRNRD ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్, GHMC, సెల్: నెం. 7331181426/7995468066. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, GHMC
DIPR.RO.No.4673-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-07-2025

DBS
వేలం ప్రకటన
మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న వ్యక్తిగత రుణ కస్టమర్లు మా పదే పదే రిమైండర్ల తర్వాత కూడా వారి రుణ ఖాతాలను పరిష్కరించడంలో విఫలమయ్యారని మరియు అందువల్ల దీనిని నిరర్ధక ఆస్తి (NPA)గా వర్గీకరించారని తెలియజేయబడింది. బకాయి ఉన్న మొత్తం మరియు NPA తేదీని వివరించే రసీదు బకాయితో కూడిన రిజిస్టర్డ్ లేఖలు ఇప్పటికే బ్యాంకులో వారి రిజిస్టర్డ్ చిరునామాకు పంపబడ్డాయి.
పూర్తి రుణ మొత్తం / గడువు ముగిసిన మొత్తాన్ని 17.07.2025న లేదా అంతకు ముందు పరిష్కరించకపోతే, కస్టమర్ యొక్క వ్యక్తిగత రుణ సంబంధిత ఆభరణాల రుణ సెక్యూరిటీలను 17.07.2025న ఉదయం 11.00 గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫామ్ https://egoldauctiontiger.netలో బహిరంగ వేలం అమ్మకం ద్వారా విక్రయిస్తారు.

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 46627480 | కుర విజయ్ రెడ్డి | MADHAPUR, HYDERABAD | 19.60 | 19.40 |
| 46627648 | పరినిత రాజ్గరియ | MADHAPUR, HYDERABAD | 107.00 | 100.00 |
| 46627417 | సిద్ధార్థ్ రాజ్గరయ | MADHAPUR, HYDERABAD | 323.80 | 321.70 |

తేది : 03.07.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ



# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

● 72 గంటల్లో రా.. తేల్చుకుందాం ● రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు ఎక్కడైనా చర్చకు సిద్ధం ● ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో చర్చకు సిద్ధం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 72 గంటల్లో రా.. తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో చర్చకు సిద్ధమని చెప్పారు. చర్చకు మూడు రోజుల సమయం ఇస్తున్నామని, ప్రిపేర్ అయ్యి రావాలన్నారు. లేదంటే చర్చకు వచ్చి బేసిన్లు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతుందని ఎద్దేవా చేశారు. పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో రైతు రాజ్యం తెచ్చింది కేసీఆర్. రైతు కేంద్రంగా ప్రభుత్వాన్ని నడిపింది బీఆర్ఎస్. నిజం తెలిసినా ఒప్పుకోలేని వ్యక్తి రేవంత్ రెడ్డి. సభ పెడితే బూతులు మాట్లాడుడే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. రైతు సంక్షేమంపై రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చ పెట్టినా మేం రెడీ. 72 గంటలు సమయం ఇస్తున్నా.. ప్రిపేర్ అయ్యి చర్చకు రండి. రేవంత్ రెడ్డికి బేసిన్ తెలవదు, బెండకాయ తెల్వదు. దేవాదుల గోదావరి బేసిన్లో ఉందా అని అడుగుతడు. నల్లమల పులి అంటాడు.. మళ్లీ నల్లమల తెలంగాణలోనే ఉందా అని అంటడు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి పంపుతున్నారు. తన అనుచరులకు నియామకాలు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదు. 70 లక్ష మంది రైతుల ఖాతాల్లో నిధులు జమచేశాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుంది. రైతుకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, వాగులు నిపిన ఘనత కూడా కేసీఆర్దే. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చెరువులను ధ్వంసం చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జీవం పోశాం. రూ.30 వేల కోట్ల విలువైన మత్స్య సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చింది కేసీఆర్ కాదా?. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగానికి కేసీఆర్ చేసినంత ఎవరూ చేయలేదు. ఎరువుల పంపిణీ చేతకాని మీరు.. కేసీఆర్ను చర్చకు పిలుస్తారా?. యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులు పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఎరువల కోసం యుద్ధాలు చేస్తున్నారు. ఆధార్ కార్డు చూపిస్తే రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్గా మార్చింది రేవంత్ రెడ్డి కాదా. వాగులు, వంకలు నింపిన ఘనత కేసీఆర్ది. బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ రైతు బీమా తీసుకొచ్చారు. ఆ రైతు బీమాను ఎగ్గొట్టింది రేవంత్ రెడ్డి కాదా?. కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చారు. కిందికి నీళ్లను తీసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు హారతులు పట్టారు. గోదావరి, కృష్ణా నీటిని ఒడిసిపట్టి కోటి ఎకరాల మాగాణం చేసింది కేసీఆర్ కాదా?. ఇదంతా తెలంగాణ రైతాంగానికి తెలియదా. మీ గురువు చంద్రబాబు బనకచర్ల ద్వారా నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నాడు. చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్నదెవరో ప్రజలకు తెలియదా. నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ నుంచి విముక్తి కల్పించింది కేసీఆర్ కాదా. రెండు దఫాలుగా కేసీఆర్ రైతు రుణమాఫీ చేశారు. కరోనా, నోట్ల రద్దును తట్టుకుని రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్లో ఒక్కదైనా అమలు చేశారా. ఒకేసారి రుణమాఫీ చేస్తామని చెప్పారు.. చేశారా?. రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చకు రావాలో ప్లేస్, డేట్ చెప్పు.. నువ్వు పారిపోతే మేం టైమ్, ప్లేస్ చెబుతున్నాం.. చర్చకు రా. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో 8 తారీఖునాడు చర్చకు సిద్ధం. ఉదయం 11 గంటలకు సమయం ఇస్తున్నాం. వస్తవా.. పారిపోతావో నువ్వే తేల్చుకో అని సవాల్ విసిరారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
6 జూలై 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## యువతను నిర్వీర్యం చేస్తున్న అలవాట్లు!

మన జీవిత శైలి చాలా మారిపోతోంది. ఇప్పుడు మనం గతంతో పోల్చుకుంటే భిన్నంగా జీవిస్తున్నాం. టెక్నాలజీ అభివృద్ధి, నగరాల్లో జీవనం పెరగడం వల్ల మన రోజువారీ జీవితంలో మార్పులు వచ్చాయి. ముఖ్యంగా యువత ఈ మార్పులను ఎక్కువగా అనుభవిస్తోంది. వేగంగా జీవించడం, పని ఒత్తిడి ఎక్కువగా ఉండటం వలన యువత కొత్త కొత్త మార్గాలు వెతుకుతోంది.ప్రస్తుత సమాజంలో జీవనశైలి వేగంగా మారుతోంది. టెక్నాలజీ ప్రగతి, నగరీకరణ, ఉద్యోగాల ఒత్తిడి వల్ల యువత జీవన రీతులు చాలా భిన్నంగా మారాయి. వీటిలో క్లబ్బులు, పార్టీలు, రాత్రి భోజనాలు, అర్ధరాత్రి భోజనాలు అనేవి అత్యంత ప్రాచుర్యం పొందాయి. మొదట్లో ఇవి యువత మధ్య సామాజికీకరణకు, ఆనందానికి సహాయపడగా, ఇప్పుడు అవి అనేక సమస్యలకు కారణమవుతున్నాయి. ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, వ్యసనాలు పెరగడం, సామాజిక మర్యాదలు తగ్గిపోవడం వంటి వాటిని మనం చూడవచ్చు.

ఈ రకమైన అలవాట్ల వల్ల ఎక్కువగా బరువు పెరగడం, జీర్ణ సంబంధ సమస్యలు, నిద్రలేమి, శక్తి తక్కువగా ఉండటం మొదలైన ఆరోగ్య సమస్యలు యువతలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాత్రి భోజనాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు, చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది హృద్రోగాలు, మధుమేహం వంటి జబ్బులకు దారి తీస్తుంది. అలాగే, రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యం ఏర్పడుతుంది. దీని వలన ఒత్తిడి, మానసిక సమస్యలు, డిప్రెషన్ ఎక్కువవుతాయి.

క్లబ్బులు, పార్టీలు, మత్తు పదార్థాల వాడకం యువతను ఆరోగ్యానికి ప్రమాదకరమైన దిశగా నడిపిస్తాయి. మత్తు పదార్థాల వల్ల మెదడుపై ప్రతికూల ప్రభావం చూపించి, వ్యక్తి మానసిక పరిస్థితి దెబ్బతింటుంది. వ్యసనంలో పడిన యువత తాము, తమ కుటుంబాలకు, సమాజానికి పెద్ద నష్టాన్ని కలిగిస్తారు. వారు చదువు, ఉద్యోగాల్లోనూ ప్రతిభ చూపలేక పోవడం, ఆత్మహత్యలు, హింసాత్మక చర్యలు పెరగడం ఈ దుష్ప్రభావాలకు ఉదాహరణలు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి సమాజం, ప్రభుత్వం, కుటుంబాలు కలిసి పని చేయాలి. విద్యా సంస్థల్లో వ్యసన నివారణ కార్యక్రమాలు చేపట్టి, యువతలో అవగాహన పెంచాలి. మత్తు పదార్థాల విక్రయంపై కఠిన చట్టాలు అమలు చేయాలి. రాత్రి క్లబ్బులు, పార్టీలు నిర్వహణలో నియమాలు పెడుతూ, యువత రాత్రి జీవితం క్షేమంగా ఉండేలా చూడాలి. యువతకు వ్యాయామం, మంచి ఆహారం, సక్రమ నిద్ర అలవాట్లను పెంచే కార్యక్రమాలు ప్రారంభించాలి. ప్రతి వ్యక్తి తాను తీసుకునే ఆహారం, జీవనశైలి పట్ల జాగ్రత్త తీసుకోవాలి. సమయానికి భోజనం చేసి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం, పాజిటివ్ ఆలోచనలు కలిగి ఉండటం అత్యంత ముఖ్యం. ఈ చిన్న మార్పులు యువత ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. ముఖ్యంగా కుటుంబాలు యువతతో మితిమీరని రాత్రి జీవితం, మత్తు పదార్థాల వాడకం గురించి మాట్లాడాలి. ప్రేమతో, శ్రద్ధతో వారిని ఆ దుష్ప్రభావాల నుండి దూరంగా ఉంచాలి. సమాజంలో మంచి మద్దతు వలసి వారికి మార్గదర్శకత్వం అందించాలి.

మొదటగా, రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుండదు. శరీరం సరైన రీతిలో ఆహారాన్ని జీర్ణం చేసుకోలేక, బరువు పెరుగుతుంది. బరువు పెరిగితే గుండె రోగాలు, రక్తపోటు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువవుతాయి. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం వల్ల శరీరంలో హార్మోన్లు బాగా పనిచేయకుండా ఉంటాయి. ఇది ఒత్తిడి ఎక్కువవడం, మానసిక సమస్యలు రావడం, శక్తి తక్కువవడం వంటి సమస్యలకు దారి తీస్తుంది. మంచి ఆరోగ్యానికి సకాలంలో నిద్రపోవడం చాలా ముఖ్యం. మత్తు పదార్థాలు వాడటం వల్ల శరీరం క్షీణించిపోతుంది. ఇవి మనసును కుదించేస్తాయి. మత్తు పదార్థాలు వాడే వారు చాలా సేపు అలవాటును విడిచి పెట్టలేరు. దీనివల్ల వారికి ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, స్నేహితులతో ఇబ్బందులు ఏర్పడతాయి. కొంత మంది మత్తు వల్ల బాధతో ఆత్మహత్యలు కూడా చేస్తారు.

ఈ వ్యాధులు యువత జీవితాన్ని దెబ్బతీస్తాయి. చదువు, పని, కుటుంబ బాధ్యతలు నిర్వహించడంలో కష్టపడతారు. ఈ సమస్యలు సమాజానికి కూడా పెద్ద భారంగా మారుతాయి.

అందుకే మనం ఈ చెడు అలవాట్ల నుండి తప్పుకోవాలి. సమయానికి భోజనం చేసి, మంచి ఆహారం తీసుకోవాలి. ప్రతి రోజు మంచి నిద్రపోయి, వ్యాయామం చేయాలి. మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి. ఇలాంటివి పాటిస్తేనే ఆరోగ్యం బాగుంటుంది, మన జీవితం సుఖంగా ఉంటుంది.

మొత్తానికి, రాత్రి జీవితం, మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వాటిని నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవడం అవసరం. యువత ఆరోగ్యకరంగా, సజీవంగా ఉండాలంటే ఈ మార్గదర్శకాలు పాటించడం తప్పనిసరి. మన సమాజం, మన దేశం ఈ మార్పుల ద్వారా మాత్రమే భవిష్యత్తులో గొప్ప అభివృద్ధిని సాధించగలదు. అందుకే ఈ సమస్యలపై ప్రతి ఒక్కరు చురుకుగా ఉంటూ, సహకారం అందించాలి. సక్రమ జీవనశైలి అలవాటు చేసుకుని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకునినే యువత తమ కలలు నెరవేర్చగలుగుతుంది.

ఇలా మనం కలసి కృషి చేస్తే, రాత్రి జీవితం వల్ల కలిగే అనారోగ్యాలను తగ్గించి, భారతీయ యువతను ఒక ఆరోగ్యవంతమైన, సమర్థవంతమైన జనరేషన్గా తీర్చిదిద్దవచ్చు. ఈ మార్గంలో మన సమాజం కూడా శక్తివంతంగా ఎదగగలదు. అందుకే ఈ అంశాన్ని గట్టిగా తీసుకొని, సమగ్ర మార్పులు తీసుకోవడం మన అందరి బాధ్యత.ఈ పరిస్థితిని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. సమయానికి సక్రమ ఆహారం, నిద్రపోవడం, వ్యాయామం వంటి మంచి అలవాట్లు పాటించాలి. అలాగే, మత్తు పదార్థాలను పూర్తిగా త్యజించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి. కుటుంబాలు, సమాజం, ప్రభుత్వం కలసి యువతలో ఈ అవగాహనను పెంపొందించాలి. ఆరోగ్యంగా, సుఖంగా ఉండే యువత మాత్రమే మన సమాజానికి, దేశ అభివృద్ధికి శక్తివంతమైన భవిష్యత్తు అందించగలరు. అందువల్ల మన అందరి సహకారం, జాగ్రత్తతో ఈ సమస్యలను ఎదుర్కోవాలి. సక్రమ జీవనశైలి ద్వారా ఆరోగ్యవంతమైన, ఉజ్వలమైన భవిష్యత్తు సాధ్యం!



## అభివృద్ధిలో భారత్‌కి సింగపూర్ ఆదర్శమా?

■ స్వతంత్ర దేశంగా ఎన్నో కష్టాలు ఎదురొడ్డిన సింగపూర్ ■ దృఢమైన దృష్టితో పరిపాలించిన నాయకత్వం ■ విద్యా వ్యవస్థను బలపరచి యువతకుఅద్భుత శిక్షణ
■ సాంకేతిక రంగంలో నైపుణ్యాలతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగు
■ సమాజ శుభ్రత, క్రమశిక్షణ పాటించడం తో మరింత అభివృద్ధి

తేజస్వి
హైదరాబాద్

సింగపూర్ దేశం ఎంతటి అభివృద్ధి సాధించిందో చూసినప్పుడు మనం ఆశ్చర్యపోవాల్సిందే. చాలా చిన్న దేశం అయినప్పటికీ, ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా సింగపూర్ నిలిచింది. ఈ దేశం ఎందుకు అభివృద్ధి చెందింది? ఏ మార్గాలు దానిని విజయవంతం చేశాయో తెలుసుకోవాలి. అలాగే మన భారతదేశం కూడా అలాంటి దిశలో ముందుకు వెళ్లాలంటే ఏం చేయాలి అనేది తెలుసుకోవడం కూడా ప్రస్తుత సందర్భంలో చాలా ముఖ్యం.

సింగపూర్ స్వతంత్ర దేశంగా స్థాపించబడినప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొంది. సహజ వనరులు లేకపోవడం, నిరుద్యోగ సమస్యలు, దారిద్ర్యం వంటి సమస్యలు ఎక్కువగా ఉండేవి. కానీ దేశాన్ని పరిపాలించిన నాయకత్వం దృఢమైన దృష్టితో ముందుకు సాగింది. అవినీతి లేని పారదర్శక పాలనను అమలు చేయడం వలన ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకున్నారు. విద్యా వ్యవస్థను బలపరచడం ద్వారా యువతకు మంచి శిక్షణ ఇచ్చారు. సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడింది. వ్యాపారానికి అనువైన వాతావరణం సృష్టించడం వలన విదేశాల నుంచి పెట్టుబడులు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించబడింది.

పట్టణాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా నిర్వహించడం ద్వారా పర్యాటకులు ఎక్కువగా రావడంతో అది కూడా ప్రధాన ఆర్థిక వనరుగా మారింది. న్యాయ వ్యవస్థ కచ్చితంగా పని చేయడం వలన చట్టాల అమలులో నాణ్యత పెరిగింది. ప్రజలలో క్రమశిక్షణ పెరిగి దేశ అభివృద్ధికి సహకారం పెరిగింది.

మన భారతదేశం కూడా చాలా పెద్ద దేశం. అనేక సహజ వనరులు, మానవ శక్తి మన దగ్గర ఉన్నాయి. కానీ పలు కారణాల వల్ల అభివృద్ధిలో మాత్రం మందకొడిగానే ముందుకు వెళ్తోంది. అందుకే మనం సింగపూర్ దేశం నుండి పాఠాలు నేర్చుకోవాలి. మొదటగా మన పాలన వ్యవస్థలో అవినీతి తగ్గించాలి. చట్టాలను కఠినంగా అమలు చేయాలి. మన విద్యా వ్యవస్థను పునఃస్థాపించి యువతకు నైపుణ్యాలను ఇవ్వాలి. ప్రాథమిక విద్యను కూడా శ్రద్ధగా అందించాలి.

మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చేయాలి. రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, ఎలక్ట్రానిక్ సేవలు అందుబాటులో ఉండాలి. దేశంలో వ్యాపారాలు సులభంగా జరిగేలా సరళమైన విధానాలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. మన పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. దేశ ప్రజల్లో క్రమశిక్షణ, శ్రమపట్ల గౌరవం పెంపొందించాలి.అలాగే, మన దేశంలో ఉన్న అద్భుతమైన సాంస్కృతిక, భౌగోళిక వైవిధ్యాలను పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేయాలి. దేశంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేయాలి. ఇంజనీరింగ్, వైద్యశాస్త్రం, సాంకేతిక రంగాలలో యువతకు మంచి శిక్షణలు ఇవ్వాలి. దేశ అభివృద్ధికి ప్రతి వ్యక్తి భాగస్వామి అవ్వాలి.

సింగపూర్ చిన్న దేశం కాబట్టి తక్కువ సవాళ్లు ఉంటాయని భావించడం తప్పు. అక్కడి ప్రజలు, నాయకులు కలసి పని చేసి దేశాన్ని అభివృద్ధి చేయడం ఎంతో గొప్పది. మన దేశం కూడా ఇలాంటి సమన్వయంతో, కృషితో ముందుకు వెళ్లాలి. అందువల్ల దేశాన్ని పరిపాలించే వారు, ప్రజలు కలిసి దేశ అభివృద్ధికి కృషి చేయాలి. ఆ విధంగా మన దేశం త్వరలోనే ఎదిగిన దేశాలలో ఒకటిగా నిలుస్తుంది.

సింగపూర్ అభివృద్ధి సాధించడంలో ఉన్న మరో ముఖ్యమైన అంశం అక్కడి ప్రజల క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతగల భావన. ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని మంచిగా చేసుకోవడమే కాక, ఇతరులను గౌరవించడంతో పాటు సమాజ శుభ్రత, క్రమం పాటించడం వారికి అలవాటు అయింది. వీటి వల్ల నగరాలు ఎంతో శుభ్రముగా, అందంగా మారాయి. మన దేశంలోనూ ప్రజల్లో ఇలాంటి ఆలోచనలు, అలవాట్లు పెంపొందించుకోవడం చాలా అవసరం. చిన్న చిన్న పనులనూ బాధ్యతగా చేసుకోవడమే దేశ అభివృద్ధికి పెద్ద తోడ్పాటు ఇస్తుంది.

సింగపూర్ లో సాంకేతిక రంగం అభివృద్ధికి పెద్ద ప్రాధాన్యత ఇచ్చారు. ఆ దేశం చిన్నవయసులోనే కంప్యూటర్ విద్యను ప్రతి పాఠశాలలో ప్రవేశపెట్టింది. దాంతో యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు రావడం వలన పెద్ద పెద్ద కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెట్టాయి. భారతదేశంలో కూడా సాంకేతిక విద్యను సమర్థవంతంగా అందించి, యువతలో ఆసక్తి పెంచడం అవసరం. ప్రాథమికంగా ఆంగ్ల భాషలో నైపుణ్యం, కంప్యూటర్ విజ్ఞానం ఉండటం అభివృద్ధికి తప్పనిసరి.

అదనంగా, సింగపూర్ ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షించడంలో పెద్ద శ్రద్ధ పెట్టింది. పచ్చని తోటలు, పార్కులు నిర్మించి నగరాలు ఆకర్షణీయంగా మార్చాయి. ఇవి ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల అభివృద్ధికి దోహదపడినవే. మన దేశంలోనూ పెద్ద పట్టణాలు గ్రీన్ జోన్ లుగా మార్చే ప్రయత్నాలు జరగాలి. ఇది ప్రజలకు మంచి జీవన వాతావరణాన్ని కల్పిస్తుంది.

భారతదేశం భౌగోళికంగా పెద్ద దేశం కాబట్టి విస్తృత వ్యాప్తి ఉండటం కొంత సవాలు. కానీ ఈ విస్తారంతో పాటు మన దగ్గర విభిన్న సంస్కృతులు, సంపదలు ఉన్నాయి. వీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే, మన దేశ అభివృద్ధికి పెద్ద తోడ్పాటు ఉంటుంది. సింగపూర్ తరహా శ్రద్ధతో, సమన్వయంతో పని చేస్తే, దేశం ఎన్నడైనా అభివృద్ధి సాధించగలదు.

సింగపూర్ లాంటి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలంటే అనేక రంగాలలో పలు విధానాలు, మార్పులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మార్పులు స్థూలంగా, పద్ధతిగానూ, సమగ్రంగా ఉండాలి. మొదటగా, పాలనా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించుకోవాలి. అవినీతి, అఫీల్ యేట్ వ్యవహారాలను తగ్గించి, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సత్వర, నిష్పక్షపాత సేవలు అందించేటట్లు మార్చుకోవాలి. అధికారుల పనితీరులో గట్టి నియంత్రణలు ఉండాలి. సింగపూర్ లాగా కఠిన చట్టాలు అమలులో పెట్టడం భారతదేశంలో అవసరం.

రెండవది, విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేయాలి. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు నాణ్యతను పెంచాలి. ప్రతి విద్యార్థికి సాంకేతిక, ఆంగ్ల భాషా నైపుణ్యాలు ఇచ్చే విధంగా విద్యా విధానాలు రూపొందించాలి. సాంకేతిక విద్య, పరిశోధన రంగాలను ప్రోత్సహించాలి. ఇలాంటి మార్పులు యువతను ప్రపంచస్థాయి మార్కెట్ లో పోటీపడగలిగేలా తీర్చిదిద్దతాయి.

మూడవది, మౌలిక సదుపాయాల విస్తరణ. రహదారులు, రైల్లు, విమానాశ్రయాలు, పోర్టులు, డిజిటల్ ఆధారిత సేవలు వేగంగా అభివృద్ధి చేయాలి. దేశ వ్యాప్తంగా సమగ్ర రవాణా, సమాచార జాలాలు ఉండాలి. ఇవి వ్యాపారం, పరిశ్రమలకు గట్టి మద్దతు ఇస్తాయి.నాల్గవది, వ్యాపార వాతావరణాన్ని సులభతరం చేయడం. పన్ను విధానాలు సరళంగా ఉండాలి. పెట్టుబడులకు అనుకూలమైన నియమావళి ఉండాలి. చట్టాలు తేలికగా, త్వరగా అమలులోకి రావడం వల్ల విదేశీ, స్థానిక పెట్టుబడిదారులు ఆకర్షితులవుతారు.

ఐదవది, పర్యావరణ పరిరక్షణ. పరిశుభ్రతకు శ్రద్ధ పెట్టి, హరిత వాతావరణం ఏర్పరచాలి. నీటి, గాలి కాలుష్యాన్ని తగ్గించే చర్యలు అవసరం. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచాలి.ఆరవది, సామాజిక సమగ్రత పెంపొందించాలి. వివిధ భాషలు, సంస్కృతులు, జాతుల మధ్య సామరస్యాన్ని పెంచి దేశ ఐక్యతను బలపరచాలి. సింగపూర్ లో కూడా ప్రజలు ఒకతే భావంతో కలిసి పనిచేశారు. అలాంటిదే మన దేశంలో కూడా కావాలి. ఏడవది, సాంకేతిక పరిజ్ఞానం ఆమోదించి, డిజిటలీకరణపై భారీగా దృష్టి పెట్టాలి. ప్రభుత్వ కార్యాలయాలు, సేవలు ఆన్లైన్లో అందుబాటులో ఉండటం ప్రజలకు సౌకర్యాన్ని కల్పిస్తుంది. పనులు వేగంగా, సమర్థవంతంగా నడుస్తాయి. ఎనిమిదవది, న్యాయ వ్యవస్థ సమర్థత పెంపొందించాలి. న్యాయ సేవలు అందరికీ సమానంగా తక్కువ సమయంలో అందాలి. చట్టాలు కఠినంగా అమలులోకి రావాలి. దీని వలన ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెరుగుతుంది.ఇవి మొత్తం కలిపితేనే భారతదేశం సింగపూర్ లాంటి అభివృద్ధి సాధించవచ్చు. ఒక్కో రంగంలో జాగ్రత్తగా, సమగ్రంగా మార్పులు తీసుకోవడం తప్ప మరొక మార్గం లేదు. ప్రజలు, నాయకులు, అధికారులు కలిసి పని చేస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమే.సింగపూర్ వంటి దేశాలు కూడా స్వయంప్రతిపత్తితో ఎదుగుతున్నాయి. . కేవలం పెద్ద బడ్జెట్ ఉంటేనే అభివృద్ధి సాధ్యం కాదని, సరికొత్త ఆలోచనలు, కొత్త విధానాలు, కఠిన సంకల్పంతో ముందుకు సాగితే ఏ దేశం అయినా అభివృద్ధి సాధించగలదని మనం గ్రహించాలి. భారతదేశం కూడా ఈ మార్గం లో కదులుతుండాలి. ప్రజలు, నాయకులు, అధికారులు కలసి పనిచేస్తేనే దేశం పక్కా అభివృద్ధి సాధించగలదు.

భారతదేశం సింగపూర్ లాంటి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే సమగ్ర, సమర్థవంతమైన విధానాలు అమలు చేయడం తప్పనిసరి. పారదర్శక పాలన, అవినీతి నివారణ, విద్యా సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన ఆమోదం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక ఐక్యత, న్యాయ వ్యవస్థలో సమర్థత వంటి అంశాల్లో అవగాహన పెంచి, దీర్ఘకాలిక లక్ష్యాలతో కృషి చేయాలి. సింగపూర్ చేసిన దాని స్ఫూర్తిని మనం తీసుకుని, దేశంలోని ప్రతి వర్గం, ప్రతి వ్యక్తి కలిసి, సమన్వయంతో ముందుకు సాగితే భారతదేశం గర్వించదగ్గ అభివృద్ధిని సాధించగలదు. ఈ మార్గంలో మన చిహ్నం కేవలం శ్రమ, పట్టుదల మరియు ఆత్మనిబద్ధతే కావాలి. అందరి కృషితో, సమగ్ర మార్పులతోనే భారతదేశం ప్రపంచంలో సింగపూర్ లాంటి ప్రగతిశీల దేశంగా నిలవగలదు. అందుకు మన సమాజం, ప్రభుత్వాలు కలసి, నిర్ణయాత్మకంగా ముందుకు రావాలి. భారత్ యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఈ మార్గదర్శకత్వం తప్పనిసరి.



## బీసీలు బిచ్చగాళ్లు అనుకుంటున్నారా....?

■ ఇంకెంతకాలం మమ్మల్ని మోసం చేస్తారు..! ■ విద్య, ఉద్యోగాల్లో అసమానతలు తొలగేది ఎన్నటికి?
■ నేటికీ రాజకీయాల్లో దక్కని తగిన ప్రాతినిధ్యం ■ సామాజిక, ఆర్థిక పరిస్థితులు తీవ్ర వెనుకబాటుతనం
■ వృత్తి పనుల కులాలు భూములు కోల్పోతున్న వైనాలు

మన్నారం నాగరాజు
95508 44433

భారత స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, బీసీ (బ్యాక్వర్డ్ క్లాస్) వర్గం అభివృద్ధి పరంగా ఇప్పటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, కార్మిక వృత్తుల్లో ఆధారపడే బీసీలకు స్వాతంత్ర్యం అనంతరం మొదటి ప్రధాని నెహ్రూ టెక్నాలజీ ఆధారంగా సమాన సమాజ నిర్మాణాన్ని ప్రతిపాదించినా, అందులో ఈ వర్గానికి సరైన ప్రాతినిధ్యం దక్కలేదు.వీ.పి.సింగ్ ప్రభుత్వం 1990లో మండల కమిషన్ ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేసినప్పటికీ, తదుపరి ప్రభుత్వాల పాలనలో బీసీల సమస్యలపై దృష్టి తగ్గింది. విద్య, ఉద్యోగాల్లో అసమానతలు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలు ఈ వర్గ అభివృద్ధికి అడ్డుగోడలుగా నిలిచాయి.ఎన్నికల సమయంలో బీసీ ఓట్లపై ఆసక్తి చూపే రాజకీయ పార్టీలు, నాయకత్వ స్థాయికి వారిని తీసుకురావడంలో మాత్రం వెనుకంజ వేసిన చరిత్ర ఉంది. ప్రస్తుత ప్రధాని మోదీ బీసీ వర్గానికి చెందినవారైనా, ఆయన హయాంలో వచ్చిన సంక్షేమ పథకాలు సమగ్ర ఫలితాలు ఇవ్వలేదన్న విమర్శలు ఉన్నాయి.అంతేగాక, బీసీల మధ్యే ఉన్న వర్గీయ విభజనలు కొందరికి మాత్రమే లాభం చేకూర్చాయి. ఈ విభజన రాజకీయాలకు ఉపయోగపడుతోంది. బీసీలు ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం తీవ్రంగా ఉంది. అసలు పరిస్థితిని విశ్లేషించి, కుల గణన ఆధారంగా అన్నివర్గాలకు న్యాయం జరిగే విధానాలు అమలైతే గానీ, అభివృద్ధి వాస్తవంగా కనిపిస్తుంది.ఈ అధ్యాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బిసిల ఉద్యమ పుట్టుక, అభివృద్ధిని సమగ్రంగా చిత్రీకరిస్తుంది. మొదటగా, బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తీవ్ర వెనుకబాటుతనం, భూముల లేమి, సంప్రదాయ వృత్తుల పతనం ద్వారా ఏర్పడినట్లు వివరిస్తుంది. బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యానంతరం వరకు ఆధిపత్య కులాలు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, భూములు అందిపుచ్చుకుని సామాజికంగా పైచెరిగాయి. బ్రాహ్మణులు, రెడ్డి, కమ్మ, కాపు వంటివారు భూస్వాములు, అధికారు లుగా ఎదగగా, బిసిలు %-% ముఖ్యంగా, అగ్నికుల క్షత్రియ, గంగ పుత్ర, వాల్మీకి బోయ, దొమ్మర, గంగిరెద్దు, మంతరాసి, మొండివారు, బుడబుక్కల, ముత్యాలమ్మ వాండ్లు, వీరముష్టి (నట్టికోతలు), నక్కల, పిచ్చిగుంటల, నక్కల, దాసరి, బందర, బండ.ముదిరాజ్, చాకలి, మంగలి, దర్జీ, మత్స్యకార వంటివారు %-% భూముల్లేని కూలీలు, పేదరైతు లుగా మిగిలారు.వివిధ సర్వేలు చూపినట్లుగా, బిసిలు, ఎస్సీలలో అత్యధి కులు భూమి లేని వర్గానికి చెందారు. వృత్తిపనుల కులాలు భూములు కోల్పోయి కూలీలుగా మారినట్లు అధ్యయనాలు స్పష్టం చేశాయి. గ్రామీణ ఆర్థిక అసమానతలు పెరిగిన నేపథ్యంలో బిసిలలోని పేదలు, నిమ్న వర్గాలు శ్రమజీవులుగా మిగిలిపోయారు. దీంతో బిసిలు తమ వంచనను గుర్తించి ఉద్యమాలకు మద్దతుగా నిలబడే స్థితికి వచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, 15(4), 16(4), 46, ఆర్టికల్స్ ప్రకా రం "బలహీన వర్గాలు"గా గుర్తింపు పొందిన ఒబిసిలకు రిజర్వేషన్లతో పాటు ఇతర అభివృద్ధి చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సమకాలీన పరిణామాలే బిసి ఉద్యమంలో చైతన్యం కలిగించాయి.స్వాతంత్ర్యానంతర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా గ్రామీణ ధనిక వర్గాలకు లాభం చేకూర్చాయి. భూములు, సంబంధాలు ఉన్నవారు పంచాయితీ రాజ్ పథకాలు, పరపతి సంస్థల రుణాలు సులభంగా పొందారు. వీరి ఆధిపత్యం గ్రామీణ రాజకీయ వ్యవస్థలపైనా నెలకొంది. తక్కువ భూములు కల బీసీ, ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ప్రయోజనం తక్కువగా అందింది. స్థానిక సంస్థల్లో కూడా ధనిక వర్గాల ప్రభావం అధికంగా ఉండటంతో బీసీలకు రాజకీయ, సామాజిక అవకాశాలు అధికంగా దక్కలేదు.ఇది గుర్తించిన రాజ్యాంగం పౌరులందరికీ సమానత్వం, న్యాయం, అవకాశాల హామీ ఇస్తూ 15 (4), 16 (4), 38, 46వ ఆర్టికల్లో బలహీన వర్గాలకు ప్రత్యేక రక్షణలు కల్పించేందుకు అవకాశం కల్పించింది. వీటి ద్వారా వెనుకబడిన వర్గాల విద్య, ఉపాధి రంగాలలో పురోగతికి మార్గం వేసింది. కేంద్ర ప్రభుత్వం 340 (1) నిబంధన ప్రకారం 1953లో కాకా కాలేల్కర్ కమిషన్ను, 1979లో బి.పి. మండల్ కమిషన్ను నియమించింది. మొదటినిది నిర్లక్షించబడినా, రెండోది బీసీలకు 27% రిజర్వేషన్లకు దారి తీసింది. మండల్ కమిషన్ 3,743 కులాలను బీసీలుగా గుర్తించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చెందిన ఒబిసి కులాలు 292గా ఉన్నాయి. అయినా, కొన్ని అగ్రకులాల చేర్పు వల్ల జాబితా వివాదాస్పదమైంది. రాష్ట్రం రిజర్వేషన్లు ఆమోదించినా జాబితాను తిరస్కరించింది.ఈ విధంగా, స్వాతంత్ర్యం అనంతరం ధనిక వర్గాలు అధికారాన్ని నిలబెట్టుకోగా, బీసీలకు రాజ్యాంగం ద్వారా కొంత న్యాయం జరిగిందని చెప్పవచ్చు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బీసీ (వెనుకబడిన తరగతులు) గుర్తింపు, రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ప్రభుత్వం అనేక చొరవలు తీసు కుంది. 1956కుముందు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో కలిపి 60 బీసీ కులాలు ఉండగా, 1963లో ప్రభుత్వం 139 కులాల జాబితాతో జీఓ 1886ను జారీ చేసింది. కానీ కోర్టులో తిరస్కరించబడింది. తర్వాత 1966లో 112 కులాలతో జీఓ 188 జారీ చేసి, వృత్తి కళాశాలలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు. కానీ అదే కోర్టు తిరస్కరించడంతో అనంతరామన్ కమిషన్ను 1968లో ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ 93 కులాలను బీసీలుగా గుర్తించి, రిజర్వేషన్లను ఎ-బి-సి-డి గ్రూపులుగా విభజించింది. ఆ తర్వాత మురళీధరరావు కమిషన్ నివేదిక ఆధారంగా 1986లో జీఓ 166 ద్వారా బీసీ కులాలను 146కి పెంచారు. హైదరాబాద్ ప్రాంతంలో బీసీ ఉద్యమాలకు బొజ్జా నరసింహులు కీలక పాత్ర పోషించారు. 1935లో మున్నూరు కాపు మహాసభల ద్వారా బలహీన వర్గాలను చైతన్యపరిచారు. 1954లో హైదరాబాదు బ్యాక్వర్డ్ క్లాసెస్ అసోసియేషన్ స్థాపించి బీసీలకు ఒక వేదికగా మలిచారు. కేంద్ర బీసీ కమిషన్లో సభ్యునిగా కూడా పనిచేశారు. అదే సమయంలో పద్మశాలీ ఉద్యమం కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో జరిగింది. 1957 లో నీలం సంజీవరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు, బీసీ జాబితా ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆధారంగా చేసుకుని తయారు చేయాలన్న నిర్ణయం వివాదాస్పదమైంది. బీసీ ఉద్యమాన్ని ఏకం చేసేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీ అసోసియేషన్ (ఏపిబిసిఏ) ఏర్పడింది. ఈ అసోసియేషన్లో పలువురు ప్రాచీన సంఘాలు విలీనమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గౌడ్లు, మున్నూరుకాపులు, పద్మశాలీలు, మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులు, ముదిరాజులు, విశ్వబ్రాహ్మణులు, రజకులు, కుర్మలు, నూర్బషా, గంగపుత్ర, భట్రాజ్ వంటివారు తమ వృత్తి సంఘాలుగా ఎదిగి రిజర్వేషన్ల సాధనకు కృషి చేశారు.1970లలో ఆంధ్రప్రదేశ్లో బీసీల హక్కుల కోసం శక్తివంతమైన ఉద్యమం ప్రారంభమైంది. 1971 మే 27న గాంధీభవన్లో సమావేశమైన బీసీ నాయకులు ఉమ్మడి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కాటం లక్ష్మీనారాయణ, కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న తదితరులు కీలకంగా పాల్గొన్నారు. సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి ప్రోత్సాహంతో విజయవాడలో బీసీ మహాసభ జరిగింది. అనంతరం అనగాని భగవంతరావు అధ్యక్షతన బీసీ కాంగ్రెస్ ఏర్పాటైంది. దీనికి భిన్నంగా కొండా లక్ష్మణ్ ఆధ్వర్యంలోని బీసీ కాంగ్రెస్ రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు ప్రకటించింది.

పీవీ నరసింహారావు హయాంలో మరో బీసీ మహాసభ విజయవాడలో జరిగింది. 1973లో బెంగళూరులో దేవరాజ్ అర్సు సహకారంతో దక్షిణ భారత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల మహాసభలో ఇందిరాగాంధీ ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. 1979లో హైదరాబాదులో గౌతు లచ్చన్న అధ్యక్షతన జరిగిన మహాసభలో బీసీలకు 40% రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానించారు. అదే సంవత్సరం మరొక సభలో రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని సాధించాలంటే బీసీలకు తగిన ప్రాతినిధ్యం, నిధులు, చట్టబద్ధమైన చర్యలు అవసరమని పేర్కొన్నారు.బీసీ సంఘాలు పరస్పరం విలీనం కావాలని, రాజకీయేతర సంస్థలను బలోపేతం చేయాలనే ఆలోచన కూడా పుట్టుకొచ్చింది. చెన్నారెడ్డి కాలంలో జరిగిన బీసీ సదస్సులో చేసిన సిఫారసులు అమలుకాలేదు.

తెలుగుదేశం పార్టీ %-% ఓబీసీల పట్ల వైఖరి, ఉద్యమాల ప్రభావం: ఒక సంక్షిప్త అవలోకనం,1982లో టిడిపి ఏర్పడి, 1983లో ఎన్టీఆర్ అధికారంలోకి రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు ఎన్టీఆర్, ఓబీసీలతో ప్రత్యేక బంధం పెంచుకున్నారు. పేదలు, నిరుద్యోగ విద్యావంతులు, ముఖ్యంగా బీసీలను పార్టీకి ఆహ్వానించి, వారికి ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణలో పద్మశాలి, గౌడ, మున్నూరుకాపు, యాదవులుబీ ఆంధ్రాలో కాపు, బలిజ, గవర కులాలవారు టిడిపికి ఆకర్షితులయ్యారు. ఎన్టీఆర్ వారికి ఎమ్మెల్యే టికెట్లు, ఆర్థిక సహాయం ఇచ్చి ప్రోత్సహించారు. 1983లో 61 ఎమ్మెల్యే సీట్లు, 1985లో 59 ఓబీసీలు టిడిపి తరఫున అసెంబ్లీకి ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్, మండల స్థాయిలోనూ వారికి పదవులు లభించాయి.1980లలో మురళీధరరావు కమిషన్ (1986) బిసి రిజర్వేషన్లను 27% నుంచి 44%కి పెంచాలని సిఫారసు చేసింది. ఈ నివేదిక అమలుకు బిసి సంఘాలు ఉద్యమించాయి. తిరుపతిలో బిసి కాన్ఫరెన్స్ నేపథ్యంలో టిడిపి ప్రభుత్వం 1986 జూలైలో అకస్మాత్తుగా నివేదికను ఆమోదించింది. అయితే, ప్రభుత్వం చర్చలు లేకుండా తొందరపడి నిర్ణయం తీసుకోవడం విమర్శలకు దారి తీసింది.మండల్ కమిషన్ నివేదికపై బిసి సంఘాలు జాతీయ స్థాయిలో ఉద్యమించాయి. 1990లలో "వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం" అనే నినాదంతో బిసి ఫెడరేషన్లు, ఉద్యమ వేదికలు ఏర్పడ్డాయి. గౌడలు, పద్మశాలీలు, మున్నూరుకాపులకు ప్రత్యేక హాస్టళ్లు, విద్యా-ఉద్యోగ రిజర్వేషన్ల వల్ల ఓబీసీలలో చిన్న మధ్యతరగతి పుట్టుకొచ్చింది. ఇది వారిలో రాజకీయ, సామాజిక స్పృహను పెంచింది.అయితే, బిసి ఉద్యమం కులాలవారీగా నడవడం, ఉమ్మడి స్పృహ లోపించడం, నాయకత్వ విభేదాలు వంటి సమస్యలతో బలహీనపడింది. ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని చీల్చేందుకు ప్రయత్నించడం, బిసి ఉద్యమం పూర్తిస్థాయిలో సమన్వయాన్ని సాధించలేకపోవడానికి ప్రధాన కారణమయ్యాయి. భవిష్యత్తులో బిసిలందరికీ సమాన హక్కులు, ఉమ్మడి రాజకీయ ప్లాట్ఫాం అవసరం.దేశంలో బీసీ ( తాడిత పీడిత వర్గాలు) రిజర్వేషన్ల విషయంలో జరగాల్సిన న్యాయం ఇప్పటికీ పూర్తి స్థాయిలో జరగలేదు. రాజ్యాంగం బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు మార్గం చూపినా, దాన్ని అమలు చేసే విషయంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. గత 75 సంవత్సరాలుగా బీసీలు పోరాటంలోనే ఉన్నారు. కానీ పాలకులు మాత్రం బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తూ, హక్కుల్ని పక్కన పెట్టారు.జాతీయ పార్టీల చరిత్రను చూస్తే బీసీలకు సంబంధించి స్పష్టమైన దృష్టికోణం కనిపించదు. పార్టీలు ఎన్నికల సమయంలో బీసీలను ఆకట్టుకునే వాగ్దానాలు చేస్తాయి కానీ గెలిచిన తరువాత వాటి అమలుపై నిష్క్రియత కనబడుతుంది. ఈ నేపథ్యంలో, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. అసెంబ్లీల్లో, పార్లమెంటులో బీసీలకు జనాభా మేర ప్రాతినిధ్యం లేదు. ఇందుకు కారణం ౦ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేనిదే కాకుండా, పార్టీలలోనూ బీసీలకు నాయకత్వ స్థాయిలో అవకాశం ఇవ్వకపోవడమే.ఇలాంటి పరిస్థితుల్లో బీసీలు ఒకేచోట నిలబడితేనే మార్పు సాధ్యం అవుతుంది. దేశవ్యాప్తంగా బీసీలను ఏకతాటిపైకి తేర్చి, రాజకీయంగా బలమైన ఒత్తిడిని తీసుకురావాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రావచ్చు. ఇది వచ్చిన తర్వాతే విద్య, ఉద్యోగ రంగాల్లో సుస్థిరంగా రిజర్వేషన్లు అమలవుతాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కొంతమంది బీసీ నాయకులు మాత్రమే పదవుల్లోకి వచ్చారు కానీ, వారు సామూహిక ప్రయోజనాల కంటే పార్టీ ఆదేశాలకే లోబడి ఉంటున్నారు. ఇది బీసీ సమాజానికి మేలు చేయదు.

అందుకే బీసీలంతా తమ వర్గ రాజకీయ అస్తిత్వాన్ని గుర్తించి, స్వరాజ్యాధికారంగా ఆలోచించాలి. ఒక దళితునికి ఉన్న రాజకీయ రిజర్వేషన్ ఎందుకు బీసీకి ఉండకూడదు? ఒక గిరిజనునికి ఉన్న హక్కులు బీసీలకు ఎందుకు ఉండకూడదు? ఈ ప్రశ్నల్ని బలంగా లేవనెత్తాలి. ప్రజాస్వామ్యంలో సంఖ్యను బలంగా వినిపించాలంటే సంఘటిత పోరాటమే మార్గం.మొత్తం మీద, బీసీల రాజకీయ, ఆర్థిక, విద్యా ప్రగతికి రిజర్వేషన్లు అత్యవసరం. అలాంటి రిజర్వేషన్లు సాధించాలంటే ౦ బీసీలంతా సామూహికంగా ఉద్యమిస్తే తప్ప మార్పు రాదు. ఇప్పుడు జరిగిన నిర్లక్ష్యాన్ని చరిత్ర మర్చిపోదు. కానీ, బీసీలు కలిసికట్టుగా ముందుకు వస్తే భవిష్యత్తు చరిత్రను మాత్రం రాయగలరు.

## 12 నుండి అమెజాన్ ప్రైమ్ డే: హోమ్ అప్‌గ్రేడ్‌లు




అమెజాన్ ఇండియా జూలై 12 నుండి జూలై 14, 2025 వరకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రైమ్ డే ఈవెంట్‌ను తిరిగి తీసుకువస్తోంది, హోమ్, కిచెన్ మరియు అవుట్‌డోర్ వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తోంది. కస్టమర్‌లు హోర్ట్ డేవిడ్సన్, యురేకా ఫోర్బ్స్, బాష్, ఆటంబర్గ్ మరియు మరెన్నో వంటి ప్రముఖ బ్రాండ్‌ల నుండి 750కి పైగా బెస్ట్ సెల్లింగ్ మరియు కొత్త లాంచ్‌లనులిలి కనుగొనవచ్చు. ICICI మరియు SBI కార్డ్ హోల్డర్‌లు 10% తక్షణ డిస్కౌంట్‌తో పాటు చిన్న ఉపకరణాలు మరియు ఫర్నిచర్‌పై ₹1,200 వరకు క్యాష్‌బ్యాక్‌తో ప్రయోజనం పొందుతారు.

మోటార్‌బైక్‌లు మరియు అవుట్‌డోర్ విభాగాలలో, కాంబియోగా బై అవాన్‌లి ఈటన్ 26T ఎంటీబీ వంటి అధిక-పనితీరు గల సైకిల్‌లను పరిచయం చేస్తుంది, ఇది నగరం మరియు ట్రైల్ రైడ్‌లకు సరైనది. ఇవి స్మార్ట్ గేర్ ట్రాన్సిషన్ కోసం షిమానో రాపిడ్ ఫైర్ షిఫ్టర్‌లతో అమర్చబడి ఉంటాయి మరియు ఉత్తేజకరమైన ప్రైమ్ డే ధరలకు అందుబాటులో ఉంటాయి. ఫర్నిచర్ ఫ్రంట్ లో, డ్రోగో మరియు ఎనిగ్మాటిక్ వుడ్ వర్క్స్ నుండి కొత్త లాంచ్‌లు ఎర్గోనామిక్ కుర్చీలు, ప్రీమియం చెక్క పుస్తకాల అరలు మరియు మల్టీ-యుటిలిటీ స్టోరేజ్ సొల్యూషన్‌లను అందిస్తాయి, ఇవి మీ లివింగ్ స్పేస్‌ను స్టైల్ మరియు కంఫర్ట్‌తో పెంచుతాయి. ఈ ప్రైమ్ డే కి స్మార్ట్ ఉపకరణాలు కేంద్ర బిందువుగా ఉన్నాయి. యురేకా ఫోర్బ్స్ ఆక్వాగార్డ్ బ్లేజ్ ఇన్స్టా వంటి వినూత్న వాక్యూమ్ క్లీనర్‌లు మరియు వాటర్ ప్యూరిఫైయర్‌లను అందిస్తుంది, ఇవి పరిశుభ్రమైన ఇళ్లు మరియు సురక్షితమైన నీటిని నిర్ధారిస్తాయి. ఆటంబెర్గ్ భారతదేశపు మొట్టమొదటి అడాప్టివ్ వాటర్ ప్యూరిఫైయర్, ఇంటెలిజెంట్ మరియు శక్తి-సమర్థవంతమైన బిఎల్‌డిసి సీలింగ్ ఫ్యాన్‌లను 65% వరకు విద్యుత్ పొదుపుతో అందిస్తుంది - సాంకేతికత మరియు డిజైన్ యొక్క పరిపూర్ణ కలయిక.

## మహీంద్రా బిఇ 6, ఎక్స్‌ఇవి 9ఇ ప్యాక్ టూ డెలివరీలు ప్రారంభం




జూలై 5, 2025న మహీంద్రా ప్రకటించిన తాజా అప్‌డేట్ ప్రకారం, భారతదేశంలోని అత్యంత వేగంగా అమ్ముడవుతున్న ఈవీ ఎస్‌యూవీలలో బిఇ 6 మరియు ఎక్స్‌ఇవి 9ఇ ప్యాక్ టూ డెలివరీలు జూలై చివరలో ప్రారంభం కానున్నాయి. ఈ వాహనాలు 59 కిలోవాట్ మరియు 79 కిలోవాట్ బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉండనున్నాయి. బిఇ 6 ₹21.90 లక్షల నుండి మరియు ఎక్స్‌ఇవి 9ఇ ₹24.90 లక్షల నుండి ప్రారంభమవుతాయి (ఎక్స్-షోరూమ్ ధరలు).

59 కిలోవాట్ వేరియంట్ 400 కిమీ, 79 కిలోవాట్ వేరియంట్ 500 కిమీ వాస్తవ-రేంజ్‌ను అందించనుంది. ఈ కొత్త వేరియంట్లు, ముందస్తుగా బుకింగ్ చేసుకున్న కస్టమర్లకు అప్‌గ్రేడ్ ఎంపికను అందించడమే కాకుండా, భారతీయ మార్కెట్లో ఈవీ రంగంలో మహీంద్రా ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

టెక్నాలజీ పరంగా ఈ మోడళ్లలో డాల్బీ అట్మోస్ సౌండ్‌తో 16-స్పీకర్ హర్మాన్ కార్డాన్ ఆడియో, పూర్తి గ్లాస్ రూఫ్, లెవల్ 2 అదాస్, బిఇ 6 లో రేస్-రెడీ డిజిటల్ కాక్‌పిట్, ఎక్స్‌ఇవి 9ఇలో ట్రిపుల్ స్క్రీన్ సినిమాస్కోప్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ సరికొత్త ఫీచర్లు వినియోగదారులకు ప్రీమియం అనుభూతిని అందించనున్నాయి.

## టీసీఎస్ ఇన్‌క్విజిటివ్ 2025: యువతకు జ్ఞానోత్సవం

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ప్రతిష్టాత్మక ఇంటర్-స్కూల్ క్విజ్ పోటీ అయిన టీసీఎస్ ఇన్‌క్విజిటివ్ 2025 ఎడిషన్‌ను ప్రకటించింది. ఇది దేశవ్యాప్తంగా 12 ప్రధాన నగరాల్లో జరగనుంది. 8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పాల్గొనే అవకాశం కల్పిస్తూ, క్విజ్ వారిలో జిజ్ఞాసను, విశ్లేషణ సామర్థ్యాన్ని పెంచేలా రూపొందించబడింది.

కరెంట్ అఫైర్స్, సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, బిజినెస్, కల్చర్ వంటి విభిన్న రంగాలను కలిపి రూపొందించిన ఈ క్విజ్ విద్యార్థుల్లో ప్రపంచంపై అవగాహన పెంచేలా ఉ ంటుంది. ఒక్కో నగరంలో రీజనల్ రౌండ్లు నిర్వహించి విజేతల్ని ముంబైలోని సెమీఫైనల్, నేషనల్ ఫినాల్స్‌కు ఎంపిక చేస్తారు. ఇది వారికి భవిష్యత్తు కెరీర్ కోసం బలమైన పునాది వేస్తుంది.

టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్ సుదీప్ కున్నుమల్ ప్రకారం, డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతున్న యుగంలో విద్యార్థులు గేమిఫైడ్ లెర్నింగ్‌తో నిజజీవిత సవాళ్లకు ఎదురులేని పరిష్కారకులుగా తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీసీఎస్ 1999 నుంచి క్విజ్ రంగంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, యువతలో తాజా టెక్నాలజీపై ఆసక్తిని పెంచుతోంది. 2025 ఎడిషన్ మరింత విస్తృతంగా టెక్నాలజీ, కళ, బ్యాంకింగ్, సోషల్ మీడియా వంటి అంశాలను కవర్ చేస్తుంది.

## స్కార్పియో-ఎన్‌లో మహీంద్రా కొత్త జెడ్ 8 టి వేరియంట్

ముంబై: ఎస్‌యూవీ తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా తమ స్కార్పియో-ఎన్‌లో కొత్తగా లెవెల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్‌ని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. దీనితో పాటు ప్రీమియం జెడ్ 8 శ్రేణిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా కొత్త జెడ్ 8 ఇ వేరియంట్‌ను కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. స్కార్పియో-ఎన్ మూడేళ్ల వ్యవధిలో 2.5 లక్షల మంది కస్టమర్ల మైలురాయిని అందుకుంది.

స్కార్పియో-ఎన్ ఏడీఏఎస్‌లో స్పీడ్ లిమిట్ అసిస్ట్, ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ లాంటి ప్రత్యేక ఫీచర్లు కూడా ఉంటాయి. మహీంద్రా ఐసీఈ ఎస్‌యూవీల్లో ఇవి లభించడం తొలిసారి. స్పీడ్ లిమిట్ అసిస్ట్ అనేది నిర్దిష్ట రహదారుల్లో వర్తించే స్పీడ్ లిమిట్స్ విషయంలో డ్రైవర్లను అలర్ట్ చేస్తుంది. అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ మోడ్ అనేది సునాయాసంగా, సింగిల్ బటన్ ఆపరేషన్ ద్వారా స్పీడ్ లిమిట్స్‌కి అనుగుణంగా వెళ్లే వేగాన్ని నియంత్రించుకునేందుకు వీలవుతుంది. ఫ్రంట్ వెహికల్ స్టార్ అలర్ట్ అనేది, ముందు నిలబడిన వాహనం కదలడం మొదలైనప్పుడు అలర్ట్ చేస్తుంది.

## సేవ్ ఎర్త్ మిషన్ గ్లోబల్ ప్లాంటేషన్ విప్లవం




సేవ్ ఎర్త్ మిషన్, ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న పర్యావరణ ఉద్యమంగా, 2025 ఆగస్టు నుండి 60 దేశాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద తోటల పెంపక డ్రైవ్‌ను ప్రారంభించనుంది. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీ క్లబ్‌లో జరిగిన చారిత్రాత్మక కార్యక్రమంలో 'గ్లోబల్ విజన్' ప్రచారాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. లక్ష్యం: చెట్లను నాటడం ద్వారా పర్యావరణాన్ని పునరుద్ధరించడం, నికర-సున్నా భవిష్యత్తును నిర్మించడం.

ఈ ఉద్యమంలో ప్రపంచ వాతావరణ నాయకులు, ప్రభుత్వాలు, విద్యార్థులు, సంస్థలు భాగస్వాములవుతున్నారు. హిమాలయాల నుంచి న్యూయార్క్ వరకు, టోక్యో నుంచి దుబాయ్ ఎడారుల వరకు ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక సమకాలీకృత ఉద్యమంగా విస్తరించనుంది. "ఇది ప్రచారం కాదు, ఇది గ్రహ విప్లవం" అని సందీప్ చౌదరి చెప్పారు.

ఇప్పటికే 1 గంటలో 5 లక్షల చెట్లు నాటిన గిన్నిస్ రికార్డుతో సేవ్ ఎర్త్ మిషన్ ఖ్యాతి పొందింది. ఇప్పుడు 2040 నాటికి 30 బిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రియల్ టైమ్ జియోట్యాగింగ్, స్థానిక తోటల ప్రోత్సాహం, ప్రభుత్వ-సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను అమలు చేయనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమం విద్యా చైతన్యం, వాతావరణ అవగాహనకు మార్గనిర్దేశకంగా నిలవనుంది.

## క్రికెట్, కామెడీ, కపిల్ షోలో కలిసినవు!




జూలై 5న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారమైన లిది గ్రేట్ ఇండియన్ కపిల్ షోలి తాజా ఎపిసోడ్ స్పోర్ట్స్ మరియు హాస్యాన్ని మేళవించి ప్రేక్షకులను అలరించింది. క్రికెట్ స్టార్స్ గౌతమ్ గంభీర్, రిషబ్ పంత్, యుజ్వేంద్ర చాహల్, అభిషేక్ శర్మలు పాల్గొన్న ఈ ఎపిసోడ్‌లో, లాకర్ రూమ్ సీక్రెట్స్, ఫన్ మోమెంట్స్ మరియు జట్టును ఒక పెద్ద ఉమ్మడి కుటుంబంగా తార్కికంగా అన్వయించారు.

షోలో పంత్ మరియు గంభీర్ లాంటి ఆటగాళ్లు తమ అనుభవాలను సరదాగా పంచుకున్నారు %-% మ్యాచ్ ఉత్కంఠాకరంగా ఉన్నప్పుడు లాకర్ రూమ్ లోని వాతావరణం ఎలా ఉంటుందో వివరించారు. జట్టులోని సభ్యులను సాస్, జిజా, ఫుఫాజీ వంటి బంధాలతో పోల్చడం ద్వారా ఆటగాళ్ల మధ్య ఉన్న అనుబంధాన్ని వినోదాత్మకంగా చర్చించారు.

పంత్ మాట్లాడుతూ "జీరో కొట్టినవాడు డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లాలనుకుంటాడు, వంద కొట్టిన వాడు ఫీల్డింగ్‌కి రాకుండా హోటల్‌కి వెళ్లాలని చూస్తాడు" అంటూ నవ్వుల వర్షం కురిపించారు. అర్చన, కపిల్, మరియు యూజీ లాంటి వారి కామెంట్స్ ఈ ఎపిసోడ్‌కి మరింత పంచ్ ఇచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ వేదికగా వస్తున్న ఈ ఎపిసోడ్ క్రికెట్ అభిమానులకు వినోదంతో పాటు ఆటలోని మానవీయ కోణాన్ని చూపిస్తుంది.

## పెరిగిన ఫార్మెక్సిల్ ఔషధ ఎగుమతులు

న్యూఢిల్లీ %-% ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) మే నెలలో ఔషధ ఎగుమతుల్లో బలమైన వృద్ధి కాలాన్ని ప్రకటించింది. భారతదేశ ఔషధ ఎగుమతి పరిశ్రమ మే 2025లో దాని వృద్ధి పథాన్ని కొనసాగించింది, రూ. 4,961.71 మిలియన్లకు చేరుకుంది. ఇది మే 2024-25తో పోలిస్తే 7.38% విస్తరణను సూచిస్తుంది. ఈ వృద్ధి భారతదేశ ఔషధ రంగానికి పరివర్తనాత్మక కాలాన్ని అందించడంలో ఫార్మెక్సిల్ చేసిన ప్రయత్నాలకు నిదర్శనం, దాని 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్' ఖ్యాతిని దాటి అత్యాధునిక స్థిరమైన తయారీని స్వీకరించడం, దాని ప్రపంచ మార్కెట్ ఉనికిని విస్తరించడం మరియు డిజిటల్ ఆవిష్కరణల ద్వారా నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం. ఈ వ్యూహాత్మక చొరవలు ఔషధ రంగానికి ట్రిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యాన్ని సాధించాలనే దేశ యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని బలపరుస్తాయి.

. భారత్ హెల్త్ ఆధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 4-6 తేదీలలో జరగనున్న ఐఫెక్స్ 2025, భారతదేశ ఔషధ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడానికి ఒక ప్రపంచ వేదికగా కూడా ఉపయోగపడుతుంది.

"భారతదేశ ఔషధ ఎగుమతులు స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తూనే ఉన్నాయి, ఔషధ సూత్రీకరణలు మరియు జీవసంబంధాలు ఎగుమతి విభాగంలో ఆధిపత్యం చెలాయిస్తూనే ఉన్నాయి" అని ఫార్మెక్సిల్ చైర్మన్ నమిత్ జోషి వివరించారు. "ఈ వృద్ధికి పెరుగుతున్న ప్రపంచ డిమాండ్, క్రమబద్ధీకరించబడిన నియంత్రణ ఆమోదాలు, సాంకేతిక ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు ఆర్థిక స్థిరత్వం కారణమని మేము భావిస్తున్నాము."

## నథింగ్ భారతదేశం లో ఫోన్ , హెడ్‌ఫోన్ లరాక



లండన్‌కు చెందిన టెక్ ఇన్నోవేటర్ నథింగ్ భారతదేశంలో రెండు ప్రధాన ఉత్పత్తులను ఆవిష్కరించింది - నథింగ్ ఫోన్ (3) మరియు దాని మొదటి ఓవర్-ఇయర్ ఆడియో పరికరం, హెడ్‌ఫోన్ (1). మినిమలిస్ట్ డిజైన్ మరియు అత్యాధునిక సాంకేతికత యొక్క కళాత్మక మిశ్రమంతో, ఫోన్ (3) ప్రో-గ్రేడ్ ట్రిపుల్ కెమెరా, స్నాప్‌డ్రాగన్ 8% జెన్ 4 చిప్, అల్ట్రా-స్లిమ్ బెజెల్స్ మరియు కొత్త గ్లిఫ్ మ్యాట్రిక్స్ సిస్టమ్‌ను పరిచయం చేసింది. ఆండ్రాయిడ్ 15-ఆధారిత నథింగ్ %వా% 3.5పై నడుస్తున్న ఈ పరికరం 5 సంవత్సరాల వరకు ప్రధాన నవీకరణలు మరియు 7 సంవత్సరాల భద్రతా ప్యాచ్‌లను కూడా వాగ్దానం చేస్తుంది.

కెఇఎఫ్ సహకారంతో అభివృద్ధి చేయబడిన నథింగ్ హెడ్‌ఫోన్ (1), ప్రీమియం క్రాఫ్ట్‌మ్యాన్‌షిప్ మరియు ఆడియోఫైల్-స్థాయి పనితీరును తెస్తుంది. ఇది కస్టమ్ 40మిమీ డైనమిక్ డ్రైవర్లు, రియల్-టైమ్ స్పేషియల్ ఆడియో, 35-గంటల ప్లేబ్యాక్‌తో ఎఎన్‌సి మరియు డ్యూయల్-డివైస్ కనెక్టివిటీని కలిగి ఉంటుంది. ఎల్ డిఎసి, యుఎస్‌బి-సి లాస్‌లెస్ ప్లేబ్యాక్ మరియు 3.5మిమీ వైర్డు మద్దతుతో, వినియోగదారులు సాటిలేని వశ్యత మరియు ధ్వని నాణ్యతను పొందుతారు. ది రోలర్, ప్యాడిల్ మరియు బటన్ వంటి సిగ్నేచర్ స్పర్శ నియంత్రణలు ఆడియో, వాల్యూమ్ మరియు ఎఎన్‌సి యొక్క సహజమైన నిర్వహణను అందిస్తాయి.

రెండు ఉత్పత్తుల అమ్మకాలు జూలై 15, 2025 నుండి ఫ్లిప్‌కార్ట్, విజయ్ సేల్స్, క్రోమా మరియు ఇతర ప్రధాన అవుట్‌లెట్‌లలో ప్రారంభమవుతాయి. ఫోన్ (3) ధర ₹62,999 (12-256జిబి) మరియు ₹72,999 (16-512జిబి) నుండి ప్రారంభమవుతుంది, లాంచ్ ఆఫర్‌లతో ₹14,999 విలువైన ఉచిత నథింగ్ ఇయర్ మరియు పొడిగించిన వారంటీ ఉన్నాయి. హెడ్‌ఫోన్ (1) ధర ₹21,999, లాంచ్ రోజున ₹19,999 ప్రత్యేక ధరకు లభిస్తుంది. రెండింటికీ ఈఎంఐ మరియు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి.

## బ్లాక్‌లో స్పోర్టింగ్ లగ్జరీకి సరికొత్త నిర్వచనం

### రేంజ్ రోవర్ స్పోర్ట్ ఎస్వీ బ్లాక్ ఎడిషన్



రేంజ్ రోవర్ స్పోర్ట్ ఎస్వీ బ్లాక్ ఎడిషన్‌లి మోనోక్రోమ్ డిజైన్ ట్రీట్‌మెంట్‌తో, బ్లాక్ కలర్ యొక్క శక్తివంతమైన శైలి, ప్రతిష్టాత్మకతను మరో స్థాయికి తీసుకెళ్తోంది. నార్విక్ గ్లోస్ బ్లాక్ ఫినిషింగ్‌తో కూడిన బాడీ, కార్బన్ ఫైబర్ బోనెట్, 23 అంగుళాల ఫోర్జ్డ్ అల్లాయ్ వీల్స్, బ్రేక్ కాలిపర్లు, ఎగ్జాస్ట్‌లతో కలిసి దీన్ని రోడ్డుపై ప్రత్యేకంగా నిలబెడతాయి. బ్లాక్ సిరామిక్ ఎస్వీ రౌండెల్, మరియు స్పెషల్ గ్రిల్ బ్యాడ్జ్‌లు దీని ప్రత్యేకతను నొక్కి చెబుతాయి.

ఇంటీరియర్ వైపు చూస్తే, ఈ ఎడిషన్‌లో ఎబోనీ విండ్సర్ లెదర్‌తో తయారైన పెర్ఫార్మెన్స్ సీట్లు, గ్లోస్ గ్రాండ్ బ్లాక్ ట్రిమ్‌లు, కొత్తగా లాంచ్ అయిన ఎస్వీ బ్లాక్ ఇల్యూమినేటెడ్ ట్రెడ్‌ప్లేట్‌లు అద్భుతమైన ఫినిష్‌ను ఇస్తాయి. స్పోర్టింగ్ యాటిట్యూడ్‌తో కూడిన దీని ఇంటీరియర్ డిజైన్, లగ్జరీ మరియు టెక్నాలజీ మిశ్రమానికి అద్భుత నిదర్శనం.

ఈ అద్భుతమైన ఎస్‌యూవీని ముందుకు నడిపించే శక్తి 635పి.ఎస్., 750ఎన్ఎమ్ 4.4 లీటర్ ట్విన్ టర్బో ఎంహెచ్ఈవీ వి8 పెట్రోల్ ఇంజిన్‌లి రూపంలో వస్తుంది. ఇది కేవలం 3.6 సెకన్లలో 0-60 మైళ్ళ వేగం వేగాన్ని అందుకోగలదు. 180 మైళ్ళ వేగం గరిష్ట వేగంతో, ఇది ఇప్పటివరకు ఉత్పత్తిలో ఉన్న అత్యంత శక్తివంతమైన రేంజ్ రోవర్ స్పోర్ట్. అదనంగా, 6%ణ% డైనమిక్స్ సస్పెన్షన్, బాడీ %ఽ% సోల్ సీట్స్ వంటి ఫీచర్లు రైడ్ కంఫర్ట్‌కి విప్లవాత్మకమైన మార్గాన్ని చూపుతాయి.

ఇది గుడ్‌వుడ్ ఫెస్టివల్ ఆఫ్ స్పీడ్ (జులై 10%-%13, 2025) సందర్భంగా ప్రివ్యూ అవుతుంది. 2025 చివరినుంచి ఇది ఆర్డర్ చేయడానికి అందుబాటులో ఉంటుంది. క్లయింట్లు తమ స్వంత %ూఎ% బ్లాక్ ఎ డ ి ష ్ న ్ న ం (https://www.rangerover.com)లో కాన్ఫిగర్ చేసుకోవచ్చు. దీన్ని ఒక్క కారుగా కాకుండా, స్పోర్ట్స్ లగ్జరీకి ఇచ్చిన నూతన నిర్వచనంగా పరిగణించవచ్చు.

## లే మెరిడియన్ అహ్మదాబాద్ లో లగ్జరీ సంస్కృతి



లే మెరిడియన్ హోటల్స్ %ఽ% రిసార్ట్స్ అహ్మదాబాద్‌లో తన మొదటి ఆస్తిని అధికారికంగా ప్రారంభించింది, కోర్ట్‌యార్డ్ బై మారియట్‌ను వారసత్వ-ప్రేరేపిత విలాసవంతమైన గమ్యస్థానంగా మారుస్తుంది. భారతదేశంలో మొట్టమొదటి యునెస్కో ప్రపంచ వారసత్వ నగరంలో ఉన్న ఈ హోటల్, మధ్య శతాబ్దపు ఆధునిక డిజైన్‌ను స్థానిక సాంస్కృతిక ప్రభావాలతో మిళితం చేస్తుంది, అహ్మదాబాద్ యొక్క గొప్ప వస్త్ర మరియు నిర్మాణ వారసత్వంలో పాతుకుపోయిన బస అనుభవాన్ని అందిస్తుంది.

164 గదుల ఆస్తి సొగసైన ఇంటీరియర్‌లను ప్రశాంతమైన ప్యాలెట్‌లు, బెస్పోక్ ఆర్ట్ ఇన్‌స్టాలేషన్‌లు మరియు నగరం యొక్క సాంప్రదాయ హస్తకళకు అద్దం పట్టేలా ప్రదర్శిస్తుంది. ప్రవహించే బట్టలను సూచించే ఆజూర్ గ్లాస్ ప్యానెల్‌లు వంటి ఆలోచనాత్మక డిజైన్ అంశాలు అతిథులను సబర్మతి నది సాంస్కృతిక గతంతో అనుసంధానిస్తాయి. ప్రతి గది మరియు భాగస్వామ్య స్థలం ఆకృతి, స్వరం మరియు కళాత్మకత ద్వారా కథ చెప్పడాన్ని నొక్కి చెబుతాయి.

లే మెరిడియన్ అహ్మదాబాద్ యొక్క విభిన్న వంటకాల సమర్పణలలో ది మార్కెట్ (గ్లోబల్ వంటకాలు), జావాం (ఆర్టిసానల్ కేఫ్), బేలీఫ్ (అవధి ఫైన్ డైనింగ్), డ్రిఫ్ట్ (పూల్‌సైడ్ లాంజ్) మరియు లే స్కూప్ (సిగ్నేచర్ ఫ్రోజెన్ ట్రీట్‌లు) ఉన్నాయి. అతిథులు 20,000 చదరపు అడుగుల ఈవెంట్ స్థలం, గ్రాండ్ బాల్‌రూమ్, ల్యాండ్‌స్కేప్డ్ లాన్‌లు, ఎక్స్‌ప్లోర్ స్పా, ఫిట్‌నెస్ సెంటర్ మరియు సంపూర్ణ విశ్రాంతి కోసం బహిరంగ పూల్ నుండి కూడా ప్రయోజనం పొందుతారు. అన్‌లాక్ ఆర్ట్ (ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీతో భాగస్వామ్యంతో), లె మెరిడియన్ ఫ్యామిలీ పాస్‌పోర్ట్ మరియు కాలానుగుణ సాంస్కృతిక అనుభవాలు వంటి సిగ్నేచర్ ప్రోగ్రామ్‌లు అతిథుల నిశ్చితార్థాన్ని పెంచుతాయి. జనరల్ మేనేజర్ ప్రశాంత్ చద్దా ఈ హోటల్‌ను అహ్మదాబాద్ స్ఫూర్తికి ఒక వేడుకగా అభివర్ణించారు - డిజైన్, వారసత్వం మరియు ఆతిథ్యాన్ని అర్థవంతమైన మరియు చిరస్మరణీయ అనుభవంగా మిళితం చేయడం.

## టూ యమ్మ్! కె-బాంబ్ కలిసి తోఅనన్య పాండే



లే మెరిడియన్ హోటల్స్ %ఽ% రిసార్ట్స్ అహ్మదాబాద్‌లో తన మొదటి ఆస్తిని అధికారికంగా ప్రారంభించింది, కోర్ట్‌యార్డ్ బై మారియట్‌ను వారసత్వ-ప్రేరేపిత విలాసవంతమైన గమ్యస్థానంగా మారుస్తుంది. భారతదేశంలో మొట్టమొదటి యునెస్కో ప్రపంచ వారసత్వ నగరంలో ఉన్న ఈ హోటల్, మధ్య శతాబ్దపు ఆధునిక డిజైన్‌ను స్థానిక సాంస్కృతిక ప్రభావాలతో మిళితం చేస్తుంది, అహ్మదాబాద్ యొక్క గొప్ప వస్త్ర మరియు నిర్మాణ వారసత్వంలో పాతుకుపోయిన బస అనుభవాన్ని అందిస్తుంది. 164 గదుల ఆస్తి సొగసైన ఇంటీరియర్‌లను ప్రశాంతమైన ప్యాలెట్‌లు, బెస్పోక్ ఆర్ట్ ఇన్‌స్టాలేషన్‌లు మరియు నగరం యొక్క సాంప్రదాయ హస్తకళకు అద్దం పట్టేలా ప్రదర్శిస్తుంది. ప్రవహించే బట్టలను సూచించే ఆజూర్ గ్లాస్ ప్యానెల్‌లు వంటి ఆలోచనాత్మక డిజైన్ అంశాలు అతిథులను సబర్మతి నది సాంస్కృతిక గతంతో అనుసంధానిస్తాయి. ప్రతి గది మరియు భాగస్వామ్య స్థలం ఆకృతి, స్వరం మరియు కళాత్మకత ద్వారా కథ చెప్పడాన్ని నొక్కి చెబుతాయి. లే మెరిడియన్ అహ్మదాబాద్ యొక్క విభిన్న వంటకాల సమ-ర్పణలలో ది మార్కెట్ (గ్లోబల్ వంటకాలు), జావాం (ఆర్టిసానల్ కేఫ్), బేలీఫ్ (అవధి ఫైన్ డైనింగ్), డ్రిఫ్ట్ (పూల్‌సైడ్ లాంజ్) మరియు లే స్కూప్ (సిగ్నేచర్ ఫ్రోజెన్ ట్రీట్‌లు) ఉన్నాయి. అతిథులు 20,000 చదరపు అడుగుల ఈవెంట్ స్థలం, గ్రాండ్ బాల్‌రూమ్, ల్యాండ్‌స్కేప్డ్ లాన్‌లు, ఎక్స్‌ప్లోర్ స్పా, ఫిట్‌నెస్ సెంటర్ మరియు సంపూర్ణ విశ్రాంతి కోసం బహిరంగ పూల్ నుండి కూడా ప్రయోజనం పొందుతారు. అన్‌లాక్ ఆర్ట్ (ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీతో భాగస్వామ్యంతో), లె మెరిడియన్ ఫ్యామిలీ పాస్‌పోర్ట్ మరియు కాలానుగుణ సాంస్కృతిక అనుభవాలు వంటి సిగ్నేచర్ ప్రోగ్రామ్‌లు అతిథుల నిశ్చితార్థాన్ని పెంచుతాయి. జనరల్ మేనేజర్ ప్రశాంత్ చద్దా ఈ హోటల్‌ను అహ్మదాబాద్ స్ఫూర్తికి ఒక వేడుకగా అభివర్ణించారు - డిజైన్, వారసత్వం మరియు ఆతిథ్యాన్ని అర్థవంతమైన మరియు చిరస్మరణీయ అనుభవంగా మిళితం చేయడం. డిజిటల్ ప్రచారంతో పాటు, టూ యమ్! సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఇన్ఫ్లుయెన్సర్ సహకారాలు మరియు స్నాక్ ఛాలెంజ్‌లను అమలు చేయాలని యోచిస్తోంది, దృశ్యమానతను మరింత పెంచుతుంది.

## సమాన అవకాశాలను సృష్టిస్తున్న ఫెడెక్స్



హైదరాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ ఫెడరల్ ఎక్స్‌ప్రెస్ కార్పొరేషన్ ("ఫెడెక్స్"), యు-నైటెడ్ వే ముంబై యొక్క ప్రధాన చొరవ, సాక్షం సహకారంతో భారతదేశంలో సమ్మిళిత వ్యవస్థాపకతను కొనసాగిస్తోంది. మొదట సవాలుతో కూడిన నేపథ్యాల నుండి వచ్చిన మహిళా వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి ప్రారంభించబడిన ఈ కార్యక్రమం క్రమంగా దాని పరిధిని విస్తరించింది. ఆర్థిక పరిస్థితులలోని వ్యక్తుల నైపుణ్యాలు మరియు స్థానాలందని ద్వారా అవకాశాలను అన్‌లాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

"ఫెడెక్స్‌లో, ప్రతి ఒక్కరూ ఎదగడానికి, దోహదపడటానికి మరియు వారు నిజంగా ఎవరో చూడటానికి అవకాశం ఉన్న ప్రదేశాలను సృష్టించడంలో మేము నమ్ముతాము. మెరుగైన రేపటిని నిర్మించడం అంటే అదే - మన కమ్యూనిటీలకు మరియు మన కంపెనీకి," అని ఫెడెక్స్ మిడిల్ ఈస్ట్, భారత ఉపఖండం మరియు ఆఫ్రికాలో భారత కార్యకలాపాలు మరియు ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ ఉపాధ్యక్షుడు సువేందు చౌదరి అన్నారు.

## దుబాయ్‌లో సరికొత్త ఆహ్లాదాలు



కుటుంబంలోని ప్రతి సభ్యుడు తమదైన ఆనందాన్ని పొందే నగరం, దుబాయ్. దుబాయ్‌లో వేసవి, సూర్యరశ్మిని మాత్రమే కాకుండా అన్ని వయసుల వారిని ఆకట్టుకునే తాజా ఆకర్షణల శ్రేణిని కూడా తెస్తుంది. మీరు మీలో దాగిన మీ చిలిపితనం ఆవిష్కరించాలని చూస్తున్నా, కుటుంబ వినోదంలో మునిగిపోవాలని చూస్తున్నా, లేదా అసాధారణమైనదాన్ని పూర్తిగా అన్వేషించాలని చూస్తున్నా, ఈ సీజన్ యొక్క తాజా ప్రారంభాలు, ఈవెంట్‌లు మీ దుబాయ్ సెలవుదినాన్ని మరపురానివిగా చేస్తాయని హామీ ఇవ్వబడుతుంది . మీరు మీ కుటుంబ ప్రయాణ ప్రణాళికకు జోడించాలనుకునే ఐదు తప్పక ప్రయత్నించవలసిన అనుభవాలు ఇక్కడ ఉన్నాయి:

ప్యాక్-మ్యాన్ లైవ్ ఎక్స్‌పీరియన్స్‌లో విద్యుదీకరించబడిన చిట్టడవిలోకి అడుగుపెట్టి, లెజెండరీ ఎల్లో చోంపర్‌గా రూపాంతరం చెందండి. లీనమయ్యే ప్రొజెక్షన్‌లు, అసాధారణ సవాళ్లతో, ఇది థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఆట తర్వాత, థీమ్ కేఫ్‌లో రీఛార్జ్ చేసుకోండి లేదా నియాన్-లైట్ ఫోటో జోన్‌లలో సెల్ఫీలు తీసుకోండి.

### 1.1 మిలియన్ సన్‌రూఫ్-ఎక్విప్డ్ వాహనాలను అమ్మిన హ్యుందాయ్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ గత ఐదు సంవత్సరాలలో భారతదేశంలో 1.1 మిలియన్లకు పైగా సన్‌రూఫ్-ఎక్విప్డ్ వాహనాలను విక్రయించడం ద్వారా ఒక అద్భుతమైన మైలురాయిని ప్రకటించింది. .

ఈ మైలురాయి విజయంపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ "ఈ మైలురాయి ఆధునిక భారతీయ కస్టమర్ రోజువారీ మొబిలిటీలో ప్రీమియం అనుభవాల కోసం ఉన్న ఆకాంక్షకు బలమైన ప్రతిబింబం. హెచ్ ఎంఐఎల్ లో, విస్తృత శ్రేణి కస్టమర్ల కోసం ప్రపంచ సాంకేతికతలు మరియు హై-ఎండ్ ఫీచర్లను ప్రజాస్వామ్యీకరించడానికి మేము స్థిరంగా కృషి చేస్తున్నాము. ముందుకు సాగుతూ, అత్యాధునిక సాంకేతికత మరియు ఆవిష్కరణలు మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉత్పత్తి సమర్పణలను మిళితం చేయడం ద్వారా మొబిలిటీ యొక్క భవిష్యత్తును రూపొందించడానికి మా నిబద్ధతతో మేము కొనసాగుతాము." అన్నారు.

ప్రస్తుతం దాని 14 మోడళ్లలో 12 లో సన్‌రూఫ్‌లను అందిస్తూ, హెచ్ ఎంఐఎల్ ఈ ప్రీమియం ఫీచర్‌ను విభాగాలలో ప్రాచుర్యం పొందడంలో మార్గదర్శక పాత్ర పోషించింది. దాని కస్టమర్-కేంద్రీకృత విధానాన్ని మరింత సుస్థిరం చేస్తూ,

హెచ్ ఎంఐఎల్ విస్తృత ప్రాప్యత మరియు ఎక్కువ ఖర్చు సామర్థ్యాన్ని నిర్ధారించడానికి పనోరమిక్ సన్‌రూఫ్‌ను స్థానికీకరించింది, భారతీయ మార్కెట్ పట్ల దాని నిబద్ధతను బలోపేతం చేసింది.

## ఆర్తా గ్లోబల్ తొలి ప్రైవేట్ క్రెడిట్ పెట్టుబడి

హైదరాబాద్: గిఫ్ట్ సిటీ నుండి పనిచేస్తున్న అతిపెద్ద కేటగిరీ 3 ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌లలో ఒకటైన ఆర్తా గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, భారతదేశంలో తన తొలి ప్రైవేట్ క్రెడిట్ పెట్టుబడిని ప్రకటించింది. హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక జిల్లాలో ఉన్న 2.8 మిలియన్ చదరపు అడుగుల వాణిజ్య రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ అయిన ఫీనిక్స్ ట్రైటన్ పూర్తి చేయడానికి ఈ ఫండ్ రూ 700 కోట్లు పెట్టుబడి పెట్టింది.

"మా రూ. 5000 కోట్లకు పైగా ఉన్న అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ నుండి మొదటి ప్రైవేట్ క్రెడిట్ పెట్టుబడిని మేము ప్రారంభించినందున, భారతీయ వ్యవస్థాపకులు ఎదుర్కొంటున్న వాస్తవ ప్రపంచ వ్యాపార సవాళ్లను పరిష్కరించే వినూత్న నిర్మాణాలను మేము మార్కెట్‌లోకి తీసుకువస్తున్నాము. ఈ ఫీనిక్స్ గ్లోబల్ స్పేసెస్ ప్రాజెక్ట్ కోసం ఈ నిర్మాణాత్మక నిధులు పూర్తి కావస్తున్న అధిక-నాణ్యత ప్రాజెక్ట్‌కు చివరి మైలు ఫైనాన్సింగ్‌ను అందిస్తాయి" అని అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ ఎస్ సి ఎల్ ఎల్ పి మేనేజింగ్ పార్టనర్ సచిన్ సావ్రికర్ అన్నారు.

## ఐఎంటి హైదరాబాద్‌లో అభ్యూ డే 2025



హైదరాబాద్ : ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, హైదరాబాద్ 2025-27 బ్యాచ్ కోసం దాని ప్రధాన మేనేజ్‌మెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అభ్యూ డే 2025ను విజయవంతంగా ముగించింది.

10 రోజుల ఇంటెన్సివ్ మాడ్యూల్ అంతటా, అభ్యూ డు 2025 విద్యార్థులను సమగ్ర అభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో సమగ్ర కార్యకలాపాలలో ముంచెత్తింది. ఎక్సెల్ మరియు ప్రెజెంటేషన్ నైపుణ్యాలపై నైపుణ్య-నిర్మాణ వర్క్‌షాప్‌లు విద్యార్థులకు వారి విద్యా మరియు వృత్తిపరమైన వృద్ధికి అవసరమైన ఆచరణాత్మక సాధనాలను అందించగా, విద్యాసంబంధమైన ఓరియంటేషన్ సెషన్‌లు వివిధ నిర్వహణ ఇతివృత్తాలపై అంతర్దృష్టులను అందించాయి.

హైదరాబాద్‌లోనిటిసిఎస్ హెడ్ చల్లా నాగ్‌బీ ఎలికో హెల్త్‌కేర్ సర్వీసెస్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనితా దాట్లబీ స్మార్ట్ ఫార్మా360 సిఈఓ %ఽ% సహ వ్యవస్థాపకురాలు శ్రీమతి సాకేత పిబీ విద్య మరియు రాజ్యాంగ చట్ట రంగంలో ప్రముఖ న్యాయ నిపుణురాలు న్యాయవాది మోబాష్షీర్ సర్వర్‌బీ కెనడాలోని డల్హౌసీ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ స్టీఫెన్ మెచౌలన్‌బీ కాలిబర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీమతి సిఏ అపర్ణ సురభిబీ క్రౌడ్‌స్ట్రైక్‌లో గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ %ఽ% హెడ్ శ్రీ రాజేష్ మీనన్‌బీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గౌహతి, టెక్నాలజీ ఇన్నోవేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ సీనియర్ ఫెలో పార్థా ప్రతిమ్ దాస్‌గుప్తాబీ మరియుఐఐఎం కాశీపూర్ మాజీ డైరెక్టర్ మరియు ఐఎంఎస్ యూనిసన్ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గౌతమ్ సిన్హా 10 రోజుల కార్యక్రమంలో ప్రముఖంగా పాల్గొని, విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు మరియు కొత్త బ్యాచ్ విద్యార్థులు భవిష్యత్ వ్యాపార నాయకులుగా ముందుకు సాగడానికి సహాయపడే పరివర్తనాత్మక అభ్యాస అనుభవానికి స్వరాన్ని ఏర్పాటు చేశారు.

## హారియర్.ఈవీ ప్రొడక్షన్ స్టార్ట్ - జూలైలో డెలివరీలు!




టాటా మోటార్స్ తన ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అయిన హారియర్.ఈవీ ఉత్పత్తిని పుణెలో ప్రారంభించింది. ఇది భారత్‌లో తయారైన అత్యంత శక్తివంతమైన, సాంకేతికంగా అత్యున్నతమైన ఎస్‌యూవీ గా నిలుస్తోంది. జూలై 2025 నుండి వినియోగదారులకు డెలివరీలు ప్రారంభం కానున్నాయి. మార్కెట్‌లో భారీ స్పందనతో ఇప్పటికే బుకింగ్‌లు వెల్లువెత్తుతున్నాయి.

హారియర్.ఈవీ రెండు డ్రైవ్ ఆప్షన్లలో లభిస్తుంది %-% క్వాడ్ వీల్ డ్రైవ్ మరియు రియర్ వీల్ డ్రైవ్ . ఇది నైనిటాల్ నాక్టర్న్, ఎంపవర్డ్ ఆక్సైడ్, ప్రిస్టైన్ వైట్, ప్యూర్ గ్రే వంటి ఆకర్షణీయ రంగుల్లో, ఇంకా స్టెల్త్ ఎడిషన్ (మ్యాట్ బ్లాక్ ఎక్స్‌టీరియర్, బ్లాక్ ఇంటీరియర్) ప్రత్యేకంగా అందించబడుతుంది. అత్యాధునిక యాక్టి.ఇవిం ఆర్కిటెక్చర్ పై నిర్మించబడిన ఈ ఎస్యూవీ, డ్యూయల్ మోటార్ సెటప్‌తో అత్యధిక టార్క్ మరియు వేగవంతమైన యాక్సిలరేషన్‌ను అందిస్తుంది. ఇందులో సామ్‌సంగ్ నియో క్యూఎల్ఇడి ఆధారిత హార్మాన్ డిస్‌ప్లే, డాల్బీ అట్మాస్ సౌండ్, 540డిగ్రీ సర్‌రౌండ్ వ్యూ వంటి ఫస్ట్-ఇన్-వరల్డ్ టెక్నాలజీలు ఉన్నాయి. ఇవి ఎస్‌యూవీ విభాగంలో నూతన ప్రమాణాలను స్థాపిస్తున్నాయి.

# కన్నడపై కామెంట్స్ చేయొద్దు.. కమల్ కు మరోసారి కోర్టు అక్షింతలు

బెంగళూరుః కమల్ హాసన్కు బెంగళూరు కోర్టు మధ్యంతర నోటీసులు జారీ చేసింది. కన్నడ భాషపై ఎటువంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. థగ్ లైఫ్ ప్రమోషన్స్ సందర్భంగా కన్నడపై కమల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోర్టు మెట్లు ఎక్కగా.. న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది.

మణిరత్నం %-% కమల్ హాసన్ కాంబినేషన్లో వచ్చిన థగ్ లైఫ్ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ మూవీ రిలీజ్కు ముందే పలు వివాదాల్లో చిక్కుకుంది. ప్రమోషన్స్ టైమ్లో కన్నడ భాషపై కమల్ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. ఆ కామెంట్స్తో కన్నడనాట పలు సంఘాలు ఆందోళనకు దిగాయి. అయినా లోకనాయకుడు మాత్రం ఏం పట్టనట్లుగా లైట్ తీసుకున్నారు. ఈ క్రమంలోనే థగ్ లైఫ్ సినిమాను కన్నడలో రిలీజ్ కాకుండా నిషేధించారు. దీంతో కర్ణాటక తప్ప మిగితా భాషల్లో సినిమా రిలీజ్ అయ్యింది. మరోవైపు కమల్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బెంగళూరు కోర్టు ఆయనకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కన్నడ భాషపై కమల్ మాట్లాడకూడదని.. ఒకవేళ మాట్లాడితే తగిన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కన్నడ సాహిత్య పరిషత్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. కన్నడ భాషపై కమల్ ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా నిషేధించాలని పిటిషన్లో కోరింది. ఈ పిటిషన్పై విచారణ జరిపిన న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. "కన్నడ భాషపై అధిపత్యాన్ని ప్రదర్శించేలా మాట్లాడకూడదు. కన్నడ భాష, సంస్కృతికి వ్యతిరేకంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదు" అని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అగస్టు 30కి వాయిదా వేసింది. అంతకుముందు థగ్ లైఫ్ సినిమా ప్రమోషన్ సందర్భంగా కన్నడ తమిళం నుంచి పుట్టిందని కమల్ అన్నారు. దీంతో ఈ వివాదం చెలరేగింది. ప్రస్తుతం థగ్ లైఫ్ మూవీ ఓటీటీలో సందడి చేస్తోంది. కన్నడలో సినిమా రిలీజ్కు పర్మిషన్ ఇవ్వాలని.. గతంలో మూవీ యూనిట్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. న్యాయస్థానం సినిమా రిలీజ్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ కన్నడలో మాత్రం ఇప్పటివరకు రిలీజ్ కాలేదు.



## ట్రినిడాడ్ - టొబాగో రిపబ్లిక్ తో

# భారత్ పలు కీలక ఒప్పందాలు

- రెండు దేశాల మధ్య దీర్ఘకాల స్నేహానికి పునాది
- ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం మవుతాయన్న ప్రధాని మోడీ
- ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్ కు ప్రధాన మంత్రి అధికారిక పర్యటనపై సంయుక్త ప్రకటన
- ఫోరెన్సిక్ సైన్స్ మరియు న్యాయ వ్యవస్థలో పరస్పరసహకారం
- డిజిటలైజేషన్ కోసం ట్రినిడాడ్ మరియు టొబాగో కు రెండు వేల లాప్ టాప్ లు బహూకరణ
- గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్లో చేరాలనే నిర్ణయానికి ప్రధాన మంత్రి మోడీ హర్షం



న్యూఢిల్లీః ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్ ప్రధాన మంత్రి కమలా పెర్సాద్-బిస్సేస్సార్ ఆహ్వానం మేరకు భారత రిపబ్లిక్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జూలై 3 నుండి 4, 2025 వరకు ట్రినిడాడ్ మరియు టొబాగో రిపబ్లిక్ కు అధికారిక పర్యటన చేశారు. ఈ మైలురాయి సందర్శన – 26 సంవత్సరాలలో ఒక భారతీయ ప్రధాన మంత్రి చేసిన మొదటి ద్వైపాక్షిక పర్యటన, 1845లో ట్రినిడాడ్ మరియు టొబాగోకు భారతీయ వలసదారులు వచ్చిన 180వ వార్షికోత్సవంతో సమానంగా ఉండటంతో, ఇది లోతైన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇది రెండు దేశాల మధ్య దీర్ఘకాల స్నేహానికి పునాదిగా ఉండే లోతైన నాగరికత సంబంధాలు, శక్తివంతమైన వ్యక్తుల మధ్య సంబంధాలు మరియు భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువలను పునరుద్ఘాటించింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవలి ఎన్నికల విజయంపై ప్రధానమంత్రి కమలా పెర్సాద్-బిస్సేస్సార్ను అభినందించారు మరియు భారతదేశం మరియు ట్రినిడాడ్ మరియు టొబాగో మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. భారతదేశంలో మరియు ప్రపంచ వేదికపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అసాధారణ నాయకత్వాన్ని గుర్తించి, ఆయనకు ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ మరియు టొబాగో అవార్డు లభించింది – ఇది దేశ అత్యున్నత జాతీయ గౌరవం అన్నారు.

ఇద్దరు ప్రధానులు పరస్పర ఆసక్తి ఉన్న విస్తృత శ్రేణి ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై సమగ్ర చర్చలు జరిపారు. ఇద్దరు నాయకులు సంబంధం పై సంతృప్తి వ్యక్తం చేశారు మరియు ఆరోగ్యం, ఐసిటి, సంస్కృతి, క్రీడలు, వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయం, న్యాయం, చట్టపరమైన వ్యవహారాలు, విద్య మరియు నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో విస్తృత-ఆధారిత, సమగ్ర మరియు భవిష్యత్తును చూసే భాగస్వామ్యాన్ని నిర్మించాలనే వారి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్లో చేరాలనే నిర్ణయానికి ప్రధాన మంత్రి మోడీ హర్షంఉగ్రవాదం శాంతి మరియు భద్రతకు కలిగించే సాధారణ ముప్పును ఇద్దరు నాయకులు అంగీకరించారు. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించడం మరియు దానికి దృఢమైన వ్యతిరేకతను వారు పునరుద్ఘాటించారు. సరిహద్దు ఉగ్రవాదంతో సహా ఉగ్రవాదానికి ఎటువంటి సమర్థన ఉండదని వారు ప్రకటించారు.

ఔషధాలు, అభివృద్ధి సహకారం, విద్యారంగం, సాంస్కృతిక మార్పిడి, దౌత్య శిక్షణ మరియు క్రీడలు వంటి కీలక రంగాలలో ముఖ్యమైన ఒప్పందాలు మరియు అవగాహన ఒప్పందాలు కు సంతకాలు చేయడాన్ని వారు స్వాగతించారు. నవంబర్ 2024లో జరిగిన 2వ ఇండియా-కారికామ్ సమ్మిట్ ఫలితాలను నాయకులు గుర్తుచేసుకున్నారు మరియు అందులో ప్రకటించిన చొరవల అమలును వేగవంతం చేయడానికి కట్టుబడి ఉన్నారు.

డిజిటల్ డొమైన్లో సహకారాన్ని విస్తరించడంలో రెండు దేశాలు బలమైన ఆసక్తిని వ్యక్తం చేశాయి. భారతదేశ ప్రధాన డిజిటల్ చెల్లింపు వేదిక అయిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ను స్వీకరించిన మొదటి కరేబియన్ దేశంగా అవతరించినందుకు ట్రినిడాడ్ మరియు టొబాగోను ప్రధాన మంత్రి మోడీ అభినందించారు. డిజిలాకర్, ఇ-సైన్ మరియు గవర్నమెంట్ ఇ-మార్కెట్ప్లేస్ తో సహా ఇండియా స్టాక్ సొల్యూషన్స్ అమలులో మరింత సహకారాన్ని అన్వేషించడానికి వారు అంగీకరించారు. రాష్ట్ర భూమి రిజిస్ట్రేషన్ కోసం డిజిటలైజేషన్ మరియు వ్యవస్థను అప్గ్రేడ్ చేయడంలో భారతదేశం నుండి మద్దతును ట్రినిడాడ్ మరియు టొబాగో అభ్యర్థించింది. డిజిటల్ గవర్నెన్స్ మరియు పబ్లిక్ సర్వీస్ డెలివరీ సమ్మిళిత అభివృద్ధి, ఆవిష్కరణ మరియు జాతీయ పోటీతత్వానికి దోహదపడతాయని కూడా నాయకులు నొక్కి చెప్పారు.



విద్యను డిజిటలైజ్ చేయాలనే ప్రధాన మంత్రి పెర్సాద్-బిస్సేస్సార్ ప్రతిష్టాత్మక దార్శనికతను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించారు మరియు ట్రినిడాడ్ మరియు టొబాగో యొక్క ప్రధాన విద్యా కార్యక్రమానికి మద్దతుగా 2000 ల్యాప్టాప్ల బహుమతిని ప్రకటించారు. భారత ప్రభుత్వం అందించే వివిధ స్కాలర్షిప్ కార్యక్రమాల కింద భారతదేశంలో ఉన్నత విద్యా అవకాశాలను అన్వేషించమని కూడా ప్రధాన మంత్రి మోడీ ట్రినిడాడ్ మరియు టొబాగో విద్యార్థులను ప్రోత్సహించారు.

వ్యవసాయం మరియు ఆహార భద్రతను నాయకులు మరో ప్రాధాన్యతా రంగంగా గుర్తించారు. ట్రినిడాడ్ మరియు టొబాగో యొక్క నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు భారతదేశం ఆహార ప్రాసెసింగ్ మరియు నిల్వ కోసం 1 మిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయ యంత్రాలను బహుమతిగా ఇవ్వడం ప్రశంసనీయం. ప్రధాన మంత్రి మోడీ ఒక లాంఛనప్రాయ వేడుకలో నామ్డేవ్ కో కోసం మొదటి బ్యాచ్ యంత్రాలను అందజేశారు. ప్రధాన మంత్రి మోడీ సహజ వ్యవసాయం, సముద్రపు పాచి ఆధారిత ఎరువులు మరియు మిల్లెట్ సాగు రంగాలలో భారతదేశం యొక్క సహాయాన్ని కూడా అందించారు.

ఆరోగ్య సంరక్షణపై, ప్రధాన మంత్రి మోడీ ట్రినిడాడ్ మరియు టొబాగో ప్రభుత్వాన్ని భారతీయ ఫార్మకోపోయియాను గుర్తించినందుకు ప్రశంసించారు, ఇది ఔషధ రంగంలో సన్నిహిత సహకారాన్ని మరియు ట్రినిడాడ్ మరియు టొబాగో ప్రజలకు భారతదేశం నుండి నాణ్యమైన మరియు సరసమైన జనరిక్ ఔషధాలను మరియు భారతదేశంలో వైద్య చికిత్సను అందించే మెరుగైన ప్రాప్యతను నిర్ధారిస్తుంది. రాబోయే నెలల్లో, ట్రినిడాడ్ మరియు టొబాగోలో 800 మంది వ్యక్తుల కోసం ఒక ప్రొస్థెటిక్ లింబ్ ఫిట్మెంట్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. మందులు మరియు పరికరాలకు మించి ఆరోగ్య సంరక్షణ సహకారాన్ని తీసుకునే ఆరోగ్య సంరక్షణ సహాయానికి ప్రధాన మంత్రి కమ్లా పెర్సాద్-బిస్సేసర్ ప్రధాన మంత్రి మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన-నాణ్యత గల ఆరోగ్య సంరక్షణను అందించడంలో సహాయపడటానికి భారత ప్రభుత్వం నుండి ఇరవై (20) హిమోడయాలసిస్ యూనిట్లు మరియు రెండు (2) సీ అంబులెన్స్లను విరాళంగా ఇచ్చినందుకు ఆమె ట్రినిడాడ్ మరియు టొబాగో కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

భారతదేశ సహాయంతో ట్రినిడాడ్ మరియు టొబాగోలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజెక్టులను సకాలంలో మరియు ప్రభావవంతమైన రీతిలో అమలు చేయడానికి వీలు కల్పించే క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులపై ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేయడాన్ని స్వాగతిస్తూనే అభివృద్ధి సహకారం యొక్క విలువను ట్రినిడాడ్ మరియు టొబాగో నొక్కిచెప్పింది.

కోవిడ్ -19 మహమ్మారి క్లిష్ట సమయాల్లో విలువైన మానవ ప్రాణాలను రక్షించడంలో భారతదేశం ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి పెర్సాద్-బిస్సేసర్ ప్రశంసించారు. భారతదేశం త్వరితంగా స్పందించడం మరియు ట్రినిడాడ్ మరియు టొబాగోకు కోవిడ్ వ్యాక్సిన్లు మరియు వైద్య పరికరాల విలువైన సరఫరాను ఆమె ప్రశంసించారు. మొబైల్ హెల్త్కేర్ రోబోట్లు, టెలిమెడిసిన్ కిట్లు మరియు హ్యాండ్ హైజీన్ స్టేషన్ల సరఫరాతో కోవిడ్ 19 ప్రాజెక్ట్లో 1 మిలియన్ అమెరికన్ డాలర్లు 'హై అండ్ లో టెక్నాలజీ' కింద భారతదేశం అందిస్తున్న మద్దతును ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

ట్రినిడాడ్ మరియు టొబాగో విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి మరియు గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్లో చేరాలనే నిర్ణయాన్ని ప్రధాన మంత్రి మోడీ స్వాగతించారు, ఇది వాతావరణ చర్య, స్థితిస్థాపకత నిర్మాణం మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల వారి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. విపత్తు ప్రమాద తగ్గింపు కోసం భారతదేశం అభివృద్ధి చేసిన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలలో మరింత సహకారాన్ని అన్వేషించడానికి నాయకులు అంగీకరించారు. విదేశాంగ మరియు కారికామ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయానికి రూఫ్టాప్ ఫోటోవోల్టాయిక్ వ్యవస్థను అందించడానికి భారతదేశం గ్రాంట్ను అందించడాన్ని ట్రినిడాడ్ మరియు టొబాగో ప్రభుత్వం కూడా అభినందించింది. బుద్ధిపూర్వక వినియోగం మరియు స్థిరమైన జీవన జీవనశైలిని ప్రోత్సహించే ప్రధాన మంత్రి మోడీ దార్శనిక 'మిషన్ లైఫ్' చొరవను ప్రధాన మంత్రి పెర్సాద్-బిస్సేసర్ ప్రశంసించారు. వాతావరణ స్పృహతో కూడిన ప్రవర్తన వైపు ప్రపంచ పౌరులను సమీకరించడంలో దాని ఔచిత్యాన్ని ఆమె గుర్తించారు.

ట్రినిడాడ్ మరియు టొబాగోతో భారతదేశ భాగస్వామ్యంలో సామర్థ్య నిర్మాణం ఒక ముఖ్యమైన స్తంభంగా గుర్తించబడింది. తమ యువత సామర్థ్య నిర్మాణానికి విస్తృత శ్రేణి రంగాలలో భారతదేశం ఏటా 85 ఐటిఈసి స్లాట్లను అందించడాన్ని ట్రినిడాడ్ మరియు టొబాగో వైపు ప్రశంసించారు. తమ అధికారులకు పెద్ద ఎత్తున శిక్షణ కోసం ట్రినిడాడ్ మరియు టొబాగోకు నిపుణులను మరియు శిక్షకులను పంపడానికి భారతదేశం సంసిద్ధతను వ్యక్తం చేసింది.

ట్రినిడాడ్ మరియు టొబాగో అధికారులు మరియు సిబ్బంది ఫోరెన్సిక్ సైన్స్ మరియు న్యాయ వ్యవస్థలో వారి సామర్థ్యాలను పెంపొందించడంలో మద్దతు ఇవ్వడానికి ప్రధానమంత్రి మోడీ సంసిద్ధతను వ్యక్తం చేశారు, శిక్షణ కోసం వారిని భారతదేశానికి పంపడం ద్వారా మరియు భారతదేశం నుండి శిక్షకులు మరియు నిపుణులను ట్రినిడాడ్ మరియు టొబాగోకు పంపడం ద్వారా కూడా.

రెండు దేశాల వ్యాపార మద్దతు సంస్థల మధ్య ప్రత్యక్ష మార్గాలను ప్రోత్సహించడం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి మార్పిడిని పెంచాల్సిన అవసరాన్ని ఇద్దరు నాయకులు నొక్కిచెప్పారు.



# కెనడా స్టడీ మరింతభారం

### జీవనవ్యయ నిధులు 2 వేల డాలర్లు పెంపు



కెనడా వీసా కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారికి అక్కడి ప్రభుత్వం తాజా అప్డేట్ ఇచ్చింది. సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తు చేసుకునే వారికి కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. క్యూబెక్ మినహా అన్ని రాష్ట్రాలకు వచ్చే వారు ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అసలు ఇంతకు ఈ కొత్త అప్డేట్ ఏమిటంటే అంతర్జాతీయ విద్యార్థుల జీవన వ్యయం కోసం అవసరమైన నిధుల మొత్తాన్ని దాదాపు 11% పెంచారు. దీంతో కనీస నిధుల మొత్తం 22.89వేల కెనడియన్ డాలర్లకు చేరుకుంది. కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లే విదేశీ విద్యార్థులు ఏడాది పాటు ఆర్థిక అవసరాలకు సరిపడా నిధులు తమ దగ్గర ఉన్నట్లు ఇమిగ్రేషన్ అధికారులకు చూపించాల్సి ఉంటుంది. ఈ పరిమితి (ట్యూషన్ ఫీజు, ట్రావెల్ ఖర్చులు కాకుండా) ప్రస్తుతం ఒక్కో వ్యక్తికి ఏడాదికి 20,635 డాలర్లు (కెనడియన్ డాలర్లు)గా ఉండగా.. ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి 22,895 డాలర్లకు పెంచింది.

**భారత కరెన్సీ ప్రకారం..** కనీస నిల్వ ఇప్పటివరకు సుమారు రూ.13లక్షలుగా ఉండగా అది రూ.14.38లక్షలకు పెరగనుంది. కుటుంబంతో వచ్చేవారికి ప్రస్తుతం ఒక్కో వ్యక్తికి అదనంగా 5599 డాలర్లు కనీస నిల్వ ఉండాల్సి ఉండగా.. దానిని 6170కి పెంచింది. అంటే ఇద్దరు వ్యక్తులు ఉంటే 28,502 డాలర్లు, ముగ్గురు ఉన్నట్లయితే 35,040 డాలర్ల కనీస నిల్వలు ఉండాల్సిందే. కెనడా స్టడీ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలోనే ట్యూషన్ ఫీజు, ట్రావెల్ ఖర్చులకు అదనంగా.. నివాసం, ఆహారం, రవాణా వంటి అవసరాల కోసం సరిపడా నిధులు తమ ఖాతాల్లో ఉన్నాయని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

# ప్రజలను చంపుతూనే ఉంటారా?

### పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



వాషింగ్టన్ : ఉక్రెయిన్పై రష్యా తో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్పై పరుష వ్యాఖ్యలు చేశారు . అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్కాల్లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొదిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

# టెక్సాస్‌లో ఆకస్మిక వరదలు

### 24 మంది మృతి.. 23 మంది చిన్నారులు గల్లంతు



వాషింగ్టన్ః అగ్ర రాజ్యం అమెరికాలోని టెక్సాస్లో వరదలు బీభత్సం సృష్టించాయి. టెక్సాస్ హిల్ కంట్రీలో ఆకస్మిక వరదలు సంభవించాయి. వరదలు కారణంగా 24 మంది మృతి చెందగా.. సమ్మర్ క్యాంప్ నుంచి 23 మంది పిల్లలు గల్లంతయ్యారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. టెక్సాస్ హిల్ కంట్రీలో నెలల పాటు కురిసే వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసేసింది. దీంతో ఆకస్మిక వరదలు సంభవించాయి. అయితే అదే ప్రాంతంలో చిన్నారులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. హఠత్తుగా వరదలు సంభవించడంతో దాదాపు 23 మంది బాలికలు గల్లంతయ్యారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. పడవ, హెలికాప్టర్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో తల్లిదండ్రులు తమ బిడ్డల జాడ తెలిస్తే.. తెలియజేయాలని వేడుకుంటున్నారు. ఇక రెస్క్యూ ఆపరేషన్లో ఇప్పటివరకు 6 నుంచి 10 మృతదేహాలు లభ్యమయ్యాయని లెఫ్టినెంట్ గవర్నర్ డాన్ పాట్రిక్ తెలిపారు. తప్పిపోయిన బాలికల మృతదేహాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. గ్వాడాలుపే నది ఒక్కసారిగా ఉప్పొంగడంతో వరదలు ఉధృతం అయ్యాయి. క్షణాల్లోనే వరదలు ముంచెత్తినట్లుగా సమాచారం. కనీసం తప్పించుకునే మార్గం లేక చాలా మంది వరదల్లో కొట్టుకుపోయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నీళ్లు ఇంకిపోయాక.. ఎంత మంది చనిపోయారనేది తెలియనుంది.



# మహారాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యయనం

- 20 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర
- ఒకే వేదిక పంచుకున్న థాక్రే బ్రదర్స్
- ఫడ్నవిస్ పుణ్యంతో కలిశామని వ్యాఖ్య
- 'కలిసి ముందుకు సాగేందుకే చేతులు కలిపాం'- ఠాక్రే బ్రదర్స్ ప్రకటన!

ముంబైః 20 ఏళ్ల తర్వాత శివసేన యూబీటీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే ఒకే రాజకీయ వేదికపైకి చేరుకున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేస్తూ తెచ్చిన త్రిభాషా విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ముంబయిలో నిర్వహించిన మెగా విజయోత్సవ సభలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. మరాఠీ తమ హక్కు అని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. మహాయుతి సర్కారు రాష్ట్రంలో హిందీ భాషను అమలు చేయిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ ఈ సభను ఇరుపార్టీలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

కలిసి ముందుకు సాగేందుకే తన సోదరుడు రాజ్ ఠాక్రేతో తాను కలిసిపోయామని శివసేన (ఉద్ధవ్) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే స్పష్టం చేశారు. ఇప్పుడు అందరి చూపు తమ ఇద్దరు సోదరులపైనే ఉందని, ప్రతి ఒక్కరు తమ ప్రసంగాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఈ సభను తాము ప్రకటించినప్పటి నుంచి ప్రతీ ఒక్కరు ఆతుర్తగా రాజ్ఠాక్రే ప్రసంగం కోసం ఎదురు చూస్తున్నారని ఉద్ధవ్ చెప్పుకొచ్చారు. రాజ్ గొప్ప వక్త అని, ఆయన ప్రసంగాలు అమోఘంగా ఉంటాయని కితాబిచ్చారు. అందుకే తాను ఇక మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. తన దృష్టిలో తమ ఇద్దరి ప్రసంగాల కంటే ఈ సభే చాలా ముఖ్యమైందని ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు.

**ప్రముఖ పరిశ్రమలను గుజరాత్‌కు తరలించుకున్నారు!**

గత 11 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముంబయికి, మహారాష్ట్రకు ఏం చేశాయని ఉద్ధవ్ ప్రశ్నించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ద్వారా శివసేన (ఉద్ధవ్) చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అందరికీ తెలుసన్నారు. ముంబయిలోని ప్రముఖ పరిశ్రమలను సైలెంట్గా గుజరాత్కు తరలించుకుపోయారని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర వెన్ను విరిచే ప్రణాళికలో భాగంగానే ఇలాంటివన్నీ చేస్తున్నారని ఉద్ధవ్ మండిపడ్డారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కోసం ఏం చేశారని తమను ప్రశ్నించే వాళ్లు, మహారాష్ట్రలోని ముఖ్య పరిశ్రమలు గుజరాత్కు ఎందుకు తరలిపోతున్నాయి అనే దానికి బదులివ్వాలన్నారు. మహాయుతి ప్రభుత్వం వైఫల్యం వల్లే మహారాష్ట్రలోని డైమండ్ వ్యాపారమంతా గుజరాత్కు తరలిపోయిందని ఆయన ధ్వజమెత్తారు.

**ఫడణవీస్? సర్కారు చేష్టల వల్లే మేం కలిశాం : రాజ్ ఠాక్రే**

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్పై ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే ఫైర్ అయ్యారు. తమ ఇద్దరు సోదరులను కలపడం బాలాసాహెబ్ ఠాక్రే వల్ల కూడా కాలేదని, ఫడ్నవిస్ సర్కారు చేష్టల వల్ల తమ మధ్య దూరం తొలగిపోయిందన్నారు. మహారాష్ట్రలో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయంపై తాను రాష్ట్ర మంత్రి దాదా భూసేను నిలదీశానని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్లలో మూడో భాషగా ఏముందని ఆయన్ను ప్రశ్నించినట్లు రాజ్ ఠాక్రే చెప్పారు. హిందీ పాలిత రాష్ట్రాల్లోనే లేని రూల్ను మహారాష్ట్రలో బలవంతంగా ఎందుకు అమల్లోకి తెచ్చారని దాదా భూసేను ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే తాను హిందీ వ్యతిరేకిని కాదని, ఏ భాషనూ వ్యతిరేకించనని తేల్చి చెప్పారు. మరాఠా సామ్రాజ్యం చాలా ప్రాంతాలను పాలించినా, ఎన్నడూ ఆయాచోట్ల మరాఠీని బలవంతంగా రుద్దలేదన్నారు. కానీ హిందీని బలవంతంగా రుద్దే ప్రక్రియను మహారాష్ట్రలోనే ప్రయోగాత్మకంగా మొదలుపెట్టినట్లుగా కనిపిస్తోందని రాజ్ ఠాక్రే విమర్శించారు. దీన్ని మహారాష్ట్ర ప్రజలు వ్యతిరేకించకుంటే, ముంబయి నగరాన్ని రాష్ట్రం నుంచి వేరు చేసేందుకూ వెనుకాడరని మండిపడ్డారు.

**మరాఠీపై ఉన్న ప్రేమను ప్రశ్నించగలరా?**

"మా పిల్లలు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో చదువుకున్నారు. అయిత్తే ఏంటి? మరాఠీ మీడియం స్కూళ్లో చదువుకున్న దాదా భూసే మంత్రి అయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో చదివిన ఫడ్నవిస్ సీఎం అయ్యారు. అయితే ఏంటి ? నేను మరాఠీ మీడియం స్కూలులో చదివాను. బాలాసాహెబ్ ఠాక్రే, మా నాన్న శ్రీకాంత్ ఠాక్రేలు ఇంగ్లిష్ మీడియంలో చదివారు. వాళ్లందరికి మరాఠీ భాషపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నించగలరా ? రేపు నేను హిబ్రూ భాషను కూడా నేర్చుకుంటాను. అలా చేసినంత మాత్రాన నాకు మరాఠీపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నిస్తారా ? మహారాష్ట్రలో ఉండే గుజరాతీలైనా, ఎవరైనా సరే మరాఠీ తెలిసిన వారై ఉండాలి. అయితే మరాఠీ భాషలో మాట్లాడనంత మాత్రాన వారిని కొట్టాల్సిన అవసరం లేదు. ఎవరైనా అనవసర డ్రామాలు చేస్తే మాత్రం మీరు గూబలు గుయ్మనేలా కొట్టండి. దాని వీడియోలు తీయకండి. బాధిత వ్యక్తే అందరికీ చెప్పుకోనివ్వండి" అని ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ సభ ప్రారంభం కావడానికి ముందు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి ఉద్ధవ్, రాజ్ సోదరులు పూలమాల వేశారు. ఈసందర్భంగా ఇద్దరు సోదరులు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు.

# అమర్నాథ్ యాత్రలో అపశృతి..

### సహాయక చర్యలు ముమ్మరం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్లో జూలై మూడు నుంచి ప్రారంభమైన అమర్నాథ్ యాత్రలో తాజాగా స్వల్ప అపశృతి చోటుచేసుకుంది. రాంబన్లోని చందర్కోట్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో పలువులు యాత్రికులు గాయపడ్డారు. ఇక్కడి నుంచి పహల్గామ్కు వెళ్లే రహదారిలో ఐదు బస్సులు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది భక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. యాత్రా కాన్వాయ్లో ఈ బస్సులు బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయని అధికారులు వివరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆరోగ్య శాఖ రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన యాత్రికులను రాంబన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఏడాది జూలై 3న ప్రారంభమైన అమర్నాథ్ యాత్ర ఆగస్టు 9 వరకు అంటే రక్షా బంధన్ వరకూ కొనసాగనుంది. సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర గుహకు యాత్రికులు రెండు మార్గాల ద్వారా చేరుకుంటారు. వాటిలో ఒకటి పహల్గామ్ మార్గం. రెండవది బాల్తాల్ మార్గం. 6,979 మంది యాత్రికుల బృందం శనివారం జమ్ము నుండి కాశ్మీర్కు గట్టి భద్రత మధ్య అమర్నాథ్ యాత్రకు బయలుదేరింది. జూలై 3న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు జరగనుంది. గడచిన రెండు రోజుల్లో 26,800 మందికి పైగా భక్తులు అమర్నాథ్ను దర్శించుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త బ్యాచ్ భగవతి నగర్ యాత్ర నివాస్ నుండి 312 వాహనాలతో కూడిన రెండు ఎస్కార్ట్ కాన్వాయ్లలో బయలుదేరింది. ఈ యాత్రికులలో 2,753 మంది బాల్తాల్ బేస్ క్యాంప్కు వెళుతుండగా, 4,226 మంది నున్వాన్ (పహల్గామ్) బేస్ క్యాంప్కు బయలుదేరారు.

# వరి నాట్లేసిన సీఎం



న్యూఢిల్లీ: తన నారుమడిలోకి దిగి, పొలాన్ని చదును చేసి, వరి నాట్లు వేశారు ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి. ఉత్తరాఖండ్లోని నాగ్లా తరై గ్రామంలోని తన పంట పొలంలో దిగి, కూలీలతో కలిసి కొద్దిసేపు పని చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలను సీఎం తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. "వ్యవసాయ క్షేత్రం లో పనిచేయడం ద్వారా రైతుల కృషి, త్యాగం, అంకితభావాన్ని స్వయంగా తెలుసుకున్నాను. మరోసారి పాత రోజులు గుర్తుకువచ్చాయి. ఈ రైతులు.. మన ఆర్థికవ్యవస్థకు వెన్నెముక మాత్రమే కాదు.. భావితరాలకు మన సంస్కృతిని అం దించే వారధులు" అని రాసుకొచ్చారు. హుడ్కియా బాల్ అనే సంప్రదాయాన్ని పాటిస్తూ.. అందులోభాగంగా భూమి, నీరు, మేఘాలకు పూజలు చేశారు.

# ట్రంప్ సుంకాలకు మోడీ తలొగ్గడం ఖాయం

### రాసి పెట్టుకోండంటూ ఏఐసిసి నేత రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: మూడు నెలల క్రితం భారత్పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోడీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు.

అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

**నవ భారత్కు ఆకాశమూ హద్దు కాదు**

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## మామిడి ప్రాసింగ్ యూనిట్లకు మద్దతు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మామిడి ప్రాసింగ్ యూనిట్లు మామిడి పండ్లు కనీస ధర కు రైతుల వద్ద కొనుగోలు చేయాలిఅని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో మామిడికాయ గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో సమావేశం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎండి శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ మామిడికాయ రైతులను ఆదుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే బడ్జెట్లో మ్యాంగో బోర్డు మ్యాంగో బోర్డు చిత్తూరు నందు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు అందజేయడం జరిగిందని తెలిపారు. పల్ప్ ప్రాసెసింగ్ లో 8 కోట్లు బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్లు కి కూడా మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల పై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి గౌరవ రాష్ట్రముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే లేఖ రాశారు. మామిడి రైతులు, ప్రాసెసింగ్ యూనిట్లు యజమానుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం చూపేందు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా గట్టిగా పని చేస్తున్నారు.ప్రభుత్వం చేపట్టిన మామిడి రైతుల సమస్యల సంక్షోభ నివారణ కు మామిడి ప్రాసింగ్ యూనిట్లుయజమానులు ముందుకు రావాలి. మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల ను పెద్ద పెద్ద ఫంక్షన్లో, ఇతర కార్యక్రమాల్లో కొని పంపిణీ చేసేలా ప్రాసెసింగ్ యూనిట్లు యజమానులు తమ మార్కెట్ల విస్తరణ వైపు దృష్టి సారించాలి. సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలిపారు అంతకుముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 1.15 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. కంపెనీల యాజమాన్యులు మాట్లాడుతూ మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా అధికారులు కృషి చేయాలని, మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్, పవిత్ర దేవాలయాలలో, భక్తులకు ఇచ్చే అంశాన్ని పరిశీలి ంచాలని పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో దృష్టికి తీసుకువచ్చారు.

# రాజధానిలో భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్



- 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం
- రాజధాని నిర్మాణానికి ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం
- అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీలో నిర్ణయాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదావు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. మందడంలో వివాంత, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.

**రాజధాని పనులకు కృష్ణా నది నుంచే ఇసుక**

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.

**రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు**

అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో -15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు**

రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు అన్నారు.

# ప్రజల యోగక్షేమాలు తెలుసుకోడానికే వచ్చాను

- పలువురి కార్యకర్తలకు పరామర్శ
- ధర్మవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- హెంమంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లాలోని ఎస్ రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో శనివారం హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ధర్మవరం లోని శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. ఈ సందర్భంగా అడుగడుగునా హోంమంత్రికి మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. తరువాత గ్రామస్తులతో ముఖాముఖీలో పాల్గొన్నారు. ధర్మవరం గ్రామానికి చెందిన యువకుడు పల్లా అప్పలరాజుకు ఇటీవలే రోడ్డుప్రమాదం జరిగింది. దీంతో పల్లా అప్పలరాజును హోంమంత్రి పరామర్శించారు. అతడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఇప్పుడు ఎన్నికలు లేవని - ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడానికి ధర్మవరం వచ్చినట్లు చెప్పారు. ధర్మవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌లకు అధికారాలు లేవని అన్నారు. గత ఐదు సంవత్సరాలు ధర్మవరంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని.. ఒక్క డ్రైన్ పూర్తి చేయలేదని విమర్శించారు. నాడు - నేడు పేరుతో డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. ఎన్నో పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. గతంలో సరైన విత్తనాలు కూడా ఇవ్వలేదని వ్యాఖ్యలు చేశారు. గతంలో సర్పంచ్‌లకు కనీసం బ్లీచింగ్ పౌడర్ జల్లడానికి కూడా డబ్బులు లేవని తెలిపారు. ఎన్డీయే పాలన - పారదర్శక పాలన అని చెప్పుకొచ్చారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం ప్రారంభమతుందని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలు గంజాయి విచ్చలవిడిగా ఉండేదని... ఈగల్ ఏర్పాటు చేసి గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిని కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయని ప్రకటించారు. నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, టాయ్ పరిశ్రమలు రానున్నాయని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ధర్మవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కలిగట్ల సూర్యనారాయణను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఇటీవలే సూర్యనారాయణ గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఆయనను పరామర్శించి.. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు హోంమంత్రి.

# గ్రామాల్లో నెత్తుటి ఏర్లు పారించిన సంస్కృతి జగన్ రెడ్డిది

- బియ్యం దొంగతనం చేసిన ఒక వ్యక్తితో జగన్ ప్రెస్ మీట్లు పెట్టిస్తున్నాడు
- వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను హింసించారు
- గుంటూరు జిల్లాలో వైసీపీ నాయకుల వేధింపులకు భయపడి ఊర్లు ఖాళీ చేశారు
- త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు పథకం అమలు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అధికారం కోల్పోయిన వైసీపీ నాయకులు రాష్ట్రంలో అసత్యవు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంద, అరాచకాలు, విధ్వంసాలు, కక్షసాధింపులతో ప్రజలను పీడించుకుతిన్నారు. గుంటూరు జిల్లాలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున దాడులు చేయించి, టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించారు. దీనివల్ల అనేక మంది గ్రామాలు వదిలి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. గతంలో టీడీపీ నాయకులపైన అచ్చెన్నాయుడు దగ్గర నుంచి నామీద, మా నాయకుడు చంద్రబాబునాయుడుగారిని కూడా కక్ష సాధింపుతో జైలుకు పంపించింది వాస్తవం కాదా? పచ్చని పల్లెల్లో నెత్తుటి మరకలు చేసింది వైసీపీయేనని, జగన్ ఫ్యాక్షన్ సంస్కృతితో గ్రామాల్లో కత్తులు తిప్పి అరాచకాలు చేసింది వైసీపీ నాయకులే. నాగమల్లేశ్వరరావు అనే వైసీపీ నాయకుడు సర్పంచ్‌గా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడి, గ్రామాల్లో వ్యక్తిగత దాడులకు దిగి అక్రమ కేసులు పెట్టాడని, బాబూరావుపై దాడి చేస్తే దాదావు నెల రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊరు వదిలి వెళ్లిపోయిన వారు, ఇప్పుడు మళ్లీ వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిగత కక్షలకు పార్టీ రంగులు వులుము తున్నారు. విజయవాడలో చెన్నుపాటి గాంధీ కన్ను పొగొట్టింది వైసీపీ ప్రభుత్వమే. దళిత సీఐ ఆనందరావును బ్లాక్ మెయిల్ చేసి బెదిరించడంతో అతను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వైసీపీ నాయకుడు పెద్దారెడ్డి చెప్పిన పనులు చేయలేదని గుర్రయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని, అలాగే పేదవాడైన అమర్‌నాథ్ న్ను పెట్రోల్ పోసి తగలబెట్టింది వైసీపీ ప్రభుత్వమే. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి దాదావు 80 మంది తెలుగుదేశం నాయకులను పెట్టనపెట్టుకుంది వైసీపీ దుర్మార్గమైన ప్రభుత్వమే. జగన్మోహన్ రెడ్డి ఇంటి సమీపంలో ఒక దళిత బిడ్డపై అత్యాచారం జరిగినా పట్టించుకోలేదని, దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేస్తే అతన్ని తీసుకొచ్చి ఊరేగించారని, పోలీస్ స్టేషన్లలో కేకులు కట్ చేయించారు. ఒక మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ న్ను హింసించి, వేధించి అతని ప్రాణాలు పోవడానికి కారణం వైసీపీయే. ఇసుక దందాను ప్రశ్నిస్తే దాడులు చేసి శిరోముండనం చేసింది కూడా వైసీపీనే కదా. మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరిపింది వైసీపీయేనని, పులివెందులలో అత్యాచారం చేసి హత్య చేస్తే, పరామర్శకు అనిత వెళ్తే ఆమెపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టింది వాస్తవం కాదా?. అలాగే తెలుగుదేశం కార్యాలయంపై దాడులు చేయించి, దాడులు చేసిన వారికి ప్రమోషన్లు ఇప్పించారు. చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చారు. కక్షపూరితమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి... తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై ఎవరైతే దాడులు చేశారో వారికి ప్రమోషన్లు ఇచ్చి క్రిమనల్స్ ను ప్రోత్సహించింది వైసీపీయే. బూతులు మాట్లాడిన వారికి రక్షణ కల్పించారు. పత్రికల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ ఒక జీవో తెచ్చింది కూడా వైసీపీయే. బియ్యం కొట్టేసినవాడు మాట్లాడుతున్నాడు.. దొంగపట్టాలు ఇచ్చినోడు మాట్లాడుతున్నాడు.. ప్రజాస్వామ్యంలో ఇంత నీచానికి దిగజారుతారా.. సిగ్గులేకుండా బరితెగించి మాట్లాడుతారా?. వైసీపీ ప్రభుత్వం హయాంలో అధికారులను వేధించారని, అనేకమంది ఐఏఎస్ అధికారులు జైలుపాలయ్యారు, ఐపీఎస్, ఐఎఎస్ అధికారులు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారు. తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలు, కథనాలు, ప్రెస్ మీట్లు పెట్టించారు. దోపిడీ దొంగలు వచ్చి ప్రెస్ మీట్లు పెడుతుంటే బాధ అనిపిస్తుంది. గతంలో పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్‌లో చనిపోతే, దాన్ని మతాల మధ్య విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నించారు. క్రిమినల్ మనస్తత్వం ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొంటూ, పిల్ల సైకోలు చేసిన తప్పులు తప్పించడం కోసం తప్పుడు ప్రెస్మీట్లు పెట్టడం, బ్లాక్ మెయిల్ చేయడం, అధికారులను వ్యక్తిగత స్వార్థానికి వాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముంబై నటి కాదంబరి జత్వానీ విషయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసు వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో ఆమె స్వయంగా చెప్పిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఏడాది కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీల ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4000 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వికలాంగులకు రూ.6000, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు రూ.10,000, పూర్తిగా బెడ్ మీద ఉన్నవారికి రూ. 15000 ఇస్తున్నాం. దాదావు 2 కోట్ల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి ఇచ్చామని, గతంలో 42 లక్షల మందికి ఇస్తే, ఈరోజు 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చాం. రోడ్ల గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేశామని, గ్రామాల్లో సీసీరోడ్లు వేశామని తెలిపారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఇవ్వనున్నాం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం. మీరు చేయలేని పనులు మేము చేస్తుంటే.. చూసి తట్టుకోలేక.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బురదజల్లే కార్యక్రమాలకు కొంతమంది పేటిఎం బ్యాచ్‌లను పెట్టుకొని మీరు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలే మీకు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. త్వరంలో మీ పార్టీ మొత్తం ఖాళీ అయిపోవడం ఖాయం.. ఫ్రస్టేషన్‌లో రోజుకో మాట మాట్లాడుతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ రాజీనామా, సింగయ్యకు సంబంధించిన వీడియోలు వంటి విషయాలను కూడా వైసీపీ రాజకీయం చేస్తోంది. దొంగతనం చేసి డబ్బులు కట్టేస్తే.. దొర అయిపోతారా? అక్రమంగా ఇళ్ల పట్టాలు సృష్టించి ఎన్నికల్లో కొడుకును అందలం ఎక్కించడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులను మీ పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తారా?. తప్పుడు ప్రచారాలు చేస్తే నమ్మడానికి ప్రజలు ఎవరు సిద్ధంగా లేరు.

# వచ్చే నెలలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు

- లబ్ధిదారుల ఫోటో ఉండేలా చర్యలు
- క్యూ ఆర్ కోడ్‌లో అన్ని వివరాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు వులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డు ను రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతోపాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ది** : రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదావు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.

## ఏఎంఆర్ సమస్యను అధిగమించండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేసున్న యాంటీ మైక్రోబి యల్ రెసిస్టెన్స్ సమస్యను అధిగమించడంలో వైద్యులు కీలక పాత్ర పోషించాలని, దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఏఎంఆర్‌పై వైద్యులకు శాస్త్రీయ అవగాహన కోసం నిర్వహిస్తున్న నిరంతర వైద్య విద్యా సదస్సు పోస్టర్‌ను మంత్రి శుక్రవారం విజయవాడలోని ఎన్టీఆర్ వర్సిటీలో ఆవిష్కరించారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ, క్లినికల్ ఇన్ఫెక్షన్ డిసీజెస్ సొసైటీ (సీఐడీఎస్) గుంటూరు శాఖల సంయుక్తంగా జరిగిన ఈ సదస్సులో మంత్రి మాట్లా డుతూ ఏఎంఆర్‌పై తొలిసారిగా గుంటూరులో త్వరలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిం చనుండటం అభినందనీయమన్నారు. ఏఎంఆర్‌పై శాస్త్రీయ అవగాహన కలిగించే ందుకే ఈనెల 20నగుంటూరు వైద్య కళాశాలలో ఒకరోజు రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిశోర్ తెలిపారు. అనంతరం యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అధికారులతో కలిసి మంత్రి పోస్టరు విడుదల చేశారు. సీఐడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, ఏంఎసీ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరి రావు, డీఎంఈ డాక్టర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఫార్మసీ ఎండీ ఆత్మహత్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహ మూర్తిరాజు ఆత్మహత్యకు పాల్పడ్డారు. శుక్రవారం రాత్ర విజయవాడలోని అయోధ్య నగర్‌లో ఉన్న క్షత్రియభవన్‌లో ఆయన బలవన్మరణానికి పాల్ప డ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. కోట్ల రూపాయల్లో అప్పులు ఉన్నట్లు ఆయన వద్ద సూసైడ్ లెటర్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. గతేడాది అక్టోబరులో నరసిం హమూర్తి రాజు తన స్నేహితుడి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా అరెస్ట్ అయ్యారు. ఇటీవలే ఆ కేసులో బెయిల్‌పై విడుదలయ్యారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కొద్ది రోజులకే ఆయన అనూహ్యంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పలు అనుమా నాలకు తావిస్తోంది. నరసింహమూర్తిరాజు ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు విచారిస్తున్నారు. సూసైడ్ వార్త తెలుసుకున్న ఆయన సతీమణి వెంటనే హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకున్నారు.

### తన శాఖల్లో ఏమీ జరుగుతుందో

## పవన్‌కు తెలియదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డిప్యూటీ సీఎం పవన్ కు మాజీ మంత్రి పేర్ని నాని కౌంటర్ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారని.. వారిని రానివ్వమంటూ పవన్ చేసిన వ్యాఖ్యల పైన మాజీ మంత్రి పేర్ని నాని ఘాటుగా స్పందించారు. పవన్ తన కార్యాకర్తలనే పట్టించుకోవటం లేదని.. తన శాఖల్లో ఏం జరుగుతుందో తెలియదని ఎద్దేవా చేసారు. ఈ సారి జగన్ రావాలని ప్రజలు కోరుకుంటున్నార ని పేర్ని నాని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సైకో బ్యాచ్ రెచ్చిపోతుందని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ లక్ష్యంగా పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో టీడీపీ సైకో బ్యాచ్ రెచ్చిపోతోందని, అరాచకం సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వర రావు పై పట్టపగలు నడిరోడ్డుపై టీడీపీ గుండాలు అత్యంత కిరాతకంగా చేసిన దాడిని చూసి మొత్తం రాష్ట్రం అంతా ఉలిక్కిపడిందని అన్నారు. అధికార మదంతో, కన్నూమిన్నూ కానకుండా తెలుగుదేశం ఉన్మాదులు రక్తపాతం సృష్టిస్తుంటే, కూటమి నేతలు వారిని ప్రోత్సహిస్తూ ఈ రాష్ట్రాన్ని నరకాసుర రాజ్యంగా మారుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కు చూసినా కూటమి నేతల రౌడీయిజం, గుండాగిరీతో అరాచక పాలన కనిపిస్తోందన్నారు.

## ఆదివాసీలపై పవన్ మమకారం

### 230 కుటుంబాలకు మామిడిపండ్లు గిఫ్ట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ గిరిజనులపై తనకున్న ప్రత్యేక ప్రేమను మరోసారి చాటుకున్నారు. ఏకంగా కురిడి గ్రామస్తుల కోసం నోరూరించే మామిడిపండును పంపించారు. మన తోటలో ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసి పండించిన మామిడి పండ్లను గిరిజనులకు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. దీంతో ప్రత్యేక వాహనంలో కురిడి గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి మామిడి పండ్లను పంపిణీ చేశారు. దాదావుగా 230 వరకు గడపలుండే కురిడి గ్రామంలో ఇంటికి అరడజను చొప్పున మధురమైన మామిడి పండ్లను అందించారు. మా పవన్ కళ్యాణ్ సారు పంపిన మామిడి పండ్లు అంటూ పిల్లలు పెద్దలు ఇష్టంగా తిన్నారు. పవన్ సారు చల్లంగా ఉండాలంటూ ఆశీర్వదించారు. ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమ, మమకారం ఈ చర్యలో స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణ రైతుగా ఉన్న తన నేపథ్యాన్ని మర్చిపోకుండా, ప్రజలతో గాఢమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ పవన్ కళ్యాణ్ చూపిన ఈ అందమైన చర్య గ్రామస్థుల మన్ననలు అందుకుంది. మా పవన్ కళ్యాణ్ సారు పంపిన మామిడి పండ్లు అంటూ పిల్లలు, పెద్దలు ఇష్టంగా వాటిని తిన్నారు. కాగా, ఇటీవలఅడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటించారు. దుంబ్రిగూడ మండలం పెద్దపాడు, కురిడి గ్రామాలకు వెళ్లారు. ఆయా గ్రామాల రహదారి కష్టాలు తీర్చేందుకు అక్కడ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గ్రామస్థులతో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు ఏర్పడిన అనుబంధంతోనే ఇప్పుడు వారికి తన తోటలోని పండ్లను పంపించారు. గతంలో పెద్దపాడు గ్రామస్థులకు చెప్పులు అందజేశారు.

### తల్లికి వందనం

## కుటుంబాల్లో చిచ్చు రేపుతోంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ రాజకీయాలపై, ప్రభుత్వాలపై తనదైన శైలిలో విమర్శలు చేసే నేతల్లో ఒకరైన మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. అమరావతి, కుప్పం, భోగావురంలో కొత్త ఎయిర్ పోర్టులు కట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కుటుంబాల్లో చిచ్చురేవుతోందని ఆయన విమర్శించారు. విజయవాడలో విమానాశ్రయం ఉండగా.. 30 కిలోమీటర్ల దూరంలో అమరావతిలో మరో విమానాశ్రయం ఎందుకని చింతా మోహన్ ప్రశ్నించారు. నీళ్లల్లో విమానాశ్రయం కట్టాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారన్నారు. అమరావతిలో విమానాశ్రయం కట్టేందుకు టెక్నికల్ ఫీజుబులిటి లేదని ఇంజనీర్లే చెప్పారని గుర్తుచేశారు. తిరుపతిలో ఒక విమానాశ్రయం ఉందని, వైజాగ్ లో మరో విమానాశ్రయం ఉందని, కుప్పంలో పేదరికం విపరీతంగా ఉన్నదని, పల్లెలకు బస్సు సౌకర్యం కూడా సరిగ్గా లేదని చంద్రబాబుకు తెలిపారు. మూడు పూటల్లో ఒక్క పూట కూడా భోజనం చేయలేని నిరుపేదలు కుప్పంలో 50 శాతం ఉన్నారన్నారు. అత్యంత పేదరికం ఉన్న కుప్పంలో విమానాశ్రయం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఒక్కడికే రాను, పోను, కుప్పం విమానాశ్రయం కట్టాలనుకుంటున్నారని చింతా మోహన్ ఆక్షేపించారు. 500 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. 5 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించి అమరావతిలో విమానాశ్రయం కట్టడం వేస్ట్ అన్నారు. శ్రీకాకుళంలో వేలాదిమంది కూటిక లేక, తిరుపతిలో కూలి పనులకు వెళ్తున్నారని, శ్రీకాకుళం వాసులకు కావాల్సింది ఉపాధి హామీ పథకం అన్నారు. విశాఖలో ఎయిర్ పోర్ట్ ఉండగా, భోగాపురంలో మరో విమానాశ్రయం ఎందుకన్నారు. మరోవైపు తల్లికి వందనం పథకం భార్యాభర్తల మధ్య తగాదా పెడుతోందని చింతా మోహన్ ఆరోపించారు.





### మహిళా నేతల చేతికి

# కమలం పగ్గాలు

## దక్షిణాదికి అధ్యక్షపీఠం దక్కే అవకాశం

## రేసులో నిర్మలా సీతారామన్, పురందేశ్వరి, వానతి!

**బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతోంది. అధ్యక్షుడు ఎవరు అని రాజకీయ వర్గాల్లో, పార్టీ వర్గాల్లోనూ చర్చలు జోరుగా సాగుతున్నాయి. జేపీ నడ్డా పదవీకాలం ముగిసి రెండేళ్లయినా, ఇంకా కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయలేదు. అయితే, బీజేపీ వర్గాల నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం.. జూలై రెండో వారంలో బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉంది. దీంతో, కీలక పదవి ఎవరిని వరిస్తుందా? అనే ఉత్కంఠ నెలకొంది. ఇక, ఈసారి అధ్యక్ష పదవిని మహిళకు ఇచ్చేందుకు బీజేపీ ప్లాన్ చేస్తున్నట్టు నేషనల్ మీడియా లో కథనాలు వెలువడ్డాయి.**



హ్యాట్రిక్ విక్టరీతో అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ అదే జోష్ కంటిన్యూ చేస్తోంది. ప్రత్యర్థులకందని వ్యూహాలతో అన్ని రాష్ట్రాల్లోనూ బలోపేతమవుతోంది. మరలాంటి కాషాయ పార్టీకి కాబోయే బాస్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత జాతీయాధ్యక్షుడిగా ఎవరు వస్తారని అటు పార్టీతో పాటు ఇటు దేశ రాజకీయ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. అయితే జూలై రెండో వారంలో బిగ్ అనౌన్స్మెంట్ ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నిక పూర్తవ్వడం.. జాతీయ అధ్యక్ష ఎన్నికకు అవసరమైన కోరం ఉ ండటంతో.. బీజేపీ చీఫ్ త్ ద వే అన్న టాక్ ఢిల్లీలో గట్టిగా వినిపిస్తోంది.

బీజేపీ పార్టీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియకు ముందు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. అయితే ఇప్పటివరకు 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ ఈ వారం పది రోజుల్లో పూర్తవుతుంది. ఆ వెంటనే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

త్వరలో బీజేపీకి మహిళా అధ్యక్షురాలు? నిర్మలా సీతారామన్, డి.పురందేశ్వరి, వానతి శ్రీనివాసన్ రేసులో ఉన్నట్లు వార్తలు! బీజేపీ అధ్యక్ష పీఠాన్ని ఈసారి ఒక మహిళకు అప్పగించాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. పైగా ఈ రేసులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్కు చెందిన బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, బీజేపీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్ ఉన్నట్లు తెలుస్తోంది.

### మహిళలకు పెద్దపీట

భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాలంటే, కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి. ఇప్పటి వరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను ఖరారు చేశారు. మరికొన్ని రోజుల్లో మధ్యప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాలకు కొత్త సారథులను నియమించనున్నారు. ఆ తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం, పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహిస్తారు. అయితే ఈ సారి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని ఒక మహిళకు అప్పగించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ రేసులో ప్రధానంగా నిర్మలా సీతారామన్, పురందరేశ్వరి, వానతీ శ్రీనివాసన్ పేర్లు వినిపిస్తున్నాయి. తమ పార్టీలో స్త్రీలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతోనే మొదటిసారిగా ఓ మహిళకు అధ్యక్ష పదవి కట్టబెట్టేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి

## మహిళా అధ్యక్షురాలే ఎందుకు?

ఇటీవలి కాలంలో మహిళా ఓటర్లను ప్రభావితం చేయడంలో పార్టీ విజయం సాధించినందున, జాతీయ అధ్యక్ష పదవికి మహిళా అభ్యర్థి కోసం బిజెపి వెతుకుతోంది. ఇప్పుడు పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా మహిళను నియమించాలని చూస్తున్నందుకు ఇదే ఒక కారణమని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. దీనితో పాటు 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా బిజెపి ముందుకు తెచ్చింది. ఇది పార్లమెంటు ఉభయ సభలను క్లియర్ చేసింది. ఈ బిల్లు లోక్సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కోరుతుంది. పార్టీకి మహిళా అధ్యక్షురాలిని నియమించడం వల్ల మహిళా బిల్లుపై మరింత గట్టిగా మాట్లాడే వీలుంటుంది.



### నిర్మల ముందంజ..

అయితే, రేసులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేరు ప్రముఖంగా ఉన్నట్టు సమాచారం. ఆమె విస్తృత అనుభవం, నాయకత్వ సామర్థ్యంపై చర్చ జరిగినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. అధ్యక్ష బాధ్యతలను సీతారామన్కు ఇస్తే దక్షిణాదిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ విస్తరించడానికి సహాయపడుతుందనే అంచనాకు పార్టీ నాయకత్వం ఆలోచన చేసినట్టు సమాచారం. త్వరలో తమిళనాడులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నిర్మల కీలక పాత్ర పోషించనున్నారు. అంతేకాకుండా కేంద్ర ఆర్థిక మంత్రి, రక్షణమంత్రిగా విజయవంతంగా నిర్వర్తించారు. ఈమెకు ఆర్ఎస్ఎస్ మద్దతు సంపూర్ణంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమెనే అధ్యక్షురాలు అవ్వొచ్చని వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కారణాలతో పాటు వచ్చే లోక్సభ ఎన్నికల నాటికి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మోదీ సర్కార్ భావిస్తోంది. త్వరలోనే ఈ బిల్లును కూడా ఆమోదించాలని ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మలకు బాధ్యతలు ఇచ్చే విషయంపై చర్చలు జరుగుతున్నట్టు తెలిసింది.



### దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కూడా బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ఆమె బీజేపీ ఆంధ్రప్రదేశ్ యూనిట్ చీఫ్గా పని చేశారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ భారత్పై విషం చిమ్ముతున్న పాక్ కుయుక్తుల్ని అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన 7 అఖిలపక్ష బృందాల్లోని ఓ బృందానికి పురందేశ్వరి ప్రాతినిధ్యం వహించారు కూడా. ఫ్రాన్స్, యూకే, ఈయూ, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ దేశాల్లో పర్యటించిన ఆమె బృందం ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు స్పష్టంచేసింది.

### వానతీ శ్రీనివాసన్

తమిళనాడుకు చెందిన న్యాయవాది, బీజేపీ నాయకురాలు వనతి శ్రీనివాసన్ కూడా పరిశీలనలో ఉంది. ఆమె ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో కోయంబత్తూర్ సౌత్కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1

బీజేపీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు. ఆమె 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఉ న్నారు. దీంతో, ఆమె పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. అధ్యక్ష బాధ్యతలకు ఆమెకు అప్పగిస్తే తమిళనాడులో వనతి మార్క్ కనిపించే అవకాశం ఉంది.

కొత్త జాతీయ అధ్యక్షుడి ఎంపికలో సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, రాబోయే ఎన్నికలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పలువురు కేంద్రమంత్రుల పేర్లు సైతం చర్చకు రావడంతో.. కేంద్ర కేబినెట్లో మార్పులు, కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మంత్రివర్గ విస్తరణలు జరిగే అవకాశాలున్నాయి. ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటనకు వెళ్లొచ్చాక.. జూలై రెండో వారంలో కొత్త జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వ ు రి ఎవరా లక్కీ మ్యాన్ అన్నది తేలాలంటే ఓ వారం పదిరోజులు ఆగాల్సిందే..!

## ఆర్ఎస్ఎస్ ఆమోదం

మహిళా నాయకత్వం, ప్రతీకాత్మక, వ్యూహాత్మక ప్రయోజనాలను గుర్తించి, పార్టీ అత్యున్నత పదవికి మహిళను నియమించాలనే ఆలోచనను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూ%) ఆమోదించిందని పార్టీ సైతం వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో, ఈసారి అధ్యక్ష బాధ్యతలను మహిళకే అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 32 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టిన మహమ్మద్ సిరాజ్




హైదరాబాద్: భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో మూడో రోజు ఇంగ్లాండ్ ను 407 పరుగులకు ఆలౌట్ చేసిన భారత జట్టు 180 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పుడు ఈ మ్యాచ్ లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. మహమ్మద్ సిరాజ్ శుక్రవారం ఐదు వికెట్లు పడగొట్టి అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అలాగే, ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో ఆరు డకౌట్లు అయ్యాయి, తద్వారా వారు ఇబ్బందికరమైన రికార్డును సొంతం చేసుకున్నారు.

రెండవ ఇన్నింగ్స్ లో 244 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్ ప్రస్తుతం ఆధిపత్య స్థితిలో ఉంది, చేతిలో తొమ్మిది వికెట్లు, ఇంకా రెండు రోజులు మిగిలి ఉన్నాయి. సిరీస్ లో మెన్ ఇన్ బ్లూ 1-0 తేడాతో వెనుకబడి ఉంది మరియు విజయంతో తిరిగి పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.మహమ్మద్ సిరాజ్ 32 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడ జస్ప్రీత్ బుమ్రా లేకపోవడంతో మొహమ్మద్ సిరాజ్ పుంజుకుని ఆరు వికెట్లు తీసి సంచలనాత్మక స్పెల్ చేశాడు. అతనికి నాలుగు వికెట్లు తీసిన ఆకాష్ దీప్ సహాయం చేశాడు, ఇద్దరు పేసర్లు ఇంగ్లీష్ ఇన్నింగ్స్ ను కట్టడి చేశారు.సిరాజ్ 6/70 పరుగులతో ముగించాడు, అందులో జాక్ క్రాలే, జో రూట్, బెన్ స్టోక్స్, బ్రైడాన్ కార్సే, జోష్ టంగ్, మరియు షోయబ్ బషీర్ ఉన్నారు.31 ఏళ్ల ఈ బౌలర్ స్పెల్ 1993లో పాల్ రీఫెల్ ఆరు వికెట్లు తీసిన తర్వాత ఒక విదేశీ పేసర్ ఆరు వికెట్లు పడగొట్టడం ఇదే తొలిసారి. ఈ వేదికపై ఒక విదేశీ పేసర్ చేసిన బౌలింగ్లో అతని బౌలింగ్ గణాంకాలు మూడవ అత్యుత్తమం.సిరాజ్ ఇంగ్లాండ్లో తన తొలి ఐదు వికెట్లు మరియు తన కెరీర్లో నాలుగో ఐదు వికెట్లు పడగొట్టాడు. అమర్ సింగ్, చేతన్ శర్మ, భువనేశ్వర్ కుమార్ మరియు ఇషాంత్ శర్మ తర్వాత ఇంగ్లాండ్లో ఐదు వికెట్లు తీసిన ఐదవ భారతీయ పేసర్ అతను.ఆరు డకౌట్లతో 400ం పరుగులు చేసిన మొదటి జట్టుగా ఇంగ్లాండ్ నిలిచిందివిచిత్రమైన సంఘటనల క్రమంలో, ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్లో మొత్తం 407 పరుగులు చేసింది, ఇందులో ఆరు డకౌట్లు ఉన్నాయి. ఆ విధంగా, ఆరుగురు బ్యాట్స్మెన్లలో ఒకరు డకౌట్ కావడంతో 400 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి జట్టుగా వారు నిలిచారు. అలాగే, ఇంగ్లాండ్ తరఫున ఆరుసార్లు డకౌట్ కావడం అనేది ఒక టెస్ట్ ఇన్నింగ్స్లో వారి అత్యధిక స్కోరు, నాలుగు వేర్వేరు సందర్భాల్లో ఒక్కొక్కరు ఐదుసార్లు డకౌట్ కావడం గమనార్హం.జేమీ స్మిత్ కూడా రికార్డు పుస్తకాల్లో పేరులిఖించుకున్నాడు ఇంగ్లాండ్ వికెట్ కీపర్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరును 184 పరుగులతో నమోదు చేశాడు.

## ఇంగ్లాండ్ పై భారత్ ఓటమికి కారణాలు




సిరీస్ లోని మొదటి రెండు మ్యాచ్ లలో ఓడిపోయిన ఇంగ్లాండ్ మహిళలు తిరిగి పుంజుకుని ది ఓవల్ లో తమ విజయ పరంపరను కొనసాగించారు.
ఇంగ్లాండ్ మహిళలు భారత మహిళల మూడు
ఇంగ్లాండ్ మరియు భారతదేశం మధ్య జరిగిన రెండవ మహిళల అంతర్జాతీయ %u20 మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చెందిన టామీ బ్యూమాంట్ వికెట్ ను భారత క్రీడాకారిణిలు జరుపుకున్నారు
హైదరాబాద్: ఐదు మ్యాచ్ ల సిరీస్ లోని మూడవ లో ఇంగ్లాండ్ మహిళలు ఐదు పరుగుల తేడాతో భారత మహిళల జట్టును ఓడించారు. భారత ఓపెనింగ్ జోడీ స్మృతి మంధాన మరియు షఫాలి వర్మ 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆరంభంలోనే ముందుకు సాగారు, చేసినప్పటికీ ఆమె స్ట్రైక్ రేట్ 114.29 - ఇది భారత బ్యాట్స్మెన్లలో అత్యల్పం. ఈ నెమ్మదిగా ఆడటం అవసరమైన రన్ రేటును పెంచుతూనే ఉంది మరియు అది ఆమె చుట్టూ ఉన్న బ్యాట్స్మెన్పై మరింత ఒత్తిడిని పెంచింది.రిచా ఘోష్ 10 బంతుల్లో కేవలం ఏడు పరుగులు మాత్రమే చేయడంతో, చివరికి భారత్ పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. అలాగే, చివరి మూడు బంతుల్లో ఎనిమిది పరుగులు అవసరమైన సమయంలో హర్మన్ప్రీత్ ఒక్క బౌండరీ కూడా సాధించలేకపోయింది మరియు హై షాట్ లేకపోవడంతో భారత్ ఉత్కంఠభరితమైన మ్యాచ్ను కోల్పోయింది.

మరియు ఇంగ్లాండ్ ఫీల్డింగ్ అలసత్వంతో వారికి తోడ్పడింది. అయితే, చివరికి పరిస్థితులు తారుమారయ్యాయి మరియు జట్టు ఇన్నింగ్స్ పతనం కారణంగా మ్యాచ్ ను కోల్పోయింది. ఈ దృగ్విషయం ఇంగ్లాండ్ కు ఐదు పరుగుల విజయం అందించింది మరియు వారు సిరీస్ ను 2-1తో కైవసం చేసుకున్నారు.

**ఇంగ్లాండ్-171/9 స్కోరు చేసింది**

ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ మరియు వ్యాట్-హాడ్జ్ 15.2 ఓవర్లలో 137 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మాజీ కెప్టెన్ 53 బంతుల్లో 75 పరుగులు చేయగా, రెండో కెప్టెన్ 42 బంతుల్లో 66 పరుగులు చేశాడు. అద్భుతమైన పునాదితో ఇంగ్లాండ్ భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. అయితే, డంక్లీ అవుట్ కావడంతో ఇన్నింగ్స్ కుప్పకూలింది, మరియు వారు 34 పరుగులకు తొమ్మిది వికెట్లు కోల్పోయి 171/9కే పరిమితమయ్యారు.
అరుంధతి రెడ్డి మరియు దీప్తి శర్మ చెరో మూడు వికెట్లు తీయగా, శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టారు.

**భారత్ మంచి ఆరంభం ఇచ్చినప్పటికీ ఓడిపోయింది**

స్మృతి మరియు షఫాలి భారత జట్టుకు 85 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు, కానీ వారు త్వరలోనే ఊపును కోల్పోయారు. షఫాలి (47) మరియు స్మృతి మంధాన (56) అవుట్ అయిన తర్వాత ఇన్నింగ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. చివరి మూడు బంతుల్లో భారత్ ఎనిమిది పరుగులు చేయాల్సి ఉండగా, హర్మన్ప్రీత్ కౌర్ జట్టును ముగింపు రేఖకు చేర్చడంలో విఫలమైంది. ది ఓవల్లో ఇంగ్లాండ్ తమ అజేయ పరంపరను కొనసాగించింది. ది ఓవల్లో ఇంగ్లాండ్ మహిళలు తమ ఆధిపత్య రికార్డును కొనసాగించారు. ఈ వేదికపై జట్టు ఏ మ్యాచ్లోనూ ఓడిపోలేదు. ఈ వేదికపై ఆడిన నాలుగులలో, ఇంగ్లాండ్ అన్నింటినీ గెలుచుకుంది, ఆస్ట్రేలియా (2009,2023), న్యూజిలాండ్ (2024) మరియు భారతదేశం (2025)లను ఓడించింది. వారు ఆరు టెస్ట్ మ్యాచ్లు ఆడారు, వాటిలో రెండింటిలో గెలిచారు మరియు నాలుగు మ్యాచ్లలో డ్రాగా ఆడారు. రెండు విజయాలు వరుసగా 1951 మరియు 1963లో ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్పై వచ్చాయి.

**భారత ఓటమి వెనుక కారణాలు :** మంధాన 56 పరుగులు

## మేం టికెట్ కొనిస్తాం..భారత్‌కు పంపించేయండి




ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లాండ్లో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్లో భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. 13 ఓవర్లు వేసిన ప్రసిద్ధ్ 72 పరుగులు ఇచ్చాడు. షార్ట్ పిచ్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు పరీక్ష పెడతామని భావించిన టీమ్ఇండియా వ్యూహం ఫలించలేదు. ఇంగ్లాండ్ బ్యాటర్ జేమీ స్మిత్ ఎదురు దాడికి దిగాడు. అతడు భారీ శతకం చేయడానికి ఓ రకంగా ప్రసిద్ధ్ బౌలింగ్ కారణమని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు వస్తున్నాయి. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్లో కలిపి ప్రసిద్ధ్ ఐదు వికెట్లు తీసినా ఆరు రన్రేట్తో రెండు ఇన్నింగ్స్లో కలిపి 220 పరుగులు సమర్పించాడు. దీంతో లెఫ్ట్ఆర్మ్ పేసర్ అర్ష్దీప్ సింగ్కు అవకాశం ఇవ్వకుండా ప్రసిద్ధ్ను ఆడించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అందులో కొన్ని కామెంట్లు ఇవీ..“ఇలా ఆటన్నందుకు క్షమించాలి.. 35 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ కూడా చాలా అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ప్రసిద్ధ్ కంటే ఇంగ్లిష్ పిచ్లపై భువీ ఇంకా బాగా వేయగలడేమో”“అర్ష్దీప్ సింగ్ డ్రెస్సింగ్ రూమ్లో కూర్చొని ఉన్నాడు.ప్రసిద్ధ్ కృష్ణ మాత్రం వరుసగా టెస్టులు ఆడేస్తున్నాడు. ఓవర్లో ఆరు బంతులు బౌండరీలు పోతున్నాయి. ఇలాంటి సెలక్షన్ చూస్తుంటే వింతగా అనిపిస్తోంది”“సాధారణంగా విరాట్ కోహ్లీని రన్ మెషీన్ అంటారు. ఇక్కడ ఇంగ్లాండ్కు ప్రసిద్ధ్ రన్ మెషీన్గా మారినట్లుంది. ప్రసిద్ధ్ భారత వెర్షన్ హారిస్ రవూఫ్”
“ప్రసిద్ధ్ కృష్ణను వెంటనే భారత్కు పంపించండి. కావాలంటే నేను బిజినెస్ క్లాస్ టికెట్లు స్పాన్సర్ చేస్తా. దయచేసి టెస్టుల్లో మళ్లీ నువ్వు ఆడొద్దు”

### ఫ్లూమినెన్స్ స్టన్ అల్-హిలాల్ సెమీస్‌లోకి ప్రవేశించాడు, చెల్సియా పాల్మీరాస్‌ను ఓడించింది




హైదరాబాద్: క్లబ్ వరల్డ్ కప్ 2025లో ఫ్లూమినేన్స్ తన అద్భుతమైన జోరును కొనసాగించి, సౌదీ అరేబియా దిగ్గజం అల్-హిలాల్‌పై 2-1 తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించింది.
ఫ్లూమినేన్స్ అల్ హిలాల్‌ను ఓడించింది
మాథ్యూస్ మార్టినెల్లి ఎడమ పాదం స్ట్రైక్‌తో టాప్ రైట్ కార్నర్‌ను కనుగొని ఫ్లూమినేన్స్‌ను ఆధిక్యంలోకి తీసుకురావడంతో బ్రెజిలియన్ క్లబ్ స్కోర్‌ను ప్రారంభించింది. మాంచెస్టర్ సిటీని ఓడించి రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించిన అల్ హిలాల్, హాఫ్ టైమ్ తర్వాత ఆరు నిమిషాల తర్వాత మార్కస్ లియోనార్డో గోల్ చేయడంతో స్కోర్‌ను సమం చేశాడు.
సెకండ్ హాఫ్‌లో మార్టినెల్లి స్థానంలో సబ్‌స్టిట్యూట్‌గా హెర్క్యులస్ మైదానంలోకి వచ్చాడు. 70వ నిమిషంలో బాటమ్ కార్నర్‌లో స్ట్రైక్‌తో అతను జట్టుకు విజయ గోల్ చేశాడు.
“కొంతకాలం క్రితం మనం ఈ దశకు చేరుకుంటామా, సెమీఫైనల్‌కి చేరుకుంటామా అని మీరు నన్ను అడిగితే, నేను దానిని నమ్మను అని నేను చెప్పను ఎందుకంటే నేను చేసే ప్రతిదానినీ నమ్ముతాను, కానీ అది మాకు చాలా దూరంగా ఉంది” అని కెప్టెన్ థియాగో తన జట్టు అసంతృప్తి వ్యక్తం చేసిన తర్వాత అన్నాడు.
“చాలా మంది మా సామర్థ్యాన్ని, మా జట్టులో మా సామర్థ్యాన్ని నమ్మలేదు, కానీ ప్రతి ఆట మరియు ప్రతి అడుగులో మేము కఠినంగా ఉండగలమని నిరూపించాము” అని మార్టినెల్లి తన గోల్ తర్వాత పసుపు కార్డును అందుకున్నాడు మరియు సెమీఫైనల్‌కు దూరమవుతాడు.
చెల్సియా పాల్మీరాస్‌ను ఓడించింది
మరో క్వార్టర్ ఫైనల్‌లో, చెల్సియా పాల్మీరాస్‌ను 2-1 తేడాతో ఓడించింది, కోల్ పామర్ గోల్స్ మరియు అగస్టిన్ గియే సొంత గోల్‌తో. 18 ఏళ్ల ఎస్టేవావో 53వ నిమిషంలో యాంగిల్ షాట్‌తో ఈక్వలైజర్‌తో స్కోర్‌లను సమం చేశాడు. 83వ నిమిషంలో మాలో గుస్టో గోల్ వద్ద స్ట్రైక్ చేశాడు, డిఫెండర్ అగస్టిన్ గియే మరియు గోల్ కీపర్ వెవర్టన్‌లను షార్ట్ కార్నర్ కిక్ దూరం చేసింది.

### ది గాడియం స్కూల్‌లో జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ‘జిమ్‌క్విన్’



హైదరాబాద్ : యువతలో క్రీడాస్ఫూర్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ ‘జిమ్‌క్విన్’ రెండో ఎడిషన్‌ను శనివారం ప్రారంభించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌లో దేశంలోని 15 రాష్ట్రాల నుంచి 850 మంది యువ జిమ్నాస్ట్‌లు పాల్గొంటున్నారు. వీరిలో గాడియం స్కూల్ నుంచి 107 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. దేశంలోనే మొదటిసారిగా జిమ్నాస్టిక్స్ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న తొలి స్కూల్‌గా ది గాడియం చరిత్ర సృష్టించింది. ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఈ ఈవెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ‘పాఠశాల స్థాయి జిమ్నాస్టిక్స్‌లకు ఇలాంటి జాతీయ వేదికను అందించడం ప్రశంసనీయం. ది గాడియం స్కూల్ విద్యతో పాటు దేశ క్రీడా భవిష్యత్తుకు కూడా తోడ్పడుతోంది’ అని కొనియాడారు. ది గాడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కె. కీర్తి రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం పోటీ కాదని, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదిక అన్నారు. వ్యక్తిగత, టీమ్ పోటీల్లో రిథమిక్ జిమ్నాస్టిక్స్, డ్యాన్స్ జిమ్నాస్టిక్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ వంటి ఈవెంట్లలో జిమ్నాస్ట్‌లు పోటీపడ్డారు. ఈ కార్యక్రమానికి భారత సైన్యానికి చెందిన కల్నల్ కమలేష్ మిత్రా, పోలీసు సూపరింటెండెంట్ (ఇంటెలిజెన్స్) శిరీష రాఘవేంద్ర వంటి ప్రముఖులు హాజరై జిమ్నాస్ట్‌లను అభినందించారు.

### జాగ్రెబ్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ 2025లో ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ రాపిడ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.



హైదరాబాద్: శుక్రవారం జరిగిన సూపర్ యునైటెడ్ రాపిడ్ %u% బ్లిట్జ్ టోర్నమెంట్లో రాపిడ్ టైటిల్ను గెలుచుకోవడం ద్వారా ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి. గుకేష్ తన పతకానికి మరో ??ం జోడించాడు. ఈ పోటీ 2025 గ్రాండ్ చెస్ టూర్లో భాగం మరియు ఇది క్రొయేషియాలోని జాగ్రెబ్లో జరుగుతుంది. 19 ఏళ్ల అతను ఖచ్చితత్వం, ప్రశాంతత మరియు అద్భుతమైన ఫామ్ను ప్రదర్శించి టోర్నమెంట్ను 18 పాయింట్లు నుండి 14 పాయింట్లతో ముగించాడు మరియు టోర్నమెంట్లో అగ్రస్థానాన్ని పొందాడు.వరుసగా ఐదు విజయాలగుకేష్ మొదటి రౌండ్లో జాన్-క్రిజ్టాఫ్ డుడా చేతిలో ఓడిపోయి టోర్నమెంట్లో అస్థిరమైన ఆరంభం పొందాడు. అయితే, రౌండ్ 4లో ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్సెన్పై అద్భుతమైన విజయంతో సహా ఐదు వరుస విజయాలతో అతను ఆటుపోట్లను తిప్పికొట్టాడు. ఫలితం అతన్ని స్టాండింగ్లలో అగ్రస్థానంలో నిలిపింది.చివరి రౌండ్లో యునైటెడ్ స్టేట్స్కు చెందిన వెస్లీ సోపై విజయంతో అతను రాపిడ్ విభాగంలో ప్రచారాన్ని ముగించాడు. వ్యూహాత్మక పర్యవేక్షణను ఉపయోగించుకుని రెండు పూర్తి పాయింట్లుగా మార్చుకున్న గుకేష్ 36-మూవ్ల ప్రదర్శనను ప్రదర్శించాడు. తన అద్భుతమైన పరుగులో, అతను ఆరు విజయాలు, రెండు డ్రాలు మరియు ఒకే ఒక ఓటమిని నమోదు చేశాడు.చివరి రోజున గుకేష్ ర్యాపిడ్ టైటిల్ విజయం3వ రోజు గుకేష్ ప్రచారం దవ్ గ్రాండ్ మాస్టర్ అనిష్ గిరితో డ్రాతో ప్రారంభమైంది.

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# 'వార్ 2' కోసం యష్ రాజ్ ఫిల్మ్స్

## వరుణ్ తేజ్ శరవేగంగా జరుగుతున్న ఫారిన్ షెడ్యూల్



వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇండో-కొరియన్ హారర్-కామెడీ చవరుణ్‌తేజ్15 తో సర్ ప్రైజ్ చేయబోతున్నారు. ఈ సినిమా పై ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాకు ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్, అనంతపురం షెడ్యూల్స్ తర్వాత చవరుణ్‌తేజ్15 షూటింగ్ ఇప్పుడు ఫారిన్ షెడ్యూల్ శరవేగంగా జరుగుతోంది. వరుణ్ తేజ్, ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో మోస్ట్ ఎంటర్‌టైనింగ్ అండ్ హై ఎనర్జీ సీక్వెన్స్ లని చిత్రీకరిస్తున్నారు. ఈ ఫారిన్ షెడ్యూల్‌లో టీం వైబ్రెంట్ హంటింగ్ లో డ్రాప్స్ లో స్టన్నింగ్ విజువల్స్ ని షూట్ చేస్తోంది. ఇది ప్రాజెక్ట్ కు ఇంటర్నేషన్ టచ్ ని యాడ్ చేస్తోంది. ఈ షెడ్యూల్ తో 80% షూటింగ్ పూర్తవుతుంది.చవరుణ్‌తేజ్15 దర్శకుడు మేర్లపాక గాంధీ, యు.వి. క్రియేషన్స్‌తో కలిసి వరుణ్ తేజ్ చేస్తున్న మొదటి సినిమా, కంచె తర్వాత ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్‌మెంట్‌తో వరుణ్ తేజ్ మరోసారి కలిసి పనిచేస్తున్నారు. టైటిల్, గ్లింప్స్‌తో సహా మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే తెలియజేస్తారు మేకర్స్.



వరుస విజయాలతో దూసుకుపోతూ వైవిధ్యమైన సినిమాలను రూపొందిస్తూ, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ సంస్థ డిస్ట్రిబ్యూషన్ కూడా నిర్వహిస్తోంది. హ్యాట్రిక్ విజయాల కోసం ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత, దేవర వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'వార్ 2' కోసం కలిసి పని చేస్తోంది. వైఆర్‌ఎఫ్ బ్లాక్ బస్టర్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్ 2 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆగస్ట్ 14న వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేయటానికి సిద్ధమైంది. వార్ 2 తెలుగు థియేట్రికల్ హక్కులను సితార ఫ్యాన్సీ రేటుకి కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా తెలియజేస్తూ ట్వీట్ చేసింది. "హ్యాట్రిక్ హిట్ కోసం సరికొత్త ఎనర్జీ, ప్యాషన్‌తో ..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్రీక్ గాడ్ హృతిక్, పవర్ హౌస్ యష్ రాజ్ ఫిల్మ్స్ కాంబోలో రానున్న వార్2తో ఓ ఎక్స్‌ప్లోజివ్ రైడ్‌ను ప్రారంభిస్తున్నాం. వార్ 2ను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయటం ఎంతో ఆనందంగా ఉంది. ఆగస్ట్ 14 న థియేటర్స్‌లో ఈ ఉత్సవం మొదలు కానుంది. భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్2 యష్ రాజ్ ఫిల్మ్స్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీ స్పై యూనివర్స్‌లో భాగంగా , మరో అధ్యాయంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'ఓ భామ అయ్యో రామ' ట్రైలర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొం దించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ " ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించాడు అన్నారు.

## ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 'ఓం శాంతి శాంతి శాంతిః'

ఇప్పటికే పలు సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్న తరుణ్ భాస్కర్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఈషా రెబ్బా కథానాయికగా నటిస్తోంది. రూరల్ ఎంటర్ టైనర్‌గా రాబోతునన్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దర్శకత్వం వహిస్తున్నారు. సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మిస్తున్నారు. కిషోర్ జలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇది ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ జాయింట్ ప్రొడక్షన్. షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. 2డి యానిమేషన్ స్టయిల్ లో ప్రజెంట్ చేసిన కాన్సెప్ట్ వీడియోతో పాటు ఆకట్టుకునే టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేయడంతో మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ పోస్టర్ గొడవ పడుతున్న జంట చేతులను చూపించడం ఆసక్తికరంగా వుంది. 'ఓం శాంతి శాంతి శాంతిః 'అనే టైటిల్ విజువల్స్‌లో చూపించిన గొడవకు ఫన్ యాడ్ చేసింది. కాన్సెప్ట్ వీడియోలో ఈషాను కొండవీటి ప్రశాంతి అనే పల్లెటూరి అమ్మాయిగా, తరుణ్‌ను వ్యాన్ యజమాని అంబటి ఓంకార్ నాయుడుగా పరిచయం చేశారు. వారి పెళ్లి తర్వాత కథ మలుపు తిరుగుతుంది. ఇద్దరి మధ్య వాగ్వాదాలు, గొడవలు పందెంకోళ్ల తలపించేట్టుగా చూపించారు.





## 'జూనియర్' నుంచి వైరల్ వయ్యారి సాంగ్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, తన డెబ్యూ మూవీ 'జూనియర్' హైలీ ఎంటర్టైనింగ్ టీజర్‌లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకున్నాడు. రాధా కృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ జూలై 18న విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్లలో డోస్ పెంచారు. ఒక పాట బిగ్ హిట్ అయి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించినప్పుడు, అది వైరల్ పాట అనే లేబుల్‌ను సంపాదిస్తుంది. కానీ జూనియర్ విషయంలో మాత్రం... ఇక్కడ వైరల్ అవుతోందది పాట మాత్రమే కాదు హీరోయిన్ శ్రీలీ. సెకండ్ సాంగ్ వైరల్ వయ్యారికి కొత్త ఇమేజ్ ఇచ్చింది శ్రీలీల. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాస్ ఎనర్జీతో నిండిన కంపోజిషన్ ఇచ్చారు. సాంగ్ అదిరిపోయింది. డిఎస్‌పి, హరిప్రియ ఇద్దరూ పాడిన స్టైల్ సాంగ్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లింది. లిరిక్ రైటర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా సూపర్ మోడర్న్ టచ్ ఇచ్చారు. యూత్‌తో కనెక్ట్ అయ్యేలా సోషల్ మీడియా లాంగ్వేజ్, ట్రెండీ ఫ్రేసెస్ తో హైలైట్ అయింది. కిరీటి రెడ్డి, శ్రీలీల కలిసి డాన్స్ అదరగొట్టారు. కిరీటి స్టెప్పుల్లో గ్రేస్ చూపిస్తే, శ్రీలీల తన అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్, ఎలిగెన్స్‌తో ఆకట్టుకుంది. అందమైన సెట్స్‌లో షూట్ చేసిన వైరల్ వయ్యారి పాట క్యాచి మ్యూజిక్, ట్రెండీ లిరిక్స్, కలర్ ఫుల్ విజువల్స్ తో ఈ సాంగ్ ఈ ఏడాది వైరల్ చార్ట్‌బస్టర్ హిట్ కానుంది.

## 'బకాసుర రెస్టారెంట్' నుంచి భకాసుర టైటిల్ ర్యాప్ సాంగ్

తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి



ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలోని బకాసుర టైటిల్ ర్యాప్ సాంగ్‌ను బ్లాక్‌బస్టర్ మాస్ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. వికాస బడిస స్వరాలు సమాకూర్చిన ఈ పాటను ర్యాప్ సింగర్ రోల్ రైడ్, వికాస బడిస ఆలపించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ " బకాసుర రెస్టారెంట్ టైటిల్‌తో పాటు ఈ పాట కూడా బాగుంది. చాలా కొత్తగా అనిపించింది. ఈ సినిమా ఐడియా బాగుంది. నటుడు ప్రవీణ్ నాకు మొదట్నుంచి తెలుసు. ప్రవీణ్ హీరోగా రాబోతున్న ఈ చిత్రం మంచి సక్సెస్ కావాలి. తొలి చిత్ర దర్శకుడు ఎస్‌జే శివతో పాటు అందరికి ఈ చిత్రం మంచి పేరును తీసుకరావాలి' అన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందిఅతి త్వరలో చిత్ర విడుదల తేదిని ప్రకటిస్తాం. అనిల్ రావిపూడి మా సాంగ్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది' అన్నారు.

## 'టికెట్ కొట్టు - ఐఫోన్ పట్టు' అంటూ "వర్జిన్ బాయ్స్" ట్రైలర్

రాజా దారపునేని నిర్మాతగా రాజ్ గురు బ్యానర్ పై దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. ఈరోజు మీడియా సమక్షంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో అంగరంగ వైభవంగా వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11 మందికి ఐఫోన్లు గిఫ్ట్‌గా ఇస్తామని ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర బృందం తెలిపింది. మనీ రైన్ ఇన్ థియేటర్స్ అనే కాన్సెప్ట్ తో కొన్ని థియేటర్లలో



డబ్బు మీపై వర్షంలో కురిసి ఆ డబ్బు ప్రేక్షకులు సొంతం చేసుకోవచ్చు అంటూ తెలిపారు. ఈ సందర్భంగా నటుడు రోనిత్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను దర్శకుడు దయ కాలేజ్ ఫ్రెండ్స్. అప్పటినుండే ఇద్దరం సినిమాలు చేయాలని అనుకునే వాళ్ళం. చూస్తే పది సంవత్సరాల తర్వాత ఒక సినిమా స్టేజిపై ఉన్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిత్ర బృందం అంతటికి నా ధన్యవాదాలు. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. చిన్న సినిమాలకు ఊపిరి పోసే సినిమాగా వర్జిన్ బాయ్స్ నిలుస్తుందని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన అందరూ సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ... "వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ నమస్కారం. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకునికి ధన్యవాదాలు. నన్ను నమ్మి నాపై ఎంతో ఖర్చు పెట్టి నన్ను ఎంకరేజ్ చేసిన నిర్మాతకు నా ప్రత్యేక ధన్యవాదాలు. యువతను మెప్పించే చిత్రం వర్జిన్ బాయ్స్. అలాగే మత్తు పదార్థాలకు ఎవరు బానిసలు కాకండి. ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి సహకరించాలని, బాధ్యతగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044